ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం  fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

22-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 22 పేజీలు: 10+4 వెల: 6.50



పీచుమిఠాయిపై రాష్ట్రంలో నిషేధం! 2లో

నేడు భూమిపై కూలనున్న ఐరోపా ఉపగ్రహం 5లో




బుధవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బంధువులను కలుసుకున్న దుబాయ్ నుంచి వచ్చిన ఖైదీలు

# దుబాయ్‌లో జైలు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు విముక్తి

## 18 యేళ్ల తర్వాత సొంత గడ్డకు

## శంషాబాద్ విమానాశ్రయంలో భావోద్వేగపూరిత వాతావరణం

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 , ప్రభాతవార్త :** హత్యకేసులో చిక్కుకుని దేశం కాని దేశంలో జైలుశిక్ష అనుభవిస్తున్న తెలంగాణ ఖైదీలకు ఎట్టకేలకు విముక్తి లభించింది. నేపాల్‌కు చెందిన వాచ్‌మెన్ బహదూర్ సింగ్ 18 ఏళ్ల క్రితం హత్యకు గురయ్యారు. హత్యకేసులో తెలంగాణకు చెందిన సిరిసిల్ల, రుద్రంగి, కొనరావుపేట గ్రామాలకు చెందిన 5 మందికి జైలు శిక్ష పడింది. తొలుత 10 సంవత్సరాలు శిక్షను ఖరారు చేయగా, ఆ తర్వాత దుబాయ్ కోర్టు 25 ఏళ్ల శిక్షను విధించింది. తమ వాళ్లను విడిపించేందుకు చర్యలు తీసుకోవాలని ఖైదీల కుటుంబసభ్యులు బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు విన్నవించారు. ఆయన ఈ కేసును ప్రతిష్టగా తీసుకుని గత సంవత్సరం నేపాల్ వెళ్లారు. బహదూర్ సింగ్ కుటుంబసభ్యులతో రాజీ చర్చలు జరిపారు. హతుని కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు రూ. 15 లక్షలు పరిహారం చెల్లించారు. వారిచే క్షమాభిక్ష పత్రం రాయించారు. క్షమాభిక్ష పత్రాన్ని దుబాయ్ కోర్టులో సమర్పించారు. అయితే, కోర్టు నిబంధనలు అంగీకరించనందున ఆరోగ్య కారణాలు చూపుతూ మరో పిటిషన్‌ను న్యాయవాదులు దాఖలు చేశారు.

## ఎస్సీ, ఎస్టీ, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు

# భారీగా ప్రోత్సాహకాలు

- 'జగనన్న వైఎస్సార్ బడుగు వికాసం'ద్వారా పలు రాయితీలు, ఇన్సెంటివ్‌లు
- ఇండస్ట్రియల్ పార్కుల్లో 25% చెల్లింపుపై భూములు
- ఉపాధిరంగంలో పూర్తి సాయం: సిఎం జగన్



**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతో పాటు అగ్రవర్ణ పేదల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని సిఎం వైఎస్‌జగన్మోహన రెడ్డి స్పష్టంచేసారు.ఈ క్రమంలోనే ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన పారిశ్రామిక ఆసక్తి కలిగిన యువతకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. స్వయం ఉపాధి రంగాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం పరిపూర్ణంగా అండగా ఉంటుందన్నారు. ఏ అంశంలోనైనా ప్రభుత్వం ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే ఆ దిశలో పూర్తి దృష్టిని కేంద్రీకరిస్తోందని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు ఎపిఐఐసి భూకేటాయింపుల్లో అధిక ప్రాధాన్యతను ఇచ్చే దిశలో కార్యచరణ చేపట్టింది. ఎస్సీ పారిశ్రామికవేత్తలకు 16.2శాతం,ఎస్టీ పారి శ్రామిక వేత్తలకు 6శాతం కచ్చితంగా భూకేటాయింపు చేయాలని నిర్ణయించింది. స్టాంప్ డ్యూటీ రద్దు, విద్యుత్తు చార్జీల్లో రాయితీ, రుణాలపై వడ్డీ సబ్సిడీ రద్దుచేస్తామన్నారు.

"జగనన్న వైఎస్సాఆర్ బడుగు వికాసం" పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ పారిశ్రామి వేత్తలకు భారీగా ప్రోత్సాహకాలు లభించే విధంగా చర్యలు తీసుకుంది. 25శాతం చెల్లింపుపై ఇండస్ట్రియల్ పార్కులో 25శాతం చెల్లింపుపై భూములను అప్పగిస్తారు. 75శాతాన్ని 8శాతం నామమాత్రం వడ్డీతో 8 ఏళ్ల కాలంలో చెల్లించే వెసులుబాటును ప్రభుత్వం అందజేస్తోంది. ఆ విధంగా నికరపెట్టుబడిలో 45శాతం వరకు,గరిష్టంగా రూ.10లక్షల వరకు రాయితీ ఇస్తారు. మరి కొన్ని ప్రయోజనాలకు కల్పించే బడుగు వికాసం పథకాన్ని తీర్చిదిద్దాలని సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు ఎప్పటికప్పుడు జారీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో ఎస్సీ,ఎస్టీలో ఎవరైనా పరిశ్రమ పెట్టాలనుకుంటే,ఎలా చేయాలి, ఎవరిని కలవాలి అనే అంశాలపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ పథకం ద్వారా సాధించిన ప్రగతిపై ఎప్పటికప్పుడు తనకు నివేదికను ఇవ్వాలన్నారు. ఎస్సీ,ఎస్టీలు శ్రామికులుగా మిగిలిపోయే కాలం పోవాలన్నారు.ఎవ్వరికి తీసిపోని విధంగా పారిశ్రామిక వేత్తలుగా, పెద్దపెద్ద ఇండ్రస్టీలను స్థాపించి విజయవంతంగా నిర్వహించాలని మనసారా కోరుతున్నారన్నారు. ఇన్సెంటివ్‌తోపాటు ఇతర ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. రాష్ట్రంలో ఎప్పుడూ,ఎక్కడా జరగని విధంగా రూ.కోటీ వరకు ప్రోత్సహక మొత్తం ఇస్తున్నామన్నారు. ఇంకా ఎస్సీ,ఎస్టీలలో పారిశ్రామికవేత్తలను తయారు చేసేలా కొత్త,కొత్త కార్యక్రమాలు తీసుకుని వస్తున్నామన్నారు. ప్రత్యేకంగా ఫెసిలిటేషన్ సెల్స్ కూడా ఏర్పాటు,వారిలో నైపుణ్యం పెంచేలా స్కిల్ డెవలప్‌మెంటు కార్యక్రమం అమలు చేస్తామన్నారు, నవరత్నాలు ద్వారా పేదరికంలో వున్న ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలతో పాటు అగ్రవర్ణాల్లోని పేదలందరికి మంచి జరగాలన్నారు. వారి కాళ్ల మీద వారు నిలబడాలన్నారు. వారి జీవితాలు సంపూర్ణంగా మార్చాలి అన్న ఉద్దేశంతో >>2



సభలో ప్రసంగిస్తున్న మంత్రి జోగి రమేష్

## పోర్టు ఆధారిత పరిశ్రమల్లో యువతకు ఉపాధి

### నైపుణ్యాభివృద్ధి సంస్థల ఆత్మీయ సభలో మంత్రి జోగి రమేష్

**విజయవాడ,ఫిబ్రవరి21, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోర్టు ఆధారిత పరిశ్రమల్లో నైపుణ్య యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని గృహనిర్మాణ మంత్రి జోగి రమేష్ గ్రామీణ పేద విద్యార్థులకు వరంగా ఉచిత నైపుణ్య శిక్షణా తరగతులను సిఎం వైఎస్ జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్వహిస్తోందని వ్యాఖ్యానించారు. నైపుణ్యం ఉంటే ఏరంగంలోనైనా రాణించగలమన్నారు. ప్రపంచంతో పోటీ పడే నూతన నైపుణ్య విద్యను ప్రభుత్వం అందిస్తోందన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చటానికి ఎస్ఇఇడిఎపి ఎప్పుడు ముందుంటుందన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా యువత నైపుణ్య యువతకు భారీ అవకాశాలు లభిస్తున్నాయన్నారు. ఎస్ఇఇడిఎపి. డిడియు. జికెవై, స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఇప్పటి వరకు ఉచిత శిక్షణ పొంది, ఉపాధి పొందన యువత ఆత్మీయ కలయిక(ఆల్మునిమీట్-2024) ఎస్ఇఇడిఎపి సిఇఒ ఎంకేవీ శ్రీనివాసులు అధ్యక్షతన బుధవారం స్థానిక తుమ్మల పల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగిస్తూ పేద విద్యార్థులో చదవాలన్న ఆసక్తి ఉండి చదువుకోలేక పోయిన లక్షలాది మందికి జగనన్న ప్రభుత్వం చుక్కానిలా నిలిచిందన్నారు. విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణను ఉచితంగా అందించి పేరున్న సంస్థల్లో ఉపాధి పొందేలా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆర్థిక స్తోమత సహకరించక చదువును మధ్యలోనే ఆపి వేసిన వారికి సైతం శిక్షణ ఇచ్చి వారి కాళ్లపై వారు నిలబడేలా చేయడం సంతోషకరమన్నారు. మన రాష్ట్రంలో ఇప్పటి వరకు 2019 నుంచి ఇప్పటి వరకు 76 వేలకుపైగా యువతకు ఉచితంగా శిక్షణ ఇవ్వగా వారిలో 56వేల మందికిపైగా యువత ఉపాధి పొందారన్నారు. యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణను ఇవ్వటానికి రాష్ట్రంలో స్కిల్ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యాప్తంగా 27 స్కిల్ ట్రైనింగ్ కాలేజీలు, నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేసి యువతకు అండగా నిలుస్తున్నామన్నారు. ఎంపి కేశినేని నాని, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా సంస్థ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్,సుధీర్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రైతులపై బాష్పవాయు ప్రయోగం

## ఢిల్లీ సరిహద్దులో ఆందోళన ఉద్రిక్తం, ఫలించని చర్చలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** తమ డిమాండ్ల సాధనకు ఉద్యమిస్తున్న రైతుల ఆందోళన మరోసారి తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. కేంద్ర మంత్రులు, రైతు సంఘాల నేతల మధ్య జరిగిన చర్చలు పూర్తిగా విఫలం కావడంతో రైతులు బుధవారం ఆదోళనను తీవ్రతరం చేశారు. ఈ ఆందోళనలో భాగంగా ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో పార్లమెంట్ ముందు ఆందోళనకు రైతులు సిద్ధమయ్యారు. ఢిల్లీ వీధుల్లోకి ప్రవేశించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. రైతులను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. దీంతో రైతులపై పోలీసులు మరోసారి భాష్పవాయు గోళాలను ప్రయోగించారు. దీంతో పలువురు రైతులు అస్వస్థతకు గురయ్యారు.

రైతులు మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. రైతుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఐదేళ్ల కాంట్రాక్టును రైతులు తిరస్కరించారు. దీంతో ఉద్యమం తీవ్రమైంది. ఢిల్లీ సరిహద్దుల్లో తిష్టవేసిన రైతులతోపాటు స్థానిక రైతులు వేలాదిగా తరలిరావడంతో పరిస్థితి చేయిదాటుతోంది. ఈ నేపత్యంలో రైతులను ఢిల్లీ సరిహద్దుల్లో పోలీసులు అడ్డుకున్నారు. ఇప్పటికే ముళ్ల కంచెలు, బారికేడ్ల సాయంతో ముందుకు రాకుండా అడ్డుకుంటున్నారు. >>2

## వైఎస్సార్సీకి ఎంపి వేమిరెడ్డి గుడ్‌బై

**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** వ్యక్తిగత కారణాల వల్ల శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్సార్సీ అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామ చేస్తున్నట్లు రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన లేఖను తాడేపల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపారు. అదేవిధంగా పత్రికా ప్రకటన ద్వారా రాజ్యసభ సభ్యత్వానికి సైతం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వైఎస్సార్సీలో తనకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాజీనామాను తక్షణమే ఆమోదించాలని ఆయన కోరారు. ఆధ్యాత్మిక, సేవ కార్యక్రమాలతో నెల్లూరు జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకున్న వేమిరెడ్డి వైఎస్సార్సీని వీడటంపట్ల పార్టీ శ్రేణులను తీవ్ర నిరాశ పరిచింది. గత సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలో 10కి 10 స్థానాలను క్లీన్ స్వీప్ చేసి వైఎస్సార్సీ అడ్డా నెల్లూరు జిల్లాగా పేరు పొందడంలో వేమిరెడ్డి >>2

# మా ప్రభుత్వంలో అభివృద్ధి పక్కా

## రాష్ట్ర భవిష్యత్తు కోసమే నా నిర్ణయాలు

### మూడు పార్టీలు ఒకే తాటిపైకి రావడంతో అంతా మంచే జరుగుతుంది

### ఇక వైఎస్సార్సీ కనిపించదు: భీమవరంలో పవన్ కల్యాణ్



బుధవారం భీమవరంలో జరిగిన సభలో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్

**భీమవరం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఏ పార్టీ ప్రభుత్వం వచ్చిన సంక్షేమ పథకాలన్నీ అమలవుతాయని, అయితే జనసేన, టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కూడా జరుగుతుందని జనసేన పార్టీ అధినేత, పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బుధవారం పర్యటనకు వచ్చిన ఆయన జనసేన, తెలుగుదేశం పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తాను అమలులోకి తెచ్చిన పథకాలు ఏవీ రద్దు చేయడానికి అవకాశం లేకుండా పకడ్బందీగా ఆచరణలోకి తెచ్చానని ముఖ్యమంత్రి జగన్ స్వయంగా ప్రకటించిన విషయాన్ని పవన్ కల్యాణ్ గుర్తు చేస్తూ తమ ఉమ్మడి ప్రభుత్వం అధికారం లోకివస్తే రాష్ట్ర అభివృద్ధి కూడా పక్కాగా ఉంటుందని చెప్పారు. తాను ఒక్కడినే అయిపోయాయని, అన్ని విషయాలు చక్కదిద్దడానికి సమన్వయం కోసం ముఖ్యమైన పెద్ద నాయకులతో మాట్లాడాల్సి ఉండటం వల్ల భీమవరం రావడానికి ఆలస్యమైందని అన్నారు.

కళల ముందు కనిపించేది వ్యక్తులు పార్టీలు ముఖ్యం కాదని రాష్ట్ర భవిష్యత్తే ప్రధానం అని అన్నారు. మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు వెళ్లడం వల్ల రాష్ట్ర భవిష్యత్తుకు డోకా ఉండదని, గెలుపు సునాయాసం అన్నారు. ఓట్లు విచ్ఛిన్నం కాకూడదని, మూడు పార్టీల ఒకటి కావడం కోసం తాను పడ్డ మనోవేదన, ఆరాటం అంతా ఇంతా కాదని అన్నారు. దీనికోసం కొందరు పెద్దలలో మాటలు పడ్డానని అన్నారు. భవిష్యత్‌లో వైఎస్సార్సీ తుడుచి పెట్టుకుపోతుందన్నారు. కుటుంబాలు విచ్ఛిన్నం చేసే వ్యక్తి జగన్ అని అన్నారు. కులాల ప్రాతిపదికన మనుష్యుల్ని ఆయన విడగొట్టే సంస్కృతిని అమలులోకి తీసుకువచ్చాడని అన్నారు. అన్ని అనర్థాలకు కారణం మానవ ప్రవృత్తే అని విశ్వనాథ అనిన మాటలను గుర్తుచేశారు. వివిధ కులాలు కొట్టుకోవాలనేదే జగన్‌రెడ్డి ఆలోచన విధానం అన్నారు. సమాజాన్ని కలిపే వారిని జనం గుర్తు పెట్టుకుంటారని, ప్రాణ త్యాగం చేయడం వల్లే పొట్టి శ్రీరాములు అమరజీవి అయ్యారని, ఆయన త్యాగాన్ని గుర్తుచేశారు. వైఎస్సార్సీ ఎమ్మెల్సీ అనంతబాబు అతడి డ్రైవర్ని చంపి డోర్ డెలివరీ చేస్తే అనంతబాబు జైలునుంచివస్తే బాస్ ఇజ్ బ్యాక్ అన్నారన్నారు. ఇలాంటి సంస్కృతిని జీర్ణించుకునే సమాజాన్ని కోరుకోగలమా అని అన్నారు. దళితకులాల నుంచి దామోదరం సంజీ >>2

# మెరిసిన మేడారం



బుధవారం మేడారంలో అశేష భక్తజనం

## కాంతులు విరజిమ్మిన సమ్మక్క, సారలమ్మ గద్దెలు

## కొలువుదీరిన జంపన్న, పగిడిద్దరాజు, గోవిందరాజు

## మూటాముల్లె, పిల్ల పాపలతో మేడారం చేరిన లక్షలాదిమంది

## ముగ్గురు మంత్రుల పర్యవేక్షణలో భారీ ఏర్పాట్లు

**మేడారం, ప్రభాతవార్త :** ముక్కోటి భక్తులు ఎదురుచూసే దేవతల ఆగమనంతో మెరిసింది. మేడారం అంతా పున్నమి వెన్నెల కాసింది. కన్నెపెల్లి ఆలయం నుండి ప్రధానపూజారి కాక సారయ్య, కాక వంశస్తులు, పూజారుల కాక కిరణ్, కాక శ్యామ్, కాక వెంకటేశ్వర్లు, దేవతల వెంబడి చేరుకున్నారు. సమ్మక్క, సారలమ్మ రాకతో జిలుగు వెలుగుల కాంతులు విరజిమ్మాయి. డోలు వాయిద్యాలతో తరలి వచ్చింది. కన్నెపెల్లి జాబిల్లి రాకతో మేడారం అంతా వెన్నెలమయంగా మారి పులకరించింది. ప్రభుత్వం తరుపున అధికారులంతా సంసిద్ధమై సారలమ్మ ఆగమనాన్ని కన్నులారా వీక్షించారు. ముక్కోటి మొక్కులు సమర్పించే కోట్లాదిమంది భక్తులు కన్నులారా తనివితీరా చూశారు. సమ్మక్క బిడ్డ సారలమ్మ కుమారుడు జంపన్న, అల్లుడు గోవిందరాజు, భర్త పగిడిద్దరాజు గద్దెలపై కొలువుదీరారు.

**కోట్లాదిమంది భక్తుల వీక్షణం**

సమ్మక్క బిడ్డ అయిన సారలమ్మ కన్నెపెల్లి నుండి డోలువాయిద్యాలు, మేళ తాళాలతో హైమాస్ లైట్ల వెలుతూరులో కన్నెపెల్లి నుండి పయనమై మేడారానికి వస్తుందని తెలవగానే కన్నెపెల్లి నుండి జంపన్నవాగు వాగు వరకు, జంపన్న వాగు నుండి ఐటిడిఏ క్యాంపు ఆఫీసు వరకు రోడ్డుకు చేరుకుని లక్షలాది మంది వేచి చూశారు. రాత్రి అయినప్పటికి ట్రాన్స్‌కో అధికారులు దేవత ఆగమనాన్ని భక్తులందరూ కన్నులవిందుగా చూసేందుకు విద్యుత్ హైమాస్ లైట్లను ఏర్పాటు చేశారు. శిశు సంక్షేమ, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క వెమ్మటే ఉండి అధికారులు ఆదేశించారు. రోడ్డంతా హైమాస్‌లైట్లతో వెలుగుతుం >>2



## లోక్‌సభ ఎన్నికల్లో 83% పోలింగ్ లక్ష్యం

### సిఇఒ ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ, ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 83శాతంపై పోలింగ్ నమోదు లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్(సిఇఒ) ముకుష్‌కుమార్ మీనా తెలిపారు.ఆ దిశలో ఓటర్ల చైతన్య పరిచే,ఎన్నికల భాగస్వామ్య కార్యక్రమాలను పటిష్టంగా అమలు పరుస్తున్నట్లు వివరించారు.రాష్ట్రంలో అమలు చేస్తున్న క్రమబద్ధమైన ఓటర్లు విద్య,ఎన్నికల భాగస్వామ్య కార్యక్రమాలపై సమీక్షను భారత ఎన్నికల సంఘం స్వీప్ అధికారులబృందం సిఇఒ ముఖేష్ కుమార్‌ను కలుసుకుంది. పలు అంశాలపై చర్చిం >>2

# కాంగ్రెస్ గెలుపు తథ్యం

### వామపక్షాలతో కలిసి పోటీ చేస్తాం : సిడబ్ల్యుసి సభ్యుడు గిడుగు



మహిళా నాయకులతో సిడబ్ల్యుసి సభ్యుడు గిడుగు రుద్రరాజు

**విజయవాడ, ఫిబ్రవరి21, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భావసారుప్యత కలిగిన పార్టీలతో కలిసి 2024 ఎన్నికలకు వెళ్తామని సిడబ్ల్యుసి సభ్యుడు గిడుగు రుద్రరాజు తెలిపారు.విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశంలో భారతీయ జనతాపార్టీ, రాష్ట్రంలో వైకాంగ్రెస్‌పార్టీలతో కలిసి ముందుకు సాగుతామన్నారు. వామపక్షాలతో కూడా సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. ఈ నెల23న వామపక్ష పార్టీల రాష్ట్ర కార్యదర్శులతో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమావేశమవుతారన్నారు. చర్చల తరువాత కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. విభజన హమీలు రాజధాని వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభలునిర్వహించనున్నట్లు వివరించారు. ఈ నెల 26న అనంతపురంలో నిర్వహించే బహిరంగసభలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు జాతీయ స్థాయి నాయకులు పాల్గొంటారని తెలిపారు.

ప్రజలు కేంద్రంలో రాహుల్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ఎపిలో ఇక జగన్ తిరిగి ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు లేవన్నారు. అనంతరం మహిళా సంఘ ఐక్యవేదిక సభ్యులు గిడుగును కలుసుకున్నారు. >>2



మేడారంలోని జంపన్నవాగులో భక్తుల పుణ్యస్నానాల దృశ్యం

# మెరిసిన మేడారం

>> డగా పున్నమి వెన్నెలవలెనే అనిపించింది. జంపన్నవాగు వరకు వచ్చిన దేవత వాగులోకి దిగి అవుతలి ఒడ్డుకు చేరుకుని గద్దెలకు చేరుకుంది. భక్తులంతా వీరసారెలు, ఒడిబాల బియ్యం, పసుపుకుంకుమలు, దేవత ముందట వేసి మొక్కుకున్నారు.

**నక్షత్రవలయంగా మారిన మేడారం**

మేడారం అంతా ముప్పెన్నెల జెండా వలనే హైమాస్ లైట్లతో వెలుగు వెలిగి పోతుంది. గద్దెల చుట్టే కాకుండా భక్తులు విడిది చేసిన ప్రాంతం అంతా హైమాస్‌లైట్లను ఏర్పాటు చేయడం ఇదే ప్రథమంగా అనిపిస్తుంది. గతంలో కూడా మునుపెన్నడూ ప్రభుత్వ లాంఛనాలను వినియోగించలేదు. ప్రస్తుతం మేడారంలో తిష్టవేసి మంత్రి సీతక్క అన్ని ఏర్పాట్లను పర్యవేక్షణ చేసి 12 శాఖల అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. దీంతో దేవతల ఆగమనాన్ని భక్తులంతా తనివితీరా చూడగలిగారు. చిలకలగుట్టనుంచి దేవతను తీసుకువచ్చేముందు సమ్మక్క పూజారులు గుడిలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజారులలో పెద్ద అయిన సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో సిద్దబోయిన వంశస్తులు పవిత్ర స్నానాలు చేసి నూతన వస్త్రాలను అలంకరించారు.

గురువారం సాయంత్రం 5 గంటలకు పూజారులంతా గుట్ట దగ్గరికి కాలినడకన వెళ్తారు. ముఖ్యంగా కొండ వెలిగే పున్నమి వెన్నెల వోలే మేడారం అంతా మెరిసిపోతుంది. గుట్టపైకి ముఖ్యులు ఐదుగురు వెళ్తారు. ప్రధాన పూజారి కొక్కెర కృష్ణ దేవత ఆగమనం అవుతుంది. ఈ క్రమంలో దేవతకు యాటను బలిచి గుట్ట కిందకు తీసుకువస్తారు. కిందకు వస్తున్న తరుణంలో పూజారులలో ఒక వ్యక్తి విజిల్ వేస్తారు. దేవత వచ్చినట్లుగా గుర్తు అని తెలుపుతారు. అక్కడ ఉన్న మంత్రులు పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తం అవుతారు. జిల్లా ఎస్పీ శబరిష్ ఏకే తుపాకీతో కాల్పులు చేస్తారు. డోలు శబ్దాలు దుడుందెబ్బ యువకుల నినాదాలతో ఆదవి ప్రాంతం అంతా హోరెత్తిపోతుంది. గుట్ట సమీపంలో ఉన్న వాగు వద్దకు రాగానే ఒక నిమిషం ఆగుతారు. మళ్ళీ తుపాకీతో రెండవ దఫాగా కాల్పులు చేస్తారు. సమ్మక్క దేవత వస్తుందని గుర్తుగా ఉంటుంది. జాతర పరిసరాల్లో ఉన్నటువంటి కోట్లాదిమంది భక్తులు దేవతను కల్లారా చూసి మురిసిపోతారు. రోడ్డు దగ్గరకు వస్తారు. పోలీసు బలగాలు మోహరించి భక్తులు రాకుండా తొక్కిసలాట జరుగుతుందని అదుపు చేస్తారు. వాగు దాటగానే మూడవ దఫాగా తుపాకీ కాల్పులు చేస్తారు. అనంతరం హైమాస్‌లైట్ల వెలుతూరులో దేవత కదులుతుంది. ఊరి దగ్గరకు రాగానే ఎదుర్కోళ్ళ గుడిలో గంట పాటు పూజలు చేస్తారు. ఏ దుష్ట శక్తులు సమ్మక్క ఆగమనాన్ని అడ్డుకోకుండా యాటను బలిస్తారు.

# భారీగా ప్రోత్సాహకాలు

>> తీసుకుని వచ్చామన్నారు. రైతు భరోసా పథకం, ఆరోగ్య, పెన్షన్లు, పెంపు తీసుకున్నా ఇవన్ని అన్ని వర్గాల పేదల సంక్షేమానికి కీలకంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల ప్రతి కోసమన్నారు. 30లక్షల ఇళ్ళ స్థలాల పట్టాలు అక్కచెల్లెమ్మల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నామన్నారు. ఇప్పటికే 12లక్షల ఇళ్ళ స్థలాలను రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చామన్నారు. గ్రామ,వార్డు వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ తీసుకున్నా వాటిలో కూడా దాదాపు 82శాతం ఉద్యోగాలు ఎస్సీ, ఎస్టీలు, బీసీలు మైనార్టీలకు దక్కాయన్నారు. పూర్తి ఫీజు రీఐంబర్స్‌మెంటు ద్వారా చదువుల కోసం ఏ ఒక్కరు కూడా అప్పుల పాలు కాకపోవడం జరుగుతోందన్నారు. గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతిపథకం కూడా ఎవ్వరికి మిస్‌కాకుండా,అవినీతికి తావులేకుండా పక్షపాతం లేకుండా అమలు జరుగుతోందన్నారు. చివరకు నాకు ఓటు వేయకపోయినా పర్వాలేదు వారికి మంచి జరగాలనే ఉద్దేశంతో,ప్రతి ఒక్కరికి పథకాలు అందడానికి గ్రామ,వార్డు,వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసామన్నారు.అక్కడనుంచి చేయూత పథకం,ఏ పథకమైనా పేదలు కూడ పారిశ్రామికంగా వారి కాళ్లమీద వారు నిలబడడం, ఆ దిశలోనే అడుగులు ముందుకు వేస్తూ ఊతమిచ్చే విధంగా పథకాలన్ని చేపట్టామన్నారు. అవన్ని కూడా గ్రామ స్థాయి నుంచే మొదలు కావాలనే లక్ష్యంగానే వర్గాలు చేపట్టామన్నారు. ఇందు కోసం మార్కెటింగ్‌లో ఇబ్బందులు పడకూడదని అమూల్‌ను, పీఅండ్‌జీ, రిలయన్స్, హిందుస్తాన్ లీవర్, ఐటిసి వంటి పెద్దపెద్ద సంస్థలను తీసుకుని వచ్చామన్నారు.చిన్న వ్యాపారాలు చేసుకునే వారు నష్టపోకుండా చూసామన్నారు.వైఎస్సార్ చేయూత ద్వారా దాదాపు 25లక్షల మహిళలకు ప్రయోజనం కలుగుతోందన్నారు. వారికి ఉపాధి కల్పన దిశలో అమూల్,హెచ్‌యుఎల్, ఐటీసీ, రిలయెన్స్, అల్లానా గ్రూపులతో అవగాహన ఒప్పందాన్ని చేసుకున్నామన్నారు. ఏటా రూ.18,750లు చొప్పున మహిళలకు మొత్తం రూ.75వేల సహాయం చేస్తామన్నారు. ఎస్సీ,బీసీ మైనార్టీ మహిళల్లో 45-60 ఏళ్లవారికి ఆర్థిక చేయూతను ఇదే దిశగా ఈ పథకం ఏర్పాటు చేసామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యస్థాయి పరిశ్రమలకు అండగా నిలిచిందన్నారు. ఈ ఎంఎస్ఎంఇ రంగానికి పెండింగ్‌లో వున్నపారిశ్రామిక రాయితీ రూ.1100కోట్లు ఇచ్చామన్నారు. ఈ రంగంలోను ఎస్సీ,ఎస్టీలకు ప్రత్యేక ప్రాధాన్యతను అందజేస్తోంది. పరిశ్రమల పట్ల ఆసక్తి ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ జౌత్సాహిక వేత్తలు బడుగు వికాసాన్ని వినియోగించుకో వాలన్నారు.

# 27న ఉద్యోగుల విశ్వరూపం చూపిస్తాం

## - ఎపి జెఎసి చైర్మన్ బండి శ్రీనివాసరావు



**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగులంటే రాష్ట్ర ప్రభుత్వానికి కనీస గౌరవం లేదని ఏపీ జెఎసి చైర్మన్ బండి శ్రీనివాసరావు విమర్శించారు.ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో స్దానిక ధర్నా చౌక్ వద్ద సమస్యల పరిష్కారం కోసం ఎంప్లాయిస్ ధర్నా చేసారు.ఈ సందర్భంగా బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందన్నారు. తన ఉద్యోగ జీవితంలో ఎన్నడూ ఇలాంటి ప్రభుత్వాన్ని చూడలేదన్నారు. 12వ పిఆర్సీ కమీషన్‌ను ఏర్పాటు చేస్తున్నాం అని చెప్పి,దానికి కనీసం ఒక గదికుడా ఏర్పాటు చేయలేదన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ఉద్యమ బాట పట్టామన్నారు. ఇప్పటి వరకు 11 జాయింట్ స్టాప్ కౌన్సిల్ సమావేశాలు జరిగినా, ఛాయ్, బిస్కట్లకే వాటిని పరిమితం చేసారు.ఈ నెల 27వ తేదిన విజయవాడ బీఆర్‌టీఎప్ రోడ్డులో నిర్వహించే 'చలో విజయవాడ' కార్యక్రమానికి ఉద్యోగులంతా తరలి రావాలన్నారు. మా సమస్యలను పరిష్కరించకపోతే ఆ రోజు ఈ ప్రభుత్వం ఉద్యోగుల విశ్వరూపం చూస్తోందన్నారు. ఉద్యోగుల డిమాండ్లలో ఏదీ అసంబద్ధం కాదన్నారు.మా హక్కులను మేము అడుగుతున్నామన్నారు.వీటి పట్ల జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాల్లో కొందరు నాయకులు చేసే వ్యాఖ్యానాలు అవమానకరంగాను, చులకనగా మాట్లాడుతున్నారు. ప్రభుత్వాలు మారితే వీరిని పట్టించుకునే వారుండరన్నారు. ఉద్యోగులతో ఎలామాట్లాడాల్లో తెలియన సంస్కారంతో వారు వ్యవహరిస్తున్నారు.ఈనెల 27లోపునే ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలన్నారు.



బుధవారం కాన్పూర్‌లో భారత్ జోడోయాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ

# రాష్ట్రానికి తీరనిద్రోహం చేసిన రెండు ప్రాంతీయపార్టీలు: పల్లంరాజు

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని రెండు ప్రాంతీయపార్టీలు రాష్ట్రానికి ప్రత్యేకహోదా తేవటంలోనే కాకండా అన్ని రకాలుగాను రాష్ట్రానికి తీరని ద్రోహం చేసాయని కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ చైర్మన్ పల్లంరాజు ధ్వజమెత్తారు. విజయవాడలోని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రకార్యాలయంలో బుధవారం 2024 అసెంబ్లీ ఎన్నికల మెనిఫెస్టో కమిటీ రెండవ సమావేశం జరిగింది. ఈకార్యక్రమంలో పల్లంరాజు మాట్లాడుతూ విభజన కారణంగా నష్టపోయిన రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజన హామీలను సాధించటంలో రెండుపార్టీలు విఫలం అయ్యాయని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా తేలకపోయారని, మెడలు వంచుతానన్న ముఖ్యమంత్రి తానే మెడలు వంచాడని విమర్శల వర్షం కురిపించారు. రాష్ట్రరాజధాని ఏదో తెలియని దుస్థితి నెలకొని ఉండగా, రాష్ట్రంలోని రెండు పోర్టులను ప్రయివేటు పరం చేసారని ఆవేదన వ్యక్తం చేసారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆపేసారని మండిపడ్డారు. ఆంధ్రుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖస్టీల్ ప్లాంటును అమ్మేసేందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ఆర్థికసంక్షోభంలోకి నెట్టారని విమర్శించారు.

రానున్న ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలోనూ కాంగ్రెస్‌పార్టీ అధికారం లోకి వస్తుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ మెనిఫెస్టో కమిటీ సభ్యులు, విద్యార్థులు, మహిళలు, రైతులు, పారిశ్రామికవేత్తలు, తదితరులు తమ సలహాలు సూచనలు ఇచ్చారని, సిపిఐ, సిపియంలు తమతో ఎన్నికల పొత్తులో ఉన్నా యని వారి సలహాలు సూచనలతో మానిఫెస్టోలో చేర్చాల్సిన అంశాలపై చర్చించి ఉమ్మడిమెనిఫెస్టో రూపొందించి దాని ఆమోదం కోసం అధిష్టానానికి పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.తులసిరెడ్డి, జంగా గౌతం, ఉషానాయుడు, రమాదేవి, సాకే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై బాష్పవాయు ప్రయోగం

>> ట్రాక్టర్ల సాయంతో రైతులు బారికేడ్లను తొలగించే ప్రయత్నం చేస్తుండగా టియర్‌గ్యాస్ ప్రయోగించారు. తాము శాంతియుతంగా నిరసన చేపడుతుంటే పోలీసులు రెచ్చగొడుతున్నారని రైతు సంఘాల నేతలు ఆరోపించారు. ఆదివారం జరిగిన చర్చల్లో ఐదేళ్ల కాంట్రాక్టుతో పప్పు ధాన్యాలు, పత్తి సహా పలు పంటలను కొనుగోలు చేస్తామని, ఈ బాధ్యతను సహకార సంఘాలకు అప్పగిస్తామని కేంద్ర ప్రతిపాధనను రైతు సంఘాల నేతలు తిరస్కరించారు. సోమవారం రాత్రి వరకు కేంద్ర ప్రతిపాదనపై చర్చించిన నేతలు కేంద్ర ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని, దీనికి అంగీకరించబోమని తెలిపారు. అన్ని పంటలనూ కనీస మద్ధతు ధరకు కొనాలని, కనీస మద్ధతు ధరకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. తమ డిమాండ్లు సాధించుకునే వరకు ఢిల్లీ సరిహద్దులనుంచి తిరిగి వెళ్లేదిలేదని భీష్మించారు. సరిహద్దుల్లోనే ఉంటూ ఢిల్లీలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్లమెంట్ ఎదుట నిరసనలకు ఉద్యుక్తులయ్యారు. ఈ క్రమంలో బుధవారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండాతో ఐదో దఫా చర్చలకు రావాలంటూ రైతు సంఘాల నేతలకు పిలుపునిచ్చారు.

## పీచు మిఠాయిని నిషేధించే దిశగా ఎపి

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పీచుమిఠాయిని నిషేధించేందుకు సర్కారు నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే తమిళనాడు, పుదుచ్చేరిలో దీనిని నిషేధించడం తెలిసిందే. పీచుమిఠాయిలో క్యాన్సర్ కారక పదార్థాలు వున్నాయని ఆరోగ్య శాస్త్రవేత్తలతో పాటు వైద్య నిపుణులు హెచ్చరించిన దరిమిలా నమూనాలను సేకరించేందుకు ఎపి ఆరోగ్య శాఖ నిర్ణయించింది. పీచుమిఠాయిలో సింథటిక్‌తో పాటు అనుమతిలేని రంగులను ఉపయోగిస్తున్నారని నిపుణులు చాలాకాలంగా చెబుతున్నారు. ఇదే సమయంలో కృత్రిమ రంగుతో కూడిన పీచుమిఠాయిని తినడం కూడా సరికాదని వారంటున్నారు. దీంతో పాటు అపరిశుభ్ర వాతావరణంలో వీటిని తయారు చేస్తారని నిపుణులు అంటున్నారు. రాబోయే రోజుల్లో పండగలు వుండడంతో వీటి అమ్మకాలపై మొదట నియంత్రణ విధించేందుకు ఎపి సర్కారు నిర్ణయించింది. దీని తరువాత పూర్తిస్థాయిలో నిషేధం విధించనుందని సమాచారం.

## కాంగ్రెస్ గెలుపు తథ్యం

>> కాంగ్రెస్ తమ హక్కులపై కీలకంగా పోరాటం చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేసారు. ఈ సందర్బంగా గిడుగు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రజలు కేంద్రంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ మానిఫెస్టోలో మహిళలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తామన్నారు.మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వేమిరెడ్డి గుడ్‌బై

>> కీలకంగా వ్యవహరించారు. స్వతహాగా సౌమ్యుడిగా పేరున్న వేమిరెడ్డి ఎన్నికల వేళ తన మార్కు రాజకీయానికి పదునుపెట్టి నమ్ముకున్న పార్టీని గట్టెక్కించడంలో చక్కగా పనిచేస్తారు. వైఎస్సార్ మరణానంతరం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా వైఎస్సార్సీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేశారు. వేమిరెడ్డి తాజా నిర్ణయంతో వైఎస్సార్సీ కేడర్ ఆందోళనలో పడగా.. జిల్లా టిడిపి శ్రేణుల్లో నూతన ఉత్తేజం నింపింది. ఈ క్రమంలో పెద్ద ఎత్తున ఆయన అభిమానులు, టిడిపి కార్యకర్తలు నివాసానికి చేరుకుని వేమిరెడ్డికి మద్దతుగా నిలిచారు.

## 83% పోలింగ్ లక్ష్యం

>> చింది. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 79.77 శాతం పోలింగ్ నమోదైం దన్నారు.జాతీయ స్థాయిలో 69 శాతం పోలింగ్ నమోదైందన్నారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 83శాతం పైగా పోలింగ్ నమోదు అయ్యే విధంగా స్వీప్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రాష్ట్రంలోని ప్రతి పౌరునికి,ఓటరుకు ఎన్నికల ప్రక్రియపై సమగ్ర అవగాహన కలిగించి,రానున్న ఎన్నికల్లో వారిని పెద్ద ఎత్తున భాగస్వాములను చేసేందుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో స్వీప్ కార్యక్రమాలను ప్రణాళికాబద్దంగా అమలు చేయడం జరుగుతుందన్నారు.

# మా ప్రభుత్వంలో అభివృద్ధి పక్కా

>>వయ్య లాంటి వారు రావాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. మంచి ప్రవర్తన వల్లే బాలయోగిని నేటికి అందరూ గౌరవిస్తారని అన్నారు. కుటుంబాలు విచ్ఛిన్నం చేసే వ్యక్తి జగన్ అని, ఈ విష సంస్కృతి ఆయన ఇంట్లో నుంచే వచ్చిందని అన్నారు.సొంత చెల్లెలికే ఆస్తి ఇవ్వని వ్యక్తి మనకు ఏమీ చేస్తారని ప్రశ్నించారు. తాను ఎవర్నైనా నమ్మితే చిత్తశుద్ధితో నమ్మకంగా ఉంటానని అన్నారు. అందరితో కలిసి ఉమ్మడి లక్ష్యం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. డబ్బులతో ఓట్లు కొనని రాజకీయం గురించి తాను ఏపుడు చెప్పలేదని, అలాంటివ్యవస్థ జరుగుతుంటే చూస్తూ ఉండిపోతున్నానని అన్నారు. ఓట్లు కొనని రాజకీయాలు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. జనసేనకు ధైర్యం ఉంది, పోరాటం చేస్తాం, అంకిత భావంతో పనిచేస్తాం, ఎన్నికల్లో మాత్రం ఓట్లు వేయించుకోవడం మనకు తెలియలేదని అన్నారు. అందుకే ఈ సారి ఓట్లు చీలకూడదని పిలుపునిచ్చానని అన్నారు. రెండు చోట్ల ఓడిపోయినా నేను పార్టీని నడుపుతున్నానని అన్నారు. ఒకడు ధైర్యంతో వెన్ను నిలబడితే వెయ్యి మంది మరింత ధైర్యంతో వెన్నులను నిలబడతారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. తాను ఎవరికైనా మాట ఇస్తే దానికి కట్టుబడే ఉంటానని అన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయాక మరింత బలపడ్డానని చెప్పారు. జగన్ సిద్ధం, సిద్ధం అని పదేపదే చెబుతున్నారని,మీరు సిద్ధంఅంటే మేము యుద్ధమే అంటామని పవన్ కల్యాణ్ అని అన్నారు. మోడీ అంటే తనకు ఎంతో ఇష్టమని అన్నారు. మహిళలు రాజకీయాల్లో చురుగ్గా ఉండాలని, 2029 నాటికి 33 శాతం రిజర్వేషన్లు అమలులోకి వస్తుంది కనుక మహిళలు కీలకపాత్ర పోషించే అవకాశాలు ఉన్నాయనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు (చినబాబు), పార్టీ ముఖ్య నాయకుడు కనకరాజు సూరి తదితరులు ఉన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 22-02-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
త్రయోదశి మ.1.22,పుష్యమి సా.4.42
వ.తె.6.57-ఉ.8.44, దు.ఉ.10.33-11.20
2) మ.3.13-4.00, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.45-8.20
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** మీ నేర్పుతో ప్రతిభాపాటవాలతో అందరినీ ఆకట్టుకుంటారు. దైవదర్శనం.

**వృషభం :** ముఖ్యమైన వ్యక్తి తన సహకారాన్ని మీకు అందిస్తారు. మనశ్శాంతిని కలిగి ఉంటారు.

**మిథునం :** వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. పొదుపు పథకాలను పాటిస్తారు.

**కర్కాటకం :** వృత్తి యందు మీకు అవసరమైన వసతులను ఏర్పరచుకుంటారు. ధనలాభం.

**సింహం :** ఆహార విషయంలో తగు జాగ్రత్తలు పాటించవలసి ఉంటుంది. ప్రయాణాలు లాభించవు.

**కన్య :** సహోదర వర్గంతో ఏర్పడిన విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకుంటారు.

**తుల :** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు తొలగిపోతాయి. ధనలాభం.

**వృశ్చికం :** సంతాన విషయమై దీర్ఘాలోచనలు సాగిస్తారు. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**ధనుస్సు :** కొత్తవారిని నమ్మి కీలకమైన బాధ్యతను వారికి అప్పగిస్తారు. వాహన యోగం.

**మకరం :** ముఖ్యమైన వస్తువులు సరియైన సమయంలో కనబడక కలవరపడతారు.

**కుంభం :** కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. చర్చలు ఫలవంతంగా సాగుతాయి.

**మీనం :** వ్యాపార విస్తరణపైన ప్రధానంగా దృష్టిని సారిస్తారు. కాంట్రాక్టులు, లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కేం, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:21/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 738599
2nd Prize Rs.7000/- 80317
3rd Prize Rs.3500/-
00658 00720 17204 21876 74822
77912 80132 85941 96551 99060
4th Prize Rs.200/-
3185 3590 3917 3989 5505 6002 6893
7506 9534 9938
5th Prize Rs.100/-
0298 0467 0849 2085 2829 4210 5016
5921 6303 8336
6th Prize Rs.50/-
0015 1235 3092 4580 5774 7390 9177
0020 1399 3177 4644 6138 7518 9207
0021 1452 3440 4662 6223 7527 9278
0112 1607 3459 4760 6342 7689 9284
0403 1663 3475 4785 6514 7849 9340
0459 1673 3714 4918 6673 7866 9812
0623 1938 3878 4934 6715 7875 9848
0759 1988 4068 5207 6736 7995 9898
0771 2007 4318 5232 6861 8079 9939
0847 2095 4400 5364 6964 8158 9980
0909 2412 4403 5374 7067 8189
0913 2461 4427 5467 7105 8194
1046 2495 4443 5473 7203 8278
1204 2855 4490 5491 7309 8603
1234 2881 4565 5701 7342 9078

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 168120
2nd Prize Rs.7000/- 00268
3rd Prize Rs.3500/-
07840 14444 32823 37886 50651
53086 58263 61948 83963 88659
4th Prize Rs.200/-
0854 3208 4219 4231 6998 7424 7518
7556 7901 8444
5th Prize Rs.100/-
0067 1209 1395 5618 5970 6635 7638
8134 8517 8584
6th Prize Rs.50/-
0145 1939 3141 4532 6012 7614 9145
0154 1961 3147 4570 6085 7684 9156
0224 2134 3302 4737 6117 7730 9180
0449 2161 3356 4963 6254 8089 9271
0567 2201 3486 4978 6470 8195 9400
0927 2280 3515 5101 6788 8278 9450
0946 2388 3617 5421 6889 8455 9697
0961 2427 3627 5571 6911 8550 9760
1409 2443 3671 5596 7029 8578 9868
1593 2535 4052 5667 7230 8595 9915
1723 2547 4060 5692 7362 8630
1750 2555 4152 5720 7386 8800
1751 2989 4287 5752 7478 8835
1786 3042 4372 5768 7494 8900
1837 3078 4515 5846 7545 9032

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:21/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 466203
2nd Prize Rs.7000/- 80220
3rd Prize Rs.3500/-
18895 23565 23656 39577 40175
46004 46627 49677 50741 79872
4th Prize Rs.200/-
0266 2490 2507 2886 3073 4400 5913
5919 8358 8734
5th Prize Rs.100/-
0473 3190 4844 6016 7165 7390 7542
7878 9172 9903
6th Prize Rs.50/-
0065 2428 3102 4192 5690 7429 9189
0393 2430 3165 4395 5711 7468 9232
0428 2606 3248 4430 5734 7619 9278
0744 2644 3276 4483 5793 7669 9334
0746 2680 3277 4612 5850 7670 9465
0752 2692 3320 4684 6041 7745 9549
0838 2729 3423 4726 6115 7860 9816
0971 2793 3426 4752 6189 8017 9940
0979 2802 3499 4790 6440 8145 9966
1051 2859 3630 4839 6504 8365 9999
1111 2879 3696 4993 6653 8559
1303 2914 3732 5373 6961 8585
2051 3011 3756 5428 7007 8800
2213 3016 3809 5467 7317 8962
2387 3061 4051 5486 7359 9038

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 883743
2nd Prize Rs.7000/- 52612
3rd Prize Rs.3500/-
02912 21810 34740 40257 43685
44064 48162 77839 78045 90224
4th Prize Rs.200/-
0217 0349 0381 0798 1758 3301 4670
7422 9373 9606
5th Prize Rs.100/-
1667 2090 2925 3208 4101 5332 6389
6447 7329 8106
6th Prize Rs.50/-
0260 1844 3587 4839 6633 7899 9466
0279 1973 3877 5051 6797 8048 9487
0282 1975 3967 5071 6862 8267 9574
0316 2103 4009 5133 6868 8280 9605
0463 2109 4222 5278 6906 8306 9745
0501 2443 4254 5477 7253 8325 9751
0539 2453 4278 5587 7270 8500 9784
0661 2511 4280 5798 7368 8630 9839
0754 2687 4287 5887 7423 8875 9914
0765 2997 4472 5990 7499 8893 9969
0900 3150 4500 6225 7534 8939
1017 3345 4565 6263 7616 8950
1262 3431 4694 6271 7624 9008
1271 3506 4812 6487 7770 9313
1381 3579 4831 6570 7864 9457

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:21/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 972356
2nd Prize Rs.7000/- 76524
3rd Prize Rs.3500/-
02816 03006 10448 37892 58192
58894 65090 80310 87576 91895
4th Prize Rs.200/-
0989 1393 1415 2217 2649 3280 4690
6713 9593 9675
5th Prize Rs.100/-
0190 0663 1302 1324 4273 5062 7644
8181 8608 9633
6th Prize Rs.50/-
0013 1428 2790 5059 6379 8062 9334
0179 1454 3148 5137 6512 8132 9427
0218 1553 3209 5204 6567 8184 9445
0240 1641 3362 5485 6666 8190 9493
0294 1683 3437 5518 6998 8356 9601
0309 1761 3448 5550 7260 8470 9608
0372 1818 3509 5559 7289 8510 9663
0404 1863 3608 5562 7433 8602 9795
0613 2274 4081 5570 7510 8848 9802
0617 2292 4191 5680 7528 9025 9943
0718 2340 4282 5706 7534 9072
0951 2421 4448 5854 7544 9113
1025 2488 4574 5931 7597 9192
1132 2524 4663 6074 7690 9211
1292 2675 4809 6257 8004 9222

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 638376
2nd Prize Rs.7000/- 51704
3rd Prize Rs.3500/-
10892 11550 34752 55971 59459
79789 83103 89313 94015 94517
4th Prize Rs.200/-
0050 0146 4098 5964 7162 7724 8513
8866 9382 9791
5th Prize Rs.100/-
0162 1648 1660 3716 4662 7822 7835
7947 9058 9525
6th Prize Rs.50/-
0011 1692 2954 4699 6009 7797 9386
0039 1750 2969 4738 6067 7935 9494
0155 1811 3029 4883 6165 8007 9581
0161 1817 3348 5008 6457 8020 9662
0248 1950 3388 5080 6563 8129 9692
0349 2009 3466 5329 6576 8152 9711
0446 2222 3533 5373 6584 8221 9925
0551 2316 3563 5398 6717 8229 9957
0607 2323 3855 5460 6817 8243 9985
0618 2497 3892 5562 6883 8423 9986
0637 2516 3940 5600 6932 8460
0745 2674 4107 5630 7227 8782
1115 2745 4161 5669 7249 8849
1377 2915 4337 5931 7428 8973
1621 2934 4368 5959 7678 9332

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:21/02/24

DAY - NALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 225285
2nd Prize Rs.7000/- 40266
3rd Prize Rs.3500/-
01138 01738 03760 13686 13975
17807 20341 31919 85365 89789
4th Prize Rs.200/-
1139 1174 2427 2597 4197 5162 5252
7750 7947 8931
5th Prize Rs.100/-
0824 2332 3277 4565 4638 5632 7747
8403 8768 9517
6th Prize Rs.50/-
0136 2389 3427 5309 6624 7885 9195
0441 2480 3470 5522 6684 7888 9248
0468 2484 3610 5662 6722 8042 9315
0778 2505 3732 5681 6725 8139 9398
0919 2616 3742 5713 6799 8183 9419
1058 2646 3896 5835 6841 8226 9562
1166 2729 4047 6024 7060 8254 9591
1200 2831 4205 6073 7156 8579 9595
1328 2909 4252 6202 7219 8580 9920
1339 2940 4430 6255 7558 8604 9983
1512 2948 4803 6272 7616 8614
1757 3032 4830 6283 7735 8648
1903 3091 5026 6300 7760 8891
2163 3164 5041 6390 7794 8969
2347 3196 5168 6460 7800 9174

DAY - MANI SERIES Dr No:86
1st Prize Rs.50000/- 351200
2nd Prize Rs.7000/- 35060
3rd Prize Rs.3500/-
09977 12244 20202 47353 58514
67648 68046 70331 97136 98286
4th Prize Rs.200/-
2189 2665 3515 3791 5000 6705 7277
7559 7772 8416
5th Prize Rs.100/-
0851 2198 2666 3808 5104 5229 5511
6089 6527 7564
6th Prize Rs.50/-
0080 1576 2998 3835 5251 6404 8614
0208 1582 3015 3966 5574 6455 8649
0231 1767 3026 3995 5577 6562 8992
0562 1784 3077 4118 5643 6662 9108
0569 1884 3087 4402 5666 6752 9355
0814 1906 3166 4589 5778 6912 9489
0832 1946 3185 4598 5819 7031 9563
0923 2001 3209 4723 5876 7065 9600
0945 2083 3210 4729 6103 7269 9612
1127 2457 3222 4903 6141 7489 9692
1171 2487 3226 4914 6194 7503
1242 2495 3574 4934 6209 7645
1245 2526 3693 4994 6294 7788
1499 2588 3712 5049 6352 8072
1508 2884 3714 5162 6362 8451

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:21/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 558245
2nd Prize Rs.7000/- 42706
3rd Prize Rs.3500/-
10020 13119 17440 24172 34104
55483 57233 70635 71207 94810
4th Prize Rs.200/-
0659 2072 2195 2368 2559 6410 6750
6986 7025 8800
5th Prize Rs.100/-
0754 1091 1893 2561 2647 3422 4829
7197 7536 8432
6th Prize Rs.50/-
0071 1443 2761 4436 6147 7228 8919
0196 1521 3039 4860 6413 7246 8983
0274 1546 3164 4957 6454 7343 9266
0611 1577 3171 5174 6518 7368 9293
0656 1683 3296 5214 6594 7520 9296
0662 1818 3348 5438 6630 7531 9440
0829 1884 3469 5490 6667 7569 9470
0844 1923 3538 5525 6719 7656 9495
0868 1973 3588 5798 6741 7719 9676
0895 1991 3852 5844 6752 7775 9699
1006 2280 3872 5896 6837 7979
1113 2421 3914 5947 6899 8172
1199 2465 3943 6085 6927 8207
1425 2588 3996 6093 6973 8542
1427 2624 4022 6101 7117 8654

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 356116
2nd Prize Rs.7000/- 42380
3rd Prize Rs.3500/-
30132 43585 44072 51801 61251
65279 71411 71646 74009 95109
4th Prize Rs.200/-
0766 1919 2280 2837 2887 5253 7066
7158 7619 9776
5th Prize Rs.100/-
0271 3296 4094 4131 5515 5534 5551
9240 9477 9871
6th Prize Rs.50/-
0001 1480 3393 4199 5650 7436 8881
0224 1675 3474 4233 5958 7510 8956
0284 1832 3523 4361 5980 7514 9162
0310 1889 3524 4430 6197 7592 9343
0452 2030 3528 4527 6244 7642 9453
0627 2040 3625 4539 6475 7796 9582
0650 2245 3646 4717 6533 7957 9624
0712 2503 3661 4911 6588 8032 9661
0776 2575 3688 4949 6725 8053 9850
1139 2718 3871 4972 6877 8321 9994
1183 2721 3896 5019 6983 8369
1199 2848 3917 5213 7020 8471
1250 2866 4014 5242 7026 8653
1266 3156 4138 5307 7106 8768
1376 3218 4144 5542 7193 8837

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:21/02/24

SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 952921
2nd Prize Rs.7000/- 85441
3rd Prize Rs.3500/-
17442 28409 28641 39465 41969
52129 63772 74728 85916 96166
4th Prize Rs.200/-
0605 2089 2650 3389 3489 4321 4526
6001 7348 9500
5th Prize Rs.100/-
2783 3157 3349 4046 6039 7292 7625
7834 8193 8972
6th Prize Rs.50/-
0069 1412 3327 4955 6658 7733 8944
0326 1531 3419 4986 6693 8047 9042
0628 1560 3566 5065 6737 8059 9295
0694 1708 3567 5253 6769 8095 9455
0697 1718 3761 5297 6814 8135 9565
0998 1868 3832 5358 6896 8166 9636
1142 1945 3968 5694 7102 8191 9707
1198 1968 3998 5792 7103 8218 9752
1233 2290 4122 5864 7429 8439 9980
1267 2297 4451 6069 7462 8668 9999
1301 2309 4460 6119 7508 8684
1305 2620 4742 6201 7642 8718
1323 2859 4806 6326 7667 8722
1387 3238 4887 6466 7684 8777
1407 3260 4952 6592 7712 8878

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 262315
2nd Prize Rs.7000/- 95861
3rd Prize Rs.3500/-
16611 27424 38589 49115 49783
51150 62628 62985 73144 84686
4th Prize Rs.200/-
0072 0077 0724 1573 2028 2294 5644
5906 6136 7516
5th Prize Rs.100/-
0609 1127 1180 1784 2058 3166 4503
5028 6382 8281
6th Prize Rs.50/-
0149 1548 2698 4663 6458 7830 9130
0237 1674 2725 4819 6462 7882 9146
0474 1686 2789 5203 6582 8005 9196
0517 1761 2848 5371 6596 8034 9402
0518 1778 3272 5418 6740 8102 9455
0566 1910 3587 5529 6752 8321 9484
0595 1954 3806 5819 6797 8350 9651
0729 2247 3925 5956 6901 8499 9693
0769 2255 4010 6012 7087 8878 9746
0882 2286 4159 6019 7121 8981 9959
0975 2320 4195 6034 7158 9064
1039 2385 4210 6305 7266 9069
1248 2424 4227 6317 7349 9073
1443 2574 4290 6334 7373 9104
1515 2602 4338 6373 7692 9110

## ఎస్‌జిటి పోస్టులకు బిఇడి అభ్యర్థుల అనుమతిపై స్టే

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** సెకండరీ గ్రేడ్ టీచర్స్(ఎస్‌జీటీ) పోస్టుల భర్తీకి బీఈడీ అభ్యర్దుల అనుమతపై ఏపీ హైకోర్టు స్టే బుధవారం విదించింది.బీఈడీ అభ్యర్దులను ఎస్‌జీటీ పోస్టులకు అనుమతించడంపై సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్దమని ఈ కేసులో పిటీషనర్ బొల్లా సురేష్,మరి కొందరు పిటిషనర్లు దాఖలు చేసారు. పిటిషనర్ తరపున న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ వాదిస్తూ హైకోర్టు దృష్టికి ఎస్‌జిటి పోస్టులకు బిఈడీల నియామకం సరికాదని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తీసుకుని వెళ్ళారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల డీఎడ్ అభ్యర్దులు తీవ్రంగా నష్టపోతున్నారని కోర్టుకు తెలిపారు. ఎన్‌సీఈటీ నిబంధనలకు ఇది పూర్తి వ్యతిరేకమన్నారు.ఈ వాస్తవాన్ని పక్కన పెట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌సీఈటీ నిబంధనల పట్టించుకోకుండా ఉపాధ్యాయ ఖాళీల భర్తీ ప్రక్రియ చేపట్టిందన్నారు.ఎస్జీటీ అభ్యర్దులు తక్కువగా ఉన్న కారణంగానే బీఈడీ అభ్యర్దులను అనుమతించాల్సి వస్తోందని ప్రభుత్వ తరపున అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ వాదనలు విన్పించారు.అర్హత సాధించిన బీయిడీ అభ్యర్దులు రెండేళ్ళ బ్రిడ్జి కోర్సు చేసిన తరువాతే ,బోధనకు అనుమతిస్తామన్నారు. సుప్రీం కోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా నోటిఫికేషన్ ఎలా ఇస్తారు,బ్రిడ్జి కోర్సుకు చట్టబద్ద ఏముందని ఏజీని న్యాయస్దానం ప్రశ్నించింది.ఈ కేసులో నోటిఫికేషన్ నిలుపుదల ఉత్తర్వులు ఇచ్చేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోమంటారా ? అని ధర్మాసనం ప్రశ్నించింది,ఈ అంశంపై ,ప్రభుత్వ వివరణ తీసుకునేందుకు ఒక్క రోజు సమయం కావాలని ఏజీ కోర్టును అభ్యర్దించారు.దానిపై విచారణను ఇవాళ నిర్వహించిన విచారణ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ ఉన్నత న్యాయస్దానానికి తెలిపారు.ఎస్‌జీటీ పోస్టుల భర్తీకి సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్దంగా వ్యవహరించడం సరికాదని హైకోర్టు వ్యాఖ్యానించింది.బీఈడీ అభ్యర్దులను అను మతించే రూల్‌పై బుధవారం స్టే విధించింది.



## రాష్ట్రంలోని 28 బిసి కులాలను ఒబిసి జాబితాలో చేర్చాలి

**జాతీయ బిసి కమిషన్ చైర్మన్ ఎంపి.ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని 28 బిసికులాలను ఒబిసి జాబితాలో చేర్చాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారాంను కోరారు. ఈమేరకు బుధవారం ఢిల్లీలోని చైర్మన్ కార్యాలయంలో మర్యాద పూర్వంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడతూ 28బిసి కులాలను ఓబిసిలో చేర్చాలని 2023లోనే ప్రభుత్వం తరపున జాబితా పంపించినా నేట వరకు కార్యరూపం దాల్చకపోవడం బాదాకం మన్నారు. చైర్మన్ జాబితాను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు.కేంద్రబడ్జెట్‌లో బిసిల అభివృద్ధికి రెండులక్షల కోట్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని, ఫీజు రియంబర్స్‌మెంట్ ,స్కాలర్‌షిప్ పథకం దేశమంతటా అమలు చేసేలా కేంద్రానికి సిఫార్స్ చేయాలని కోరారు. చైర్మన్‌ను కలిసినవారిలో ఆంధ్రప్రదేశ్ బిసి కమిషన్ మెంబర్ ఎన్.మారేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ తెచ్చిన రిజర్వేషన్లతోనే రాజకీయాల్లో మహిళలు ముందుకు



మహిళా సదస్సులో ప్రసంగిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి

**- ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి**
**- రాష్ట్రంలో దిశ చట్టం కాగితాలకే పరిమితం.. మహిళలు స్వేచ్ఛగా బయట తిరిగే స్థితి లేదు !!**

**కుప్పం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** దివంగత సిఎం ఎన్టీఆర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో తీసుకొచ్చిన రిజర్వేషన్లతోనే నేడు మహిళలు రాజకీయాల్లో ముందుకు సాగుతున్నారని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. బుధవారం నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా శాంతిపురంలో జరిగిన కుప్పం మహిళలతో ఆడబిడ్డలకు ఆర్థికస్వేచ్ఛ అంశంపై ముఖాముఖి కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో దిశ చట్టం కాగితాలకే పరిమితమైందన్నారు. మహిళలపై అత్యాచారాల్లో దేశంలోనే ఎపి నెంబర్‌వన్‌గా మారిందన్నారు. చంద్రబాబు పాలనలో మహిళలు ధైర్యంగా బయటకు తిరిగేవారని నేడు జగన్ పాలనలో అది లేదన్నారు. వైఎస్సార్సీ పాలనలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి చెప్పాలంటే సంవత్సరాలు సరిపోవని వ్యాఖ్యలు చేశారు. గతంలో స్త్రీని ఓ అబలగా చూస్తూ వంటింటికే పరిమితం చేసేవారన్నారు. అలాంటి స్త్రీలకు గౌరవం, ధైర్యం, హక్కులు ఇచ్చి మహిళలను సమాజంలో తీసుకొచ్చిన వ్యక్తి దివంగత ఎన్టీఆర్ అన్నారు. 1986లోనే మహిళలకు ఆస్తి హక్కు కల్పించారన్నారు. తిరుపతిలో మహిళలకు పద్మావతి వర్సిటీ స్థాపించారన్నారు.చంద్రబాబు నాయుడు సిఎంగా ఉన్నపుడు ప్రతి కి.మీ.లకు ఓ ప్రైమరీ, మూడు కి.మీ.లకు అప్పర్ ప్రైమరీ, ఐదు కి.మీ.లకు ఓ హైస్కూల్, వీటితో పాటు డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు తెచ్చారన్నారు. చంద్రబాబు తెచ్చిన ఐటితో యువత మంచి ఉద్యోగాల్లో స్థిరపడగా వారి కుటుంబాలు బాగున్నాయన్నారు. 1997లో చంద్రబాబు బాలికా శిశుసంరక్షణ పథకం కల్పించి ఆడపిల్ల పుడితే ఐదువేలు బ్యాంకు ఖాతాల్లో వేశారన్నారు. 8-10తరగతుల బాలికలకు ఉచిత సైకిళ్ల ఇచ్చారన్నారు. దళిత మహిళ ప్రతిభాభారతినిని స్పీకర్‌గా చేశారన్నారు. గతంలో దీపం, డ్వాక్రారుణమాఫీ, పసుపుకుంకుమ, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, పెళ్లికానుక వంటి పథకాలు అమలు చేశారన్నారు. మరలా అధికారంలో వస్తే తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి ఏటా 15వేలు, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 18-59 ఏళ్ల మహిళలకు ప్రతినెలా రూ 1500లు అందించడం జరుగుతుందన్నారు. మహిళలను మాయ చేసేందుకు ఏదో ఒకటి చేస్తున్నామని చెప్పుకోవడానికే దిశ చట్టాన్ని జగన్ అమలు చేస్తున్నారన్నారు. అదే చంద్రబాబు సిఎంగా ఉంటే ఇలా జరిగేది కాదన్నారు. భవిష్యత్తులో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్ట్ సమయంలో అశువులు బాసిన కార్యకర్తల కుటుంబాలను భువనమ్మ ఆదుకుని ఆర్థికసాయం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలను ఆర్థికంగా నిలబెట్టిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. కుప్పంలో పాడి పరిశ్రమ విరాజిల్లుతోందంటే అందుకు చంద్రబాబే కారణమన్నారు. పూలు, పళ్లు, డ్రిప్ ద్వారా పంటలు, ఇజ్రాయిల్ టెక్నాలజీతో వ్యవసాయాన్ని ప్రోత్సహించారన్నారు. మహిళలు చంద్రబాబును ఆశీర్వదించాలని కోరారు. అనంతరం శాంతిపురం, రామకుప్పంలలో నారా భువనేశ్వరి అన్న క్యాంటీన్లను ప్రారంభించారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పార్టీ పరిశీలకుడు గాజుల ఖాదర్‌బాషా, చంద్రబాబు కార్యదర్శి మనోహర్, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు, తెలుగుమహిళ జిల్లా అధ్యక్షురాలు అరుణ, స్థానిక నేతలు పాల్గొన్నారు.



అంబాజీపేటలో వలంటీర్లకు అభినందన కార్యక్రమంలో తనకు జరిగిన అవమానాన్ని పార్టీ నాయకులకు చెప్తున్న మహిళా వలంటీర్

## అధిష్ఠానం అభినందనమంటే.. పార్టీ నాయకుడు అభ్యంతరమంటున్నాడు..

**మహిళా వలంటీర్‌పై వైఎస్సార్సీ నాయకుడు చిందులు**
**బోరున విలపించిన మహిళా వలంటీర్..**
**సేవా అవార్డు అందుకునేందుకు నిరాకరణ**

**అంబాజీపేట,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త** వైసీపీ మానస పుత్రికగా విరాజిల్లుతున్న వాలంటరీ వ్యవస్థపై ఆ పార్టీకి చెందిన నాయకులే చిందులు తొక్కుతున్నారు.పార్టీ అధిష్ఠానం అభినందనమంటే పార్టీ నాయకుడు అభ్యంతరమంటున్నాడు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో బుధవారం జరిగిన వాలంటరీకి అభినందనం కార్యక్రమంలో మాచవరం-3 గ్రామ సచివాలయ మహిళా వాలంటరీపై ఆ పార్టీ నాయకుడే చిందులు తొక్కడంతో ఆమె బోరున విలపించింది.సేవామిత్ర పత్రంను అందుకునేందుకు వేదిక వద్దకు వెళితే పార్టీ నాయకుడు కోపంగా దూషించాడని,మీరు పిలిస్తేనే వేదిక వద్దకు వచ్చామని,మీరిచ్చే సేవా పత్రం అక్కర్లేదని నిరాకరించి,తనపై కేకలు వేసిన వ్యక్తి క్షమాపణ చెప్పాలని వెళ్ళిపోతుండగా సచివాలయం-3 ఉద్యోగి సర్ధిచెప్పి సేవాపత్రంను ఆమెకు అందజేసారు.మహిళా వాలంటీరీయైన తన కుమార్తెపై సొంతపార్టీ నాయకుడే చిందులు వేయడంతో అదే పార్టీకి చెందిన మహిళా వాలంటరీ తండ్రి ర్యాలి శ్రీనివాస వడయార్ పార్టీ నాయకులపై కోపోద్రిక్తుడయ్యారు.వేళాపాలా లేకుండా నిరంతరం ప్రజాసేవ చేస్తున్న వాలంటరీ వ్యవస్థపై వైసీపీ అధిష్ఠానం ప్రశంసలు కురిపిస్తుండగా పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని,ఇదే విషయం ప్రతిపక్ష పార్టీలకు విమర్శల అయుధంగా మారుతుందన్నారు.మహిళా వాలంటరీకి అభినందనసభలో జరిగిన అవమానాన్ని పార్టీ నియోజకవర్గ పెద్దల ద్వారా పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకువెళతానని శ్రీనివాస వడయార్ కేకలువేసారు.పార్టీ మండల నాయకులు సర్ధిచెప్పడంతో తండ్రి,కూతుళ్ళు శాంతించారు. అంతకుముందు వాలంటీరీలకు సేవావజ్ర, సేవారత్నఅవార్డులు అందజేసిన పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు,నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి విప్పర్తి వేణుగోపాలరావులు వాలంటరీలు అందిస్తున్న సేవలను కొనియాడుతూ అవార్డులను అందజేసి,వెళ్ళిపోయారు.అనంతరం ఈ ఘటన వెలుగు చూడడంతో ఎమ్మెల్యే చిట్టిబాబు,ఇన్‌చార్జి వేణుగోపాలరావులకు దృష్టికి వెళ్ళలేదని ఆ పార్టీ నాయకులు చెప్పారు.

## చంద్రబాబుకు రెస్ట్ ఇచ్చి కుప్పంలో నించోవాలనుంది

**- నారా భువనేశ్వరి సరదా వ్యాఖ్యలు**

- ఆపై హ్యాపీగా ఉన్నా .. రాజకీయాలకు దూరంగానే ఉంటానని ప్రకటన !!

**కుప్పం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి నిజం గెలవాలి పర్యటనలో భాగంగా బుధవారం శాంతిపురంలో జరిగిన మహిళాగోష్టి సదస్సులో ఆమె సరదాగా వ్యాఖ్యలు చేశారు. కుప్పంకు రాగానే తన మనసులోనుంచి ఓ కోరిక వచ్చిందని పేర్కొన్నారు. 35 ఏళ్లగా చంద్రబాబుపై నమ్మకంతో గెలిపిస్తున్నారు. చంద్రబాబుకు రెస్ట్ ఇచ్చి తాను నించోవాలనుంది అని నవ్వుతూ వ్యాఖ్యలు చేశారు. అనంతరం చంద్రబాబు కావాలంటే చేతులు పైకెత్తండి.. నేను కావాలంటే చేతులు పైకి ఎత్తండి అంటూ పేర్కొనా న్నరు. దీనికి ఇద్దరూ కావాలని సదస్సుకు హాజరైన యువతులు, మహిళలు పేర్కొన్నారు. అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ ఎప్పుడూ సీరియస్ చర్చలే కాదు సరదాగా అప్పుడప్పుడు ఉండాలని పేర్కొన్నారు. తాను చాలా హ్యాపీగా ఉన్నానని, రాజకీయాలకు తాను దూరంగా ఉంటానని, కుప్పానికి చంద్రబాబే ఉండాలని పేర్కొన్నారు. అంతకుముందు ఎల్లారుక్కు వణక్కం, నల్ల ఇరికింగలా అంటూ తమిళంలో మాట్లాడి ఆకట్టుకున్నారు. తాను చిన్నప్పటినుంచి కాలేజ్ చదివే వరకు చెన్నైలోనే ఉండేదాన్నన్నారు.

## ఎపి డీఎస్సీ-2024 పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ గడువు పెంపు

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డీఎస్సీ(ఏపీ డీఎస్సీ-2024) పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగించారు..నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రకారం బుధవారం అరన్దరాత్రితో దరఖాస్తు ఫీజు చెల్లింపు సమయం ముగుస్తుంది,ఈ క్రమంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దరఖాస్తుల స్వీకరణ గడువును ఫిబ్రవరి25 రాత్రి12 గంటల వరకు పరీక్ష ఫీజు చెల్లింపుతో పాటు దరఖాస్తు చేసుకొనేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ బుధవారం ప్రకటించింది. ఇప్పటి వరకు టెట్‌కు 3,17,950, డీఎస్సీకి 3,19,176 మంది దరఖాస్తులు చేసుకున్నారని పాఠశాల విద్యాశాఖ తెలిపింది.హెల్ప్ డెస్క్ సమయాలను ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పొడిగించింది.ఇక దరఖాస్తుల్లో అభ్యర్దుల విజ్ఞప్తి మేరకు ఎడిట్ ఆప్షన్‌కు ప్రభుత్వం అవకాశం కల్పించింది. అభ్యర్దుల విజ్ఞప్తుల మేరకు దరఖాస్తు చేసే సమయంలో తప్పుల్ని సవరించుకోనేందుకు అవకాశం కల్పించినట్లు పాఠశాల విద్యాశాఖ తెలిపింది.

# తిరుమల సమాచారం

## 24న తిరుపతి ఆవిర్భావ వేడుకలు

**- ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు**



**తిరుమల,ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచదేశాలకు ప్రముఖ యాత్రాస్థలంగా, పుణ్యక్షేత్రంగా కీర్తింపబడుతున్న ఆధ్యాత్మిక నగరం తిరుపతి ఆవిర్భావ వేడుకలను ఈనెల 24వతేదీ శనివారం ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధికారులను కోరారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పాదపీఠ నగరంగా వెలసిన మన తిరుపతిజన్మదినాన్ని అందరం కలసి వైభవంగా జరుపుకోవాలన్నారు. సౌమ్యనామ సంవత్సరం పాల్గుణపౌర్ణమి ఉత్తరానక్షత్రం సోమవారం 24-02-1130న తిరుపతి నగరం ఆవిర్భవించిందని తెలిపారు. భగవద్‌రామానుజాచార్యులు తిరుపతిలో ఆరోజున గోవిందరాజ స్వామిని ప్రతిష్టించి ,కైంకర్య నిర్వహణ కార్యక్రమాలు రూపొందించారు. నాలుగుమాఢ వీధుల నిర్మాణం ప్రారంభించారని చరిత్ర తెలుస్తోందన్నారు. తొలుత గోవిందరాజ పట్టణంగా, తరువాత రామానుజపురంగా పిలిచవారని, 13వ శతాబ్ధం ప్రారంభం నుండి తిరుపతిగా పిలుస్తున్నారని తెలిపారు. తిరుపతి ఆవిర్భావ వేడుకల్లో 24న ఉదయం 8గంటలకు గోవిందరాజస్వామి ఆలయం వద్దనుండి ఊరేగింపు ప్రారంభమవుతుంది. టిటిడి హిందూ ధర్మప్రచారపరిషత్తు, దాససాహిత్య ప్రాజెక్టు, ఎస్వీసంగీత నృత్యకళాశాల సహకారంతో విభిన్న కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు,దేవతామూర్తులతోబాటు రామానుజచార్యులు వేషధారణ ఏర్పాటుచేయాలని కోరారు. మొదట గోమాత, గజరాజులు,వివిధ కళారూపాలు మంగళధ్వని, వేదఘోష ఉంటాయన్నారు. గోవిందరాజస్వామి ఆలయం వద్దనుండి కర్నాలవీధి, బేరివీధి,గాంధీరోడ్డు, ఆంజనేయస్వామి ఆలయం వరకు ఊరేగింపు సాగుతుంది. టిటిడి ఛైర్మన్ భూమన నిర్వహించిన సమీక్షలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఎఒ శేషశైలేంద్ర, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఎస్వీవేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, హెచ్‌డిపిపి కార్యదర్శి సోమ యాజులు, డిప్యూటీ ఇఒ శివప్రసాద్‌పాల్గొన్నారు.

## అద్దెకు టిటిడి కల్యాణమండపాలు!

**- ఐదేళ్లపాటు 18 మండపాలు కేటాయింపు**

**తిరుమల,ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ యాజమాన్యం గతంలో పలువురు ఒత్తిళ్ళు, అవసరాల మేరకు అనేక చోట్ల నిర్మించిన 300కుపైగా కల్యాణమండపాలను పూర్తిస్థాయిలో నడపలేని పరిస్థితిలో ఉంది. ఈ నేపథ్యంలో కొన్ని కల్యాణమండపాలను బారీస్థాయిలో ఆధునీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురాగా, మరికొన్నిచోట్ల కల్యాణమండపాలను ఏకంగా అద్దెకు ఇచ్చేందుకు నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలతోబాటు కర్నాటకరాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి దాదాపు 18కల్యాణమండపాలను ఐదేళ్ళకు అద్దెకు ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించింది. ఇందుకోసం ఆసక్తి ఉన్న నిర్వాహకులు, అవసరమైన వాళ్ళు ముందుకు రావాలని పిలుపునిచ్చింది. ఒక్కో కల్యాణమండపాన్ని ఐదేళ్ళపాటు లైసెన్స్ ప్రాతిపదికన నిర్వహించేందుకు టిటిడి ప్రతిపాదనలు సిద్దంచేసి ఆహ్వానిస్తోంది. ఆసక్తి ఉన్న హిందూ ఆలయాలు, మఠాలు, ట్రస్టులు, సంస్థలు, వ్యక్తులు దరఖాస్తుచేసుకోవచ్చని టిటిడి తెలిపింది. మరిన్ని వివరాలకు 'డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుమల.ఓఆర్‌జి, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుపతిబాలాజీ.ఎపి.జిఒవి.ఇన్,లేక డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టెండర్.ఎపిఇప్రొక్యూర్‌మెంట్.జిఒవి.ఇన్ వెబ్‌సైట్లను సంప్రదించాలని టిటిడి తెలిపింది. ఇదిలా ఉండగా ఇప్పటికే చాలావరకు కొన్నిప్రాంతాల్లో కల్యాణమండపాలను టిటిడి అద్దెకు కేటాయించింది

## శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**- మంత్రి నాగేశ్వరరావు, డ్రమ్స్‌శివమణి**






**తిరుమల,ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి కారుమూరి నాగేశ్వరరావు, సినీడ్రమ్స్ శివమణి తెలిపారు. బుధవారం విఐపి బ్రేక్ దర్శన సమయంలో శ్రీవేంకటేశ్వరస్వామినివేర్వేరుగా దర్శించుకున్నారు. ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మహాశివరాత్రి ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

**- నాయకుల్లేకుండా అధికారులతో కార్యక్రమాలు**

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో మార్చి 3 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.ఈ నేపథ్యంలో అధికారులు పరుగులు తీస్తూ కార్యక్రమాలు రూపొందించుకొని ఆచరిస్తున్నారు.ఈ నేపథ్యంలో బుధవారం ఆలయంలో ఆహ్వాన పత్రికలను ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి వి.యస్ నాగేశ్వరరావు, కొందరు ధర్మకర్తల మండలి సభ్యులు హాజరుకాగా ఆవిష్కరించారు. సాధారణంగా ఈ కార్యక్రమాలను హంగామాగా గురుదక్షిణామూర్తి ఆలయం ఎదురుగా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ ఇఓ సభ్యులు సిబ్బంది, అర్చకులు ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డికి ఇంటి వద్ద మొదటి పత్రికను అం దించారు. మొదట ఆహ్వాన పత్రికలను శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సారధ్యంలో ఆవిష్కరింపబడుతుందని ప్రకటించినప్పటికి అనివార్యకారణాలతో ఆయన హాజరు కాక పోవటంతో ధర్మకర్తల మండలి, అధి కారులు కలసి ఆవిష్కరించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శివరాత్రి ఆహ్వాన పత్రికలను ఎంఎల్ఏకు అందజేస్తున్న ఇఓ ధర్మకర్తల మండలి సభ్యులు

ఆదివారం ఉదయం శ్రీకాళహస్తీశ్వ రాలయంలోని గురుదక్షిణా మూర్తి ఆలయం వద్ద ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ మహోత్సవాన్ని ఏర్పాటు చేసారు.ఆలయ ఇఓ వి,యస్ నాగేశ్వరరావు, ఛైర్మెన్ శ్రీనివాసులు సారధ్యంలో ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను పఠిస్తుండగా ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్ హాజరు కాగా ఆవిష్కరింపజేసారు. మొదటి పత్రికను ఇఓ ఛైర్మెన్‌కు తరువాత సభ్యులకు అందజేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే కార్యక్రమాలను స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దిశ దెశా నిర్దేశంతో సాగుతున్నాయి. బుధవారం కార్యక్రమాల తరువాత మొదటి పత్రికను ఎంఎల్ఏ ఇంటి వద్ద అందజేసారు.ఈ కార్యక్రమాల్లో ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ నాగేశ్వరరావు,డెప్యూటీ ఇఓ ఏకాంబరరావు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్,ఎఇఓలు ధనపాల్, సతీష్‌మాలిక్ ఆలయ పౌరోహితులు అర్ధగిరిస్వామి,బోర్డు సభ్యులు మున్నారాయల్, బుల్లెట్ శ్యామ్ రాయల్, కొండూరు సునీత, రమాప్రభ, వేదపండితులు అర్ధగిరి స్వామి, శ్రీనివాసమూర్తిశర్మ,పట్టణ ప్రముఖులు కొండూరు నంద,భాస్కర్‌ముదిరాజ్, కృష్ణ తదితరులు ఉన్నారు.



## ఒయస్‌డి ఎదుట ఇద్దరు మావోయిస్టుల లొంగుబాటు

**రివార్డు నగదుతో పాటు ప్రశాంత జీవితం గడపటానికి సహకారం**

**చింతూరు డిశంబర్ 21 ప్రభాతవార్త** చింతూరు ఒయస్‌డి ఎదుట ఇద్దరు మావోయిస్టులు లొంగిపోయినట్టు ఒయస్‌డి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.బుధవారం చింతూరు ఎయస్‌పి కార్యాయలంలో ఆయన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్తీస్‌ఘడ్‌లోని గొల్లపల్లి యల్‌ఒయస్,కిష్టారం ఏరియా కమిటిలో సభ్యులుగా పనిచేస్తున్న పద్దం అడమయ్య,మిటలరి ప్లాటూన్ మెంబర్‌గా పనిచేస్తున్న కణితి లచ్చయ్య ఇద్దరు లొంగిపోయారని,వారి తలపై ఉన్న రివార్డు రూ॥లక్ష రూపాయాలతో పాటు వారు జనజీవన స్రవంతిలో ప్రశాంతంగా జీవించటానికి సహకారం అందజేస్తామని ఆయన ప్రకటించారు.మావోయిస్టులతో పనిచేస్తు వీరిద్దరు ఛత్తీస్‌ఘడ్‌లోని పొటకపల్లిలో 2016లో ముగ్గురు సిఆర్‌పియఫ్ జవాన్లను హతమార్చిన ఘటనలో పాల్గొన్నారని,2017లో గొల్లపల్లి యల్‌ఒయస్,కిష్టారం ఏరియా కమిటితో కల్సి కొత్తచెరువు వద్ద అంబూష్ ఎటాక్ చేశారని,ఈ ఘటనలో 12 మంది సిఆర్‌పియఫ్ జవాన్లు మృతిచెందారని,అదే 2017లో జేగురుగొండ పోలీసు స్టేషన్ పరిధిలోని రాయిగుడ ప్రాంతంలో సిఆర్‌పియఫ్ బలగాలపై దాడి చేసి ఏడుగురు సిఆర్‌పియఫ్ జవాన్లు హతమార్చిన ఘటనలో పాల్గొన్నారని దండకారణ్యంలో పోలీసు క్యాంపుల ఏర్పాటుతో మావోయిస్టుల కదలికలు కష్టంగా మారటం,మావోయిస్టులలో ఆదిపత్యం,క్రిందిస్దాయి వారిని సొంత అవసరాలకు వాడుకోవటం వంటి వాటితో విరక్తి చెంది పరివర్తన కార్యక్రమము ద్వారా ఆకర్షితులై తొంగిపోయినట్టు ఒయస్‌డి తెలిపారు.ఈ విధంగా మావోయిస్టులలో పనిచేస్తున్న వారు ఏవరి ద్వారా అయినా లొంగిపోవటానికి రావచ్చని,పరివర్తన కార్యక్రము ద్వారా జనజీవన స్రవంతిలో కలవ టానికి అవకాశం కల్పిస్తామని, ఎవరైనా మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ఎసిబి వలలో కొండాపురం ఎస్ఐ ఖాజావలి

**కొండాపురం,(నెల్లూరు) ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** ఏసిబి వలలో కొండాపురం ఎస్ఐ ఖాజావలి బుధవారం చిక్కుకున్నారు. మండలంలోని ఎర్రబొట్లవల్లి గ్రామానికి చెందిన కుక్కపల్లి చిన్నహజరత్, ఆయన స్నేహితుడు విజయ్‌కుమార్‌లు ఒక కేసు విషయంలో ఎస్ఐ 30 వేల రూపాయలు లంచం డిమాండ్ చేయడంతో వారు ఏసిబిని ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఏసిబి డిఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు.

ఈ దాడులలో ఎస్ఐ ఖాజావలిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్పీ శ్రీనివాసులు మాట్లాడారు. మండలంలోని ఎర్రబొట్లపల్లి గ్రామానికి చెందిన కుక్కపల్లి చిన్నహజరత్, అతని స్నేహితుడు విజయ్‌కుమార్‌లపై 2023 జులైలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైందన్నారు.

YOGI VEMANA UNIVERSITY : KADAPA
CONVOCATION NOTIFICATION
Help Line Mobile : 9705812513
No.YVU/CE/11th, 12th & 13th Convocation/2024 Dated : 21-02-2024
University is Conducting 11th, 12th & 13th Convocations in the month of April, 2024. Eligible candidates are informed to submit their application online on or before 21st March, 2024. For more details visit : http://convocation.yvuexams.in
Sd/- Registrar

MUNICIPAL CORPORATION :: NELLORE
INVITATION FOR EXPRESSION OF INTEREST (EOI) TO APPOINT 3rd PARTY QUALITY ASSURANCE AGENCY IN NELLORE MUNICIPAL CORPORATION.
ROC. No.263 /NMC /DB /2 Years/TPQC Dt: 21-2-2024
Nellore Municipal Corporation here by invites Expression of Interest to appoint 3rd Party Quality Agency for the developmental works being taken in NMC from reputed Firms / Companies having NABL certified Laboratory in A.P (or tie up with NABL Lab in AP only (2). The firm should inspect similar nature of work not less than 00 Crores in any one financial year during the last ten financial years in state or Central Government.
Interested agencies / Firms who are having technical competency to perform this assignment can submit their EOI along with Non refundable DD for an amount of Rs. 20,000/- (Rupees Twenty thousands only) drawn in favour of the Commissioner, Municipal Corporation of Nellore payable at any Nationalized banks in AP. For further details contact: 9963028808
Issue of Tender Schedules : 22-2-2024 11:00 AM to 28-2-2024 5:00 PM
Receipts of Bids : 29-2-2024 up to 3:00 PM
Opening of Bids : 29-2-2024 5:00 PM
The Commissioner, NMC reserves the right to reject or cancel any of / all the bids without assigning any reasons.
Sd/- Commissioner
Municipal Corporation :: Nellore


ఉన్నత పదవిని అలంకరించినప్పుడు గర్వపడకండి. అప్పుడు పేదవారికి మీ కంటే తక్కువ స్థాయిలో ఉన్నవారికి అందుబాటులో ఉండండి.

-జరాతృష్ణ

## చరిత్రాత్మక తీర్పు

'రాజ్యం వీరభోజ్యం' అన్న రాజుల కాలం నాటి క్షాత్రధర్మాన్ని నేటికీ మన నేతలు మరిచిపోలేకపోతున్నారేమోననిపిస్తున్నది. డబ్బులు వెదజల్లో, మద్యం ఏరులాపారించో రిగ్గింగ్ చేసో, గజకర్ణ, గోకర్ణ, టక్కుటమార లాంటి విద్యలు ఎన్నిఅయినా ప్రదర్శించి విజయం సాధించాలనే ఏకైక లక్ష్యంగా చాలా మంది నేతలు, పార్టీలు వ్యవహరిస్తుండడంతో రాజకీయంలో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. రానురాను ఇది పెరిగిపోతుండడంతో రాజకీయ వ్యవస్థ పతనావస్థకు చేరుకుంటున్నది. ఇప్పుడు తాజాగా ఎన్నికల ప్రక్రియలో దుర్మార్గంగా వ్యవహరించి ఫలితాలు తారుమారు చేసిన సంఘటన చండీగఢ్ మున్సిపాలిటీ మేయర్ ఎన్నికల్లో చోటు చేసుకున్నది. ఏ పార్టీకి ఎంతమంది మద్దతు తెలుపుతున్నారో అంతా బహిరంగ రహస్యమే. కానీ మెజార్టీ ఉన్న పార్టీకి వచ్చిన ఓట్లలో కొన్నింటిని చెల్లవని పక్కన పెట్టి తక్కువఓట్లు వచ్చిన పార్టీ నేతను మేయర్‌గా ప్రకటించడం సుప్రీం ధర్మాసనం కల్పించుకొని తప్పును సరిదిద్దడం బహుశా దేశ చరిత్రలోనే మొదటిసారి కావొచ్చు. ఎన్నికల అధికారి హస్తలాఘవంతో చేసిన ఈ దగాను పరాజయం పాలైన పార్టీ దేశ అత్యున్నత న్యాయస్థానం తలుపుతట్టడంతో జోక్యం చేసుకొని ఈ అక్రమానికి అడ్డుకట్ట వేసింది. గత నెల30వ తేదీ చండీగఢ్ మేయర్ పదవికి జరిగిన ఎన్నికల్లో పదహారు ఓట్లతో బిజెపి అభ్యర్థి మనోజ్‌శంకర్ విజయం సాధించినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఆప్ అభ్యర్థికి పన్నెండు ఓట్లు మాత్రమే వచ్చినట్లు వివరించారు. ఎనిమిది ఓట్లు చుక్కలు ఉన్న కారణంగా పక్కన పెట్టామని లెక్కల్లోకి తీసుకోలేదని స్పష్టం చేశారు. దీంతో ఆమ్ ఆద్మీపార్టీ ఆప్ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో బ్యాలెట్ పత్రాలను, కౌంటింగ్ రోజు నమోదు అయిన సిసిటివీని పరిశీలించిన సుప్రీంప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆమ్ ఆద్మీ అభ్యర్థి కుల్దీప్‌ను విజేతగా ప్రకటించింది. ఎన్నికల అధికారి ఎనిమిది ఓట్లపై 'ఎక్స్' అని రాసి వాటిని చెల్లనివిగా పరిగణిస్తూ తీసుకున్న నిర్ణయం సిసిటీవీ ఫుటేజ్‌లో స్పష్టంగా నమోదైంది. బ్యాలెట్ పత్రాలను కౌన్సిలర్లే నిర్వీర్యం చేసుకున్నారని, అందుకే తాను వాటిపై 'ఎక్స్' మార్క్ రాసి చెల్లనివిగా లెక్కించానని ఎన్నికల అధికారి సుప్రీంకోర్టుకు సోమవారం తెలిపారు. మంగళవారం ఆ పత్రాలను తెప్పించి పరిశీలించిన ధర్మాసనం ఆ ఓట్లు ఎలా చెల్లలేదో వివరించాలని అధికారిని ధర్మాసనం నిలదీసింది. వాటిపై చిన్న చిన్న చుక్కలు ఉన్నాయని అధికారి తరపున సీనియర్‌న్యాయవాది వాదించారు. అందుకే అవి చెల్లనివిగా అంచనాకు వచ్చారని తెలిపారు. ఈ వాదనతో ధర్మాసనం ఏకీభవించలేదు. ఈ విషయంలో ఎన్నికల అధికారి ఉద్దేశ్యపూర్వకంగా ఎనిమిది ఓట్లను చెల్లనివిగా ప్రకటించారని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇందులో ఆయన రెండు తప్పులు చేశారని, చట్టవిరుద్ధంగా మేయర్ ఎన్నికను తారుమారు చేశారు. రెండోది సుప్రీంకోర్టు ఎదుట తప్పుడు స్టేట్‌మెంట్ ఇచ్చారని ఇందుకు ఆయన బాధ్యతవహించాల్సిందేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎన్నికల అధికారి చర్యలు ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేలా ఉన్నాయని అభివర్ణించింది. ఎన్నికల ఓట్ల లెక్కింపును సుప్రీం ధర్మాసనం స్వయంగా వీక్షించడం దేశ అత్యున్నత న్యాయస్థానం చరిత్రలో ఇది మొదటిసారి కావొచ్చు. న్యాయస్థానంజోక్యం కలిగించుకోకపోతే అక్రమాలకు పాల్పడిన ఎన్నికల అధికారి చేతివాటంతో తక్కువఓట్లు వచ్చిన అభ్యర్థి మేయర్‌గా ఎన్నికయ్యేవారు. సిసి కెమెరాల్లో ఎన్నికల ప్రక్రియ అంతా రికార్డు అవుతుందని తెలిసికూడా ఇంతటి అక్రమాలకు బరితెగించిపోయారంటే చట్టం, ఎన్నికలు కమిషన్ అంటే ఎంతటి భయభక్తులున్నాయో చెప్పకనే చెప్తుంది. ఇక్కడేకాదు అనేక చోట్ల జరుగుతున్న ఎన్నికల్లో అక్రమాలకు, అవకతవకలకు అంతేలేకుండాపోతున్నది. రాబోయే సాధారణ ఎన్నికలను దృష్టిలోఉంచుకొని గెలుపే లక్ష్యంగా దొంగ ఓట్లను నమోదు చేసే కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతూనే ఉన్నది. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల ఉన్నతాధికారులతోసహా కిందిస్థాయిలో ఉన్న అనేకమంది ఉద్యోగులపై చర్యలుతీసుకున్నారు. వేలాదిఓట్లు తొలగించారు. అయినా ఈ కార్యక్రమం ఆగడంలేదు. ఎన్నికల కమిషన్ అంటే భయభక్తులు సన్నగిల్లాయి. అధికారంలో ఉన్న రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తే అధికారులు ఈ ఘోరాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషనేఊపిరి. అందుకే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించగలిగే స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేస్తారు. రాష్ట్రాలకు సంబంధించి ప్రత్యేకంగా ఎన్నికల కోసమే కమిషన్ ఉంది. నియమ నిబంధనలు స్పష్టంగా ఉన్నాయి. కానీ కొన్ని ప్రాంతాల్లో బడితగలవారిదే బర్రె అన్నట్లు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు కలుషితమైపోతున్నాయి. ఏదోరకంగా అధికారం సంపాదించుకోవాలనే ఆరాటం పెరిగిపోతున్నది. ఈ ఆరాట పోరాటంలో నైతిక విలువలు, నియమ నిబంధనలుపాటించడంలేదు. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన సమయమిది. ఇప్పుడు సుప్రీంకోర్టు వెలువరించిన నిర్ణయం ప్రజాస్వామ్య వాదుల్లో హర్షం వ్యక్తమవుతున్నది. ఎన్నికల కమిషన్‌కూడా రాజకీయాలకు, రాగద్వేషాలకు అతీతంగా నిష్పాక్షికత, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేయాలి.

ఇతరులు అనుసరించడానికి, తమనే ఉదాహరణగా తీసుకోవాలని తమకు తామే ఎవరైతే అనుకుంటారో, వారు అభివృద్ధి చెందలేరు.



గోల్డ్‌స్మిత్

నిరంతరం నేర్చుకుంటూ ఉంటే తప్ప ఉపాధ్యాయుడనే వాడు నిజంగా మరొకరికి విద్య నేర్పలేడు.



రాగూర్

## ప్రజావాక్కు



### కొలనూర్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలి

**ఇటీవల**కాలంలో దక్షిణమధ్యరైల్వేవారుఖాజీపేట బలార్షా, ఖాజీపేట విజయవాడ సెక్షన్‌లో కొన్ని స్టేషన్లలో కొన్ని ప్యాసింజర్ రైళ్లను ఆపుటకు నిర్ణయం తీసుకుని అమలు కూడా చేస్తున్నారు. క్రాసింగ్ స్టేషన్లో మొత్తం ఐదు లైన్లు ఉన్నాయి. ఈ రైళ్లు ఆపడం వలన మూడు మండల కేంద్రాలలోగల దాదాపు 30గ్రామాలకు కేంద్ర బిందువుగాఉండి ప్రజలకు విస్తృతంగా ఉపయోగంగా ఉంటుంది. తద్వారా రైల్వే శాఖకు ఆదాయం పెంపొంది దేశ ఆర్థిక వ్యవస్థ కూడా వృద్ధిచెందుతుంది. కొలనూరు రైల్వే స్టేషన్, స్టేట్‌హైవే నెంబర్1, రాజీవ్ రహదారికి అనుసంధానంగాఉన్న కాల్వశ్రీరాంపూర్ నుండి సుల్తానాబాద్ వరకు గత 30 కిలోమీటర్ల డబుల్ లైన్ల రోడ్డుపై ఉన్నది. ఈరోడ్డుపై ప్రయాణించే ప్రజలు కొలనూరు రైల్వేస్టేషన్‌కు చేరుకోవడానికి బస్సులు, ఇతర ప్రైవేట్ వాహనాలు ఉంటాయి. కానీతక్కువ రవాణావ్యయం కోసంరైళ్లను ఆపాలి.

-దండంరాజు రాంచందర్ రావు, కొలనూర్

### న్యాయస్థానంలో జాప్యాన్ని అరికట్టాలి

**ఈ మధ్యకాలంలో** ఎక్కడ చూసినా ఉమ్మడి కుటుంబాల ఆస్తుల విషయంలో అన్నదమ్ములమధ్య వచ్చే పొరపచ్చలు, ఘర్షణ వాతావరణం, బహిరంగ కొట్లాటలు, ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటూ, పరస్పరదాడులుచేసుకుంటూ తమది న్యాయం అంటే తమది న్యాయం అంటూ చివరకు పోలీసు స్టేషన్‌కు, కోర్టుకు వెళ్లడం వంటివి సంభవించడం ఒక సర్వసాధారణవిషయంగా మారిపోవడం ఈసమాజానికి సంబంధించి ఏమాత్రం ఆరోగ్యకరమైన పరిణామంకాదు. ముఖ్యంగా ఈ ఉమ్మడి ఆస్తుల విషయంలో ఎవరికి చెల్లించాల్సిన ఆస్తులు వారికే చెందకుండా అంతా ఆస్తిని తాము ఒక్కరమే అనుభవించాలనే దురాశతో అన్నదమ్ముల ఆస్తులను కూడా దొడ్డిదారిలో కాజేయాలని చూస్తుండటం, నీతిమాలిన చర్య.

-బుగ్గన మధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### బస్సుల సంఖ్యను పెంచాలి

**విజయవాడ** నుంచి రాయచూర్‌కు ఎక్కువబస్సులు నడుపుటకు చర్యలుతీసుకోవాలి. ప్రస్తుతం చాలా తక్కువ సంఖ్యలో బస్సులు నడుస్తున్నాయి. కర్ణాటక ప్రాంతమైన రాయచూర్ ప్రాంతంలో ఉన్న ప్రజల సత్సంబంధాలు దృష్టిలోఉంచుకొని బస్సులసంఖ్యను అధికంగా పెంచాలి. రాత్రిపూట విజయవాడ నుంచి అధిక బస్సులు నడపాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### సైన్యంలో లింగ వివక్ష నిర్ణయాలు

**మహిళా** ఉద్యోగులకు సంబంధించి సైన్యానికి అనుబంధంగా పనిచేసే మిలటరీ నర్సింగ్ సర్వీసెస్‌లో తీసుకొచ్చిన నిబంధనలులింగవివక్షతను ఎత్తిచూపుతున్నాయి. వివాహం చేసుకున్న మహిళలను ఉద్యోగాలనుంచి తొలగించాలన్నది ఆ నిబంధనల సారాంశం. ఇవి రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు సైన్యం తీర్పుపైఅసంతృప్తి వ్యక్తం చేస్తూ ఉత్తర్వుల్లో వ్యాఖ్యానించింది. లింగ ప్రధానమైన పక్షపాతాల ప్రాతిపదికన చట్టాలు, నిబంధనలు రూపొందించడం రాజ్యాంగపరంగా యోగ్యం కాదని స్పష్టం చేసింది. మిలటరీ నర్సింగ్ సర్వీసులో ఒక మహిళా ఆఫీసర్ హక్కులను పరిరక్షిస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఆమె వివాహం చేసుకుంటోందన్న కారణంగా ఆమెను విధుల నుండి తొలగించారు. ఆమెకు రూ. 60 లక్షల నష్టపరిహారంగా చెల్లించాలని కోర్టు బెంచి ఆదేశించింది. ఆమెను తొలగించడం తప్పు, అక్రమం అని కోర్టు స్పష్టం చేసింది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### నిపుణుల్ని నియమించాలి

**నిత్యం** వేలాదిమంది ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తున్నా, ఉచిత వైద్యం అరకొరగానే అందుతుంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పలు చోట్ల అత్యాధునిక వైద్య పరికరాలున్నా, పూర్తి స్థాయిలో వినియోగించడంలేదు. లక్షలు వ్యయం చేసి కొనుగోలు చేసినా, పరికరాలను ఉపయోగించే నిపుణులు లేక నిరుపయోగంగా మారుతున్నాయి. కొన్నింటికి నెలలైనా మరమ్మతులు జరగడం లేదు. ఉచితవైద్యం లక్ష్యంనెరవేరటానికి మరమ్మతులు జరిపించాలి. నిపుణుల్ని నియమించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### సోషల్ మీడియా కొత్త పుంతలు

**ఎంతోమంది** సోషల్ మీడియా వేదికగా కొత్తపుంతలు తొక్కుతున్నా టెక్నాలజీని వ్యాపారాభివృద్ధికి, తన టాలెంట్‌ను గుర్తింపు తెచ్చుకోవడానికి సక్రమంగా వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుతున్నారు. కానీఇప్పుడది అసహనపు అంచులు దాటి, క్రూరత్వపు కోరలు చాచి నచ్చని వ్యక్తులను వేధించేందుకు, రాజకీయాల్లోను, సినిమారంగంలోను ఉన్న మహిళలను, పురుషులను అసభ్యపు మాటలతోను, అభ్యంతరకర క్రియేషన్లతోను వ్యక్తిగతంగా ట్రోల్ చేస్తూ పైశాచికానందం పొందేందుకు సాధనంగా మార్చుకున్నారు. శుష్క వాగ్దానాలతో శూన్య హస్తాలతో ప్రజలను మభ్యపెడుతున్నారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# బంధవిముక్తులను చేసిన సుప్రీం తీర్పు

**పార్టీలు ప్రజల మంచికోసం దేశంకోసం పనిచేసినప్పుడే ప్రజాస్వామ్య విలువలు కాపాడిన పార్టీలుగా గుర్తించబడతాయి. ఇంతవరకూ ఎన్నివేలకోట్లు రాజకీయ పార్టీలకు ఈ స్కీమ్‌వల్ల చేరాయో ఊహకు అందని విషయంగా ప్రస్తుతానికి ఉన్నా అన్నిలెక్కలు తేలి బయటకు వచ్చిననాడు, ప్రభుత్వాలూ, రాజకీయ పార్టీలు విరాళాల రూపంలో డబ్బుదండుకొని ఓట్లు దండుకోటానికి, ఇచ్చి పుచ్చుకోటానికి ఈ ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను ఉపయోగించుకున్న విధానం వల్ల ప్రజాస్వామ్యం విలువలు ఎంతగా దిగజారాయో అవగతమవుతుంది. ఈ స్కీమ్ ప్రవేశపెట్టిన నాటి నుండి 'క్విడ్ ప్రోక్వో' ఏ విధంగా అమలు చేయబడింది. వెలుగులోకి తీసుకొని రాకతప్పదు. అప్పుడే సుప్రీంకోర్టు తీర్పువల్ల ప్రజలకు అంతిమ విజయం దక్కినట్లవుతుంది.**



రావులపాటి సీతారాంరావు

ఎలక్టొరల్ బాండ్స్‌స్కీం–సుప్రీం కోర్టు ధర్మాసనం కొట్టివేయడంతో కొన్ని విషయాలు కొట్టొచ్చినట్లు బయటపడ్డాయి. ఎలక్టొరల్ బాండ్స్ ప్రవేశపెట్టక మునుపు కార్పొరేట్ సంస్థల విరాళాల మీద నియంత్రణ ఉండేది. ప్రభుత్వాన్ని ప్రభావితం చేయకుండా ఉండేందుకు చట్టంలో ఉంచిన నియంత్రణ ఇది. ఈ బాండ్స్ స్కీమ్ వల్ల కార్పొరేట్ సంస్థల లాభాల్లో ఎంతైనా విరాళంగా ఇవ్వొచ్చు. అంతేగాదు నష్టాలలో ఉన్న సంస్థలు కూడా 'డొనేట్' చేయొచ్చు. ఇది కేవలం షెల్ కంపెనీల ప్రోత్సాహం కోసమే అన్న లొసుగును ఎలక్షన్ కమిషన్ వేలెత్తి చూపింది కూడా! ప్రజాస్వామ్యాన్ని పరిహసించే ఈ స్కీమ్'బ్లాక్ మనీ'ని వెలికి తీయడం కోసం అని చెప్పడం కేవలం పైపై మాటగా మారటమే కాకుండా బ్లాక్‌మనీని మరింత ప్రోత్సాహకరంగా రాజకీయ పార్టీలకు అందించే వెసులుబాటు కల్పించిన వైనాన్ని సుప్రీంకోర్టు ఎత్తిచూపింది. విచిత్రకరమైన అంశం ఏమిటంటే ఫైనాన్స్ బిల్లుకు సవరణ ఈ స్కీమ్ కోసం లోక్‌సభ తేవటం! మరే దేశంలోనైనా కరెన్సీగానీ, బాండ్స్‌గానీ ఇష్యూ చేసే అధికారం సెంట్రల్ బ్యాంక్‌లకు మాత్రమే ఉంటుంది. మనదేశంలో ది రిజర్వ్ బ్యాంక్ యాక్ట్ సెక్షన్ 31 ప్రకారం 'ఆర్.బి.ఐ లేక ఆథరైజ్డ్ చేసిన సెంట్రల్ గవర్నమెంటు మాత్రమే డబ్బును బాండ్స్ కలిగిన వారికి ఇవ్వాలి. అయితే గవర్నమెంట్ ఆర్.బి.ఐ యాక్ట్‌ను ఫైనాన్స్ యాక్ట్‌ను ఉపయోగించుకొని సవరించి కొత్తగా ప్రవేశపెట్టిన క్లాజ్ 31(3) ప్రకారం గవర్నమెంట్ ఆథరైజ్ చేసిన ఏ షెడ్యూల్ బ్యాంక్ అయినా ఎలక్టొరల్ బాండ్స్ ఇష్యూ చేయొచ్చు అన్న వెసులుబాటును కలిగించింది. సుప్రీంకోర్టు ఈ సవరణను కూడా కొట్టివేయడం జరిగింది. ఫైనాన్స్ బిల్లులో ఆర్.బి.ఐ యాక్ట్‌ను సవరించడానికి గల కారణం రాజ్యసభలో బిల్లుపాస్ చేయాల్సిన అవసరం లేదు కనుక ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను ప్రవేశపెట్టినప్పుడు అధికారంలో ఉన్నపార్టీకి రాజ్యసభలో మెజార్టీ లేకపోవడంతో ఈ డొంక తిరుగుడు వ్యవహారం అవలంబించడం జరిగింది. అసలు ఫైనాన్స్ బిల్లులో ఇలాంటిది చొప్పించవచ్చా అన్న విషయం విజ్ఞులు కూలంకషంగా చర్చించాల్సిన అగత్యం ఏర్పడింది. అంతేగాదు చాలాచట్టాలు, ఈ బాండ్‌ను ప్రవేశపెట్టడానికి సవరించారు. ఆర్.బి.ఐ యాక్ట్ 1934, రిప్రజెంటేషన్ ఆఫ్ ప్యూపిల్స్ యాక్ట్, 1951, ఇన్‌కంటాక్స్ 1951) కంపెనీ యాక్ట్ 2013 సవరించక తప్పలేదు. సెంట్రల్ ఇన్‌ఫర్‌మేషన్ కమిషన్, రాజకీయ పార్టీలు విరాళాల వ్యవహారంలో పారదర్శకంగా ఉండాలి అన్న రూలింగ్





ఇవ్వడం వల్ల ఈ సవరణలు తప్పనిసరి అయ్యాయి. సి.ఐ.సి రూలింగ్‌ను తప్పించుకోటానికి రాజకీయంగా పారదర్శకతను పక్కకు నెట్టేయక తప్పలేదు. సామాన్య ఓటర్‌కు చట్టాల సవరణలు ఎందుకు చేస్తారో తెలియదు. సవరణలు ఎన్ని నష్టాలు రాజకీయంగా ఓటర్‌కు కలిగిస్తాయో అర్థం కాని పరిస్థితి. నాలుగు సవరణలు ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను ప్రవేశపెట్టడానికి చేయాల్సివచ్చింది. లాభం సామాన్యుడికి కలగలేదు. ధనికులను అత్యంత ధనికులుగా మార్చడానికి ఈ సవరణలు వచ్చాయన్నది సుప్రీంకోర్టు తీర్పువల్ల కొంతలో కొంత జనానికి తెలిసింది. క్విడ్‌ప్రోక్వో'కు అసలు అర్థం అవగతమయింది. ఇవ్వేమీ సాంకేతికతను ప్రతిబింబించే అంశాలు కాకపోగా ప్రజాస్వామ్య మూలాలు కదిలించే అంశాలుగా సుప్రీంకోర్టు తీర్పువల్ల తెలిసినట్లయింది. ప్రభుత్వానికి మెజార్టీ ఉంటే ఏ చట్టమైనా చేయొచ్చు. ఏ చట్టన్నయినా సవరించవచ్చు. అమెరికాలో శాసనాలు చేసే సభ్యులు స్వతంత్రంగా పార్టీ పాలసీ ప్రకారం కాకుండా తమ ఇష్టాన్ని ప్రతిబింబించేవిధంగా చట్టసభలో ఓటు చేయొచ్చని చెప్తారు. మనదేశంలో మాత్రం పార్టీలపరంగానే ఓటు చేయక తప్పదు. దీనివల్ల అధికారంలోని పార్టీ, మెజార్టీ నిలుపుకోగలిగితే ఏ బిల్లునయినా ఇష్టానుసారంగా ప్రవేశపెట్టవచ్చు. చట్టంగా మల్చనూవచ్చు. ఎలక్టొరల్ బాండ్స్‌స్కీమ్ విషయంలో పార్లమెంటులో చర్చలు జరిగిన దాఖలాలులేవు. సుప్రీంకోర్టు ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను కొట్టివేయడం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించటమే. అన్ని సవరణలు (చట్టాలకు చేసినవి)కొట్టేయబడటం ముదావహం! రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 19,14 సమాచార హక్కునూ, అందరూ సమానులే అన్న ఫండమెంటల్ రైట్స్‌ను గుర్తించేవి. ఈ హక్కులను ఎవరూ ఉల్లంఘించకూడదు. సుప్రీంకోర్టు బాండ్స్‌ను ఎక్స్‌ఛేంజ్ చేసే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఎలక్టొరల్ బాండ్స్‌ను ఇష్యూ చేయవద్దని ఆదేశించింది. అంతేకాదు అన్ని వివరాలు ఎస్.బి.ఐ ఎలక్షన్ కమిషన్‌కు మార్చి (2024) 6వ తేదీకల్లా సమర్పించాలి. రెండు వారాల్లో ఎలక్షన్ కమిషన్ తమ వెబ్‌సైట్ ద్వారా ఈ వివరాలు అందరికీ తెలియచేయాలని కూడా నిర్దేశించింది. నిజానికి సుప్రీంకోర్టు ఎలక్షన్ కమిషన్ ప్రజాస్వామ్యాన్ని తమ చర్యల ద్వారా రక్షించినట్లయింది. పార్లమెంట్ పాస్ చేసే చట్టాలపై జ్యుడిషియల్ రివ్యూఎంత అవసరమో చెప్పకనే చెప్పినట్లయింది. నిరంతరం జాగ్రత్తగా ఉంటేనే ప్రజాస్వామ్యం పదికాలాలపాటు మనగలుగుతుంది. ప్రజాస్వామ్యంలో రాజకీయపార్టీల అవసరం ఎంతైనాఉంది. కానీ ఈ పార్టీలు ప్రజల మంచికోసం దేశంకోసం పనిచేసినప్పుడే ప్రజాస్వామ్య విలువలు కాపాడిన పార్టీలుగా గుర్తించబడతాయి. ఇంతవరకూ ఎన్నివేల కోట్లు రాజకీయ పార్టీలకు ఈ స్కీమ్‌వల్ల చేరాయో ఊహకు అందని విషయంగా ప్రస్తుతానికి ఉన్నా అన్ని లెక్కలు తేలి బయటకు వచ్చిన నాడు, ప్రభుత్వాలూ, రాజకీయ పార్టీలు విరాళాల రూపంలో డబ్బు దండుకొని ఓట్లు దండుకోటానికి, ఇచ్చి పుచ్చుకోటానికి ఈ ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను ఉపయోగించుకున్న విధానం వల్ల ప్రజాస్వామ్యం విలువలు ఎంతగా దిగజారాయో అవగతమవుతుంది. ఈ స్కీమ్ ప్రవేశపెట్టిన నాటి నుండి 'క్విడ్ ప్రోక్వో' ఏ విధంగా అమలు చేయబడింది. వెలుగులోకి తీసుకొని రాకతప్పదు. అప్పుడే సుప్రీంకోర్టు తీర్పు వల్ల ప్రజలకు అంతిమ విజయం దక్కినట్లవుతుంది. ●

# రాజకీయ ప్రయోజనమా! బిసిల సంక్షేమమా?

చిలగాని జనార్ధన్

బిసి గణనకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అన్ని పార్టీలు మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. ఇక్కడి వరకు బాగానే ఉన్నా సుమారు 60 శాతం జనాభా ఉన్న బిసిలకు జనాభా గణన ఆధారంగా ఏ మేరకు మేలు చేస్తారనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. గణన పూర్తి కాలపరిమితి లేదు. ఇది పూర్తయి నివేదిక ప్రభుత్వానికి అందే వరకు సంవత్సరాలు పట్టే అవకాశాలున్నాయి. అప్పటి వరకు అణగారిన వర్గాలకు ఏ మేరకు లబ్ధి చేకూర్చుతారనేది ప్రశ్నార్థకం. బిసి సంక్షేమ శాఖ, కార్పొరేషన్ ద్వారా చేపట్టే సంక్షేమాలపై స్పష్టత లేదు. ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల సమయంలో అన్ని పార్టీలు బిసిల జపం చేస్తున్నారు. బిసిల సంక్షేమం, గణనపై దేశవ్యాప్త చర్చ జరుగుతోంది. బీహార్ ప్రభుత్వం బిసి గణన కూడా చేపట్టింది. కేంద్రంలోని బిజెపి సర్కార్ ఈ అంశానికి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. కాంగ్రెస్ అగ్రనేత బిసి కులగణనను ప్రధానాస్త్రంగా ప్రచారం చేస్తున్నారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బిసిల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సర్వే చేయడం వరకు బాగానే ఉన్నా, తద్వారా చేపట్టబోయే సంక్షేమాలు, ఆర్థిక సంక్షేమ అభివృద్ధికి ఏమేరకు చర్యలు తీసుకుంటారనే దానిపై చర్చ జరగాల్సి ఉంది. దేశవ్యాప్తంగా ఆర్థిక అసమానతలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. దీని పరియావసానం ప్రజల జీవన స్థితిగతులు, ప్రమాణాలపై పడుతోంది. దేశంలో ఆర్థిక, సామాజిక అంశాలను పరిగణనలోకి తీసుకుని వాటి ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు రూపొందించి అమలు చేయాల్సి ఉంది. కాని దురదృష్టవశాత్తు ప్రభుత్వాలు, పార్టీలు, ఓట్లు, సీట్ల కోసం ఎత్తులు పై ఎత్తులు వేయడం, ప్రజలను ప్రలోభ పెట్టే అంశాలపై ప్రాధాన్యతిస్తున్నాయి. ఇవి పార్టీలను అధికారంలోకి తీసుకురావచ్చు. కాని దీర్ఘకాలిక ప్రయోజనాలను ఎప్పుడూ నెరవేర్చలేవనేది సత్యం. భారతదేశంలో ప్రధాన జనాభా పెరుగుదల, ఆకలి సమస్య సవాల్‌గా మారింది. ఎప్పుడో 2011లో చేసిన జనాభా లెక్కలనే ఇప్పటికీ అనేక శాఖలు పరిగణనలోకి తీసుకుంటున్నాయి. 2023 ఏప్రిల్‌లో భారతదేశం చైనాను అధిగమించి 142 కోట్లతో ప్రపంచంలోనే జనాభా అత్యధికంగా కలిగిన దేశంగా అవతరించినట్లు ఐక్యరాజ్యసమితి ప్రకటించినప్పటికీ కచ్చితమైన లెక్కలేవీ లేవు. చైనా కంటే రెండు కోట్లు అధిక జనాభా ఉన్నట్లు అంచనా వేసినప్పటికీ అది కేవలం ఊహాజనితమే తప్ప గణన ద్వారా తేల్చలేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత జనాభా గణన చేస్తామని 2023 సెప్టెంబర్‌లో హోంమంత్రి ప్రకటించినప్పటికీ 2024 ఫిబ్రవరి ఒకటవ తేదీన ప్రవేశపెట్టిన బడ్జెట్లో జనాభా లెక్కల కోసం పరిమిత కేటాయింపులే చేసింది. కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్నికల సంవత్సరంలో జనగణన అసాధ్యమన్న రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా





అధికారిక ప్రకటన కూడా జనాభా లెక్కలు వాయిదా పడే ప్రమాదాన్ని తెలియచేస్తుంది. సంక్లిష్ట పరిస్థితులలో అమెరికా, రష్యా, యూకే, చైనా, బ్రెజిల్, బంగ్లాదేశ్ వంటి అనేక దేశాలు జనాభా లెక్కలను పూర్తిచేసి తమ ప్రాధాన్యతలను తెలిపినా, భారతదేశంలో ఆవైపుగా ప్రభుత్వం ఆలోచించకపోవడం సామాన్య అట్టడుగు పేద వర్గాల ప్రయోజనాలను తుంగలో తొక్కడమే అవుతుంది. దేశ సమగ్రాభివృద్ధి, సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్, పేదరికం, విద్య, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి, తదితర ప్రధాన అంశాలను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోవడం లేదనేది స్పష్టమవుతోంది. 2023 గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టం చేస్తుంది. ఆకలి సూచిలో ప్రపంచంలోని 125 దేశాల్లో మన ఇండియా 111వ స్థానంలో నిలువడం ఇందుకు నిదర్శనం. ఐదేళ్లలోపు పిల్లల్లో పౌష్టికాహార లోపం మరణాలు, ఎదుగుదల లోపాలను ఈ సర్వే స్పష్టం చేస్తుంది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక దేశాల కంటే మనదేశంలో అధ్వాన్నంగా ఉందనేది దీనివల్ల స్పష్టం అవుతుంది. ఈ నివేదిక వచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో సీరియస్‌నెస్ లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల బడ్జెట్ సమావేశాల్లో జనాభా వృద్ధి వేగం, జనన మరణాల రేటు, వలసల పరిస్థితి. ఆదాయ స్థితిగతులు మదింపు చేసి ఎదురై సవాళ్లను అధిగమించడానికి తగిన సూచనలు చేయడానికి ఉన్నతాధికార సంఘాన్ని నియమిస్తామని ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ప్రకటన చేసినా, ఆ దిశగా చర్యలు తీసుకునే అవకాశాలు కనబడడం లేదు. పదేళ్లకోసారి చేపట్టాల్సిన జనాభా గణన చేపట్టకపోవడం అందులోనూ ఆర్థిక, సామాజిక అసమానతల తొలగింపునకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల దేశంలో అనేక అనర్థాలు జరుగుతున్నాయి. 2011 నాటి లెక్కల ప్రకారమే సుమారు 10 కోట్ల మందికి రేషన్ కార్డులు లేవనేది విశ్లేషకులు చెబుతున్నారు. ఈ పదమూడేళ్ల కాలంలో 30 కోట్లకు పైగా సబ్సిడీ బియ్యం లాంటివి పొందే కార్డులు లేకపోవడం వల్ల పేదలు ఆకలితో అల్లాడుతున్నట్లు దీని ద్వారా స్పష్టమవుతుంది. దీనిపై ప్రధాన మంత్రి నీతి ఆయోగ్‌లో పలు అంశాలు ప్రస్తావించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. దేశవ్యాప్తంగా గత తొమ్మిదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుండి విముక్తి చేసినట్లు చేసిన ప్రకటనను అనేక సంస్థలు అధ్యయనాలు మేధావులు తప్పుపడుతున్నారు. ఈ విషయాన్ని వెల్లడించిన ప్రధాన మంత్రి ప్రస్తుత జనాభా అందులో పేదరికంలో ఉన్నవారు, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఎక్కడా ప్రస్తావించకపోవడం గమనార్హం. జిఎస్టీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఆదాయం భారీగా పెరిగింది. అప్పులు సైతం ఈ పదేళ్లలో మూడింతలు పెరిగాయి. ఈ నేపథ్యంలో పేదరికం తగ్గాల్సి ఉండగా భారీగా పెరగడం, ఆకలి చావులు పెరగడంపై అటు ప్రభుత్వాలు, ఇటు మేధావి వర్గం దృష్టిపెట్టి నివారణ కృషి చేయాలి. ఈ అంశాలపై మీడియా కూడా ఎక్కువగా ఫోకస్ పెడితే కొంత వరకైనా ఉపయోగకరంగా ఉంటుంది. ●

# రష్యాలో ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

రష్యా, చైనా మొదలైన కమ్యూనిస్టు దేశాలలో ఏమి జరుగుతుందో బయట ప్రపంచానికి అక్కడ సమాచారం తెలియదు. ఆ ఇనుప తెరలను చీల్చుకొని నిజాలు వెలుగు చూడవు. వారు తమంతట తాము ప్రెస్‌మీట్ పెట్టి వారికి సంబంధించిన సమాచారం అందిస్తే తప్ప అక్కడి చిదంబర రహస్యం ఎవరికీ తెలిసే అవకాశం లేదు. స్టాలిన్, మావో కాలం నుండి ఇప్పటివరకు చైనాలో, రష్యాలో ఎలాంటి పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయో ఇప్పటివరకు నరమానవుడికి స్పష్టంగా తెలియదు. గోప్యత ఆదేశాల నైజం. అయితే ఈ సమాచారం ప్రపంచానికి ఎలా తెలుస్తుంది అంటే ఇప్పటికీ పాశ్చాత్యదేశాల నుండి అని చెప్పకతప్పదు. ముఖ్యంగా అమెరికా వార్తా సంస్థలు తమకు ఉన్న శాటిలైట్ శాస్త్ర సాంకేతిక వ్యవస్థ సహాయంతో సమాచారం సేకరించి ఈ వార్తలను ప్రపంచానికి తనదైన రీతిలో వండి వడ్డిస్తాయి. ఈ వార్తలలో నిజాయితీ ఎంతో ఎవరూ నిర్ణయించలేదు. ఇప్పుడు రష్యాలో అలెక్సీ నవాల్నీ మరణవార్త సంచలనం సృష్టిస్తున్నది. ఇటీవల కాలంలో రష్యాలో రాజకీయ ప్రత్యర్థులు అనుమానాస్పద పరిస్థితిలో మరణిస్తున్నారు. నిజానికి ఇదేమీ కొత్తవార్త కాదు. గతంలో అనేక మంది రష్యా ప్రభుత్వాన్ని వ్యతిరేకించి వారు అంతు తెలియని మరణాల పాలయ్యారు. ఇప్పుడు తాజాగా అలెక్సీ నవాల్నీ ఆకస్మిక మరణం ఆ కోవలోకే చేరింది. అలెక్నీ నవాల్నీ యథాప్రకారం ఉదయం వాకింగ్‌కు వెళ్లినప్పుడు అక్కడ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడని ఆయన తిరిగి లేవలేదని రష్యా జైలు అధికారులు అంటున్నారు. గత మూడేళ్లుగా ఆయన రష్యాలో ఐకే–త్రీ లేదా 'పోలార్ వల్ఫ్'అనే జైలులో రాజకీయ ఖైదీగా శిక్ష అనుభవిస్తున్నారు. అంతేకాకుండా గత మూడు వందల రోజులుగా ఆయన సాలిటరీ సెల్‌లో ఏకాంత నిర్బంధంలో ఉన్నారు. అతనిని బయట వ్యక్తులు ఎవరూ కలుసుకోలేరు. దుర్భర ఒంటరితనం ఆవరించి ఉంటుంది. తన బాధలు, భావాలు పంచుకోవడానికి పరిసరాలలో ఎవరూ ఉండరు. ఒంటరి తనం భయంకరమైన నిశబ్ధం అక్కడ తాండవం ఆడుతూ ఉంటుంది. అలాంటి పరిసరాలలో ఎవరో ఒక్కరో ఇద్దరో మానసిక స్థైర్యం కలవారు తప్ప ఇతరులకు ఆనరకం అనుభవించడం సాధ్యం కాదు. తనలో తాను మాట్లాడుకుంటూ పిచ్చివాడు కావల్సిందే. అయితే మరణానికి ఒక రోజు ముందు అలెక్సీ నవాల్నీ ఆయన ఒక కోర్టు వీడియోలో సంపూర్ణ ఆరోగ్యంతో ఉత్సాహంగా కనిపించడాని విషయం బయటకు పొక్కింది. ఈ నేపథ్యంలో అలెక్సీ నవాల్నీ హఠాన్మరణం వార్త



సంచలనం సృష్టించింది. దానితోపాటు అనేక అనుమానాలకు ఆస్కారం కలిగింది. ఆయన తలపై, చాతిపై బలమైన గాయాలు ఉన్నట్టు ధృవీకృతం కాని అనాధికార వార్త ఒకటి బయటకొచ్చింది. అది ఎంతవరకు నిజమో తెలియదు. ఆకస్మికంగా ఆరోగ్యం దిగజారిందా? లేక హఠాత్తుగా గుండె పోటు వచ్చిందా? లేక మరి ఏదైనా ఇతర సంఘటనలు కారణమా? ఆయన ప్రాణాలు ఎలాపోయాయో ఇప్పటికిప్పుడు నిజానిజాలు వెలువడకపోవచ్చు. తనను చంపాలని రష్యా ప్రభుత్వం చూస్తున్నట్టు అలెక్సీ నవాల్నీ మొదటి నుంచి చెబుతూనే ఉన్న వార్త ప్రచారంలో ఉంది. రష్యాలో జరుగుతున్న ప్రజా అణచివేతను ప్రతిఘటించినందుకు నవాల్నీ తన ప్రాణాలతో మూల్యం చెల్లించారని పాశ్చాత్య దేశాలు కోడై కూస్తున్నాయి. గత దశాబ్దకాలంగా నవాల్నీ రష్యా ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని ఎండగడుతూనే ఉన్నాడు. నవాల్నీ ఆకస్మిక అనుమానాస్పద మరణాలపై 'క్రెమ్లిన్' మౌనం వహించింది. దాని మౌనాన్ని చూస్తుంటే ఇందులో తనకు ఎలాంటి సంబంధాలు లేవని ప్రకటించి, చేతులు దులిపేసుకునే తంతు కనపడుతుంది. అలెక్సీ నవాల్నీ రష్యా రాజకీయాల్లోకి కొత్తగా రంగప్రవేశం చేసినప్పుడు ఆయనకు ఎంతో అద్భుతమైన రాజకీయ భవిష్యత్తు ఉంటుందని అందరూ భావించారు. ఆయన ఏదో ఒకరోజున రష్యాతో ప్రజాస్వామిక పునరుద్ధరణ చేస్తాడని ఆశించారు. అలెక్సీ నవాల్నీ దక్షిణాఫ్రికా మాజీఅధ్యక్షుడు నెల్సన్ మండేలా తరహాలో రష్యాలో మహానాయకుడు అవుతాడనిఅంతా అనుకున్నారు. అయితే 2008 నుండి ఆయన రష్యాలో రాజకీయ విషయాలకన్నా పుతిన్ అవినీతి అంతానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తుంది. పుతిన్ ప్రభుత్వ కార్పొరేషన్ల నుంచి కోట్లు కొల్లగొట్టే అధికారుల అవినీతిని ఆయన బహిర్గతం చేశాడు. 'పార్టీ ఆఫ్ గ్రూప్ అండ్ థీవ్స్' అంటే మోసగాళ్లతో కూడిన దొంగల పార్టీ అని ఆయన పుతిన్ ప్రభుత్వాన్ని సూటిగా, ఘాటుగా దుయ్యబట్టేవారు. అది ఇప్పుడు హంతకుల పార్టీగా కూడా పరిణామం చెందింది. అని అక్కడి జనం చెప్పుకుంటున్నారు. ఇప్పుడు రష్యాలో అధ్యక్ష ఎన్నికలు మరో నెల రోజుల్లో జరగనున్నాయి. ఈ తరుణంలో నవాల్నీ చనిపోవడం ఈ ఎన్నికల్లో పుతిన్ గెలిచి మరోఆరేళ్లపాటు రష్యాపై తన పట్టును నిలుపుకోవాలని పుతిన్ భావిస్తున్నారు. అధికారం ఒక వ్యక్తి చేతుల్లో కేంద్రీకృతమై ఉండడాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని, దానిని భగ్నం చేయాలని నవాల్నీ తరచూ ఉంటూ ఉండేవారు. రష్యాలో పుతిన్ నియంతృత్వాన్ని అడ్డుకోవాలి అంటే పార్లమెంటరీ రిపబ్లిక్ ఏర్పాటు ఒక్కటే శరణ్యమని ఆయన చెప్పేవారు. ప్రజల మాటే అంతిమం కావాలని వాదించిన నవాల్నీ అనుమానాస్పద స్థితిలో ఇలా మరణించటం ప్రజాస్వామ్యానికి అంత మంచిది కాదు. రష్యాకు ఆయన గొప్ప విషాదాన్ని మిగిల్చిపోయాడు. ఆయనను ఆకస్మిక మరణం రష్యా ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమానికి తీవ్ర విఘాతమేనని చెప్పాలి. ●

# నవాజ్, బెనజిర్ పార్టీ ఫిఫ్టీఫిఫ్టీ!



- పాక్‌లో అధికారం చెరిసగం పంచుకోవాలని ఆ రెండు పార్టీలు నిర్ణయం
- రాజకీయ అనిశ్చితికి తెర!

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 21:** తీవ్ర రాజకీయ, ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్‌లో సార్వత్రిక ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడి రెండు వారాలు గడచినా కొత్త ప్రభుత్వ ఏర్పాటు కాలేదు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్(పిఎంఎల్-ఎన్), బెనజిర్‌కు చెందిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి)లు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అంగీకరించాయి. పిఎంఎల్-ఎన్ అధ్యక్షుడు షెహబాజ్ షరీఫ్ మళ్లీ ప్రధాని పదవిని చేపట్టనున్నట్లు పిపిపి అధ్యక్షుడు బిలావల్ భుట్టో ప్రకటించారు. మంగళవారం అర్ధరాత్రి షరీఫ్, బిలావల్ భుట్టోలు అత్యవసరంగా సమావేశమై సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుపై చర్చలు జరిపారు. ఒప్పందం ప్రకారం ప్రధానిగా షెహబాజ్ షరీఫ్, బిలావల్ భుట్టో తండ్రి ఆసిఫ్ జర్దారీ పాక్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాలని నిర్ణయించారు. దేశంలో ఉన్న అంతర్గత సమస్యలను కలిసికట్టుగా ఎదుర్కొంటామని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమకు తగిన సంఖ్యాబలం ఉందని బిలావల్ ప్రకటించారు. దీంతో రెండు వారాలుగా కొనసాగుతున్న ప్రతిష్టంభనకు త్వరలో తెరపడనుంది. ఫిబ్రవరి 29లోగా కొత్త ప్రభుత్వం ఏర్పాటై పార్లమెంట్ సమావేశం కావాల్సి ఉందని ఆపద్ధర్మ ప్రభుత్వంలోని సమాచార మంత్రి ముర్తాజా సొలంజి తెలిపారు. ఫిబ్రవరి 8న జరిగిన పాకిస్థాన్ ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులు అత్యధికంగా 101 స్థానాల్లో విజయం సాధించారు. మొత్తం 265 స్థానాలున్న పాక్ జాతీయ అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు సాధారణ మెజార్టీ 133. దీంతో 75 సీట్లు సాధించిన పిఎంఎల్-ఎన్, 54 స్థానాల్లో నెగ్గిన పిపిపిలు, 17 సీట్లు గెలిచిన ఎంక్యూఎం-పి సహా చిన్న చితకా పార్టీలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. ఇరు పార్టీల మధ్య పలుసార్లు చర్చలు ఫలించడంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పిఎంఎల్ఎన్, పిపిపి ప్రకటించాయి. కాగా ఈ పరిణామాలపై ఇమ్రాన్ ఖాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఇ-ఇన్సాఫ్ మద్దతుదారులు ఎలా స్పందిస్తారనేది ఉత్కంఠగా మారింది. ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలపై ఇప్పటికే పిటిఐ మద్దతుదారులు పెద్దఎత్తున నిరసనలకు దిగారు. అవినీతి సహా పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ప్రస్తుతం జైల్లో ఉన్నారు. ఆయన్ను ఎన్నికల్లో పోటీ చేయకుండా పాక్ ఎన్నికల కమిషన్ నిషేధించింది. అలాగే ఆయన పార్టీ పిటిఐ గుర్తు అయిన బ్యాట్‌ను కూడా రద్దు చేయడంతో స్వతంత్రులుగా పోటీచేయాల్సి వచ్చింది. పాక్‌లో ఏర్పడే కొత్త ప్రభుత్వానికి కఠినసవాళ్లు స్వాగతం పలుకుతున్నాయి. ఆసియాలో అత్యంత వేగవంతమైన ద్రవ్యోల్బణంతో కొట్టుమిట్టాడుతున్న ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టాలి. అంతర్జాతీయ ద్రవ్య నిధితో కొత్త రుణం కోసం చర్చలు జరపాలి. షరీఫ్ ప్రధాని అయితే తన మొదటి ప్రాధాన్యతలలో ఇది ఒకటని చెప్పారు. కాగా దేశంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటులో ప్రతిష్టంభన ఏర్పడుతుందని తాను ముందుగానే భావించినట్లు బిలావల్ భుట్టో చెప్పారు. దేశాన్ని ఏ ఒక్క పార్టీ కూడా నడపలేదని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నదే ప్రజల సందేశమని ఆయన వ్యాఖ్యానించారు.



బుధవారం రాష్ట్రపతి భవన్‌వద్ద గ్రీస్ ప్రధానికిరియాకోస్ మిట్సోటకిస్ దంపతులకు స్వాగతం పలుకుతున్న ప్రధిని మోడీ

## ప్రధాని మోడీ ప్రపంచానికి నిజమైన స్నేహితుడు

### గ్రీస్ ప్రధాని కిరియాకోస్ మిట్సోటకిస్

### ఉభయ దేశాలమధ్య పలు ద్వైపాక్షిక ఒప్పందాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ప్రధాని మోడీ దూరదృష్టి కల్గిన నాయకుడని, ప్రంచానికి నిజమైన స్నేహితుడని గ్రీస్ ప్రధాని కిరియాకోస్ మిట్సోటకిస్ కొనియాడారు. భారత ప్రధాని మోడీపై ఆయన బుధవారం ప్రశంసలు కురిపించారు. ప్రధాని మోడీ నాయకత్వాన్ని కీర్తించారు. భారత గ్రీస్ సంబంధాలు ద్వైపాక్షిక సంబంధాలకు అతీతమైనవని అభిప్రాయపడ్డారు. బుధవారం గ్రీస్ ప్రధాని కిరియాకోస్ మిట్సోటకిస్ భారత్ పర్యటనకు విచ్చేశారు. ఆయన అధికారుల బృందంతో కలిసి భారత పర్యటనలో పాల్గొంటున్నారు. రాష్ట్రపతి భవన్‌లో గౌరవ వందనం స్వీకరించారు. 15 ఏళ్ల తర్వాత తొలి సారిగా గ్రీస్ ప్రధాని భారత్‌లో పర్యటించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కిరియాకోస్ మిట్సోటకిస్‌తోపాటు ఆయన సతీమణి మరియా ఇవా విర్జీనియా ఈ పర్యటనలో ఉన్నారు. వారికి రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రీస్ ప్రధాని మాట్లాడుతూ కొన్ని నెలల క్రితం భారత ప్రధాని మోడీ గ్రీస్ పర్యటనకు వచ్చారని చెప్పారు. ఇందుకు ప్రతిఫలంగా తాను వచ్చానని, ఇది ఎంతో సంతోషకరమైన విషయమని అభిప్రాయపడ్డారు. ఈ అధికారిక పర్యటనలో గ్రీస్, భారత్‌కు మధ్య పలు వ్యూహాత్మక భాగస్వామ్యాలు ఉంటాయన్నారు. భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం గ్రీస్‌కు చాలా ముఖ్యమైందన్నారు. ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చల కోసం తాను ఎదురు చూస్తున్నానని తెలిపారు. ఈ రెండు దేశాలకు ఈ విషయంలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉందన్నారు. రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయడం, ఆర్థిక సంబంధాలను పెంపొందించుకునే చర్యలు ఉంటాయని చెప్పారు. రాజకీయ సంప్రదింపులు, వ్యూహాత్మక భాగస్వామ్యం, పలు విస్త్రత శ్రేణిలో చర్చలకు అవకాశాలున్నాయన్నారు. మంగళవారంఅర్ధరాత్రి ఆయన దేశ రాజధాని ఢిల్లీకి చేరుకు న్నారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ గ్రీస్ ప్రధానికి స్వాగతం పలికారు. ఆయనతోపాటు భారత విదేశాగం సహాయ మంత్రి మీనాకాశి లేఖి కూడా ఉన్నారు. కాగా భారత ప్రధాని మోడీ 2023 ఆగష్టు 25న ఏథెన్స్‌ను సందర్శించారు.



### కాంగ్రెస్ ఖాతా నుంచి రూ.65 కోట్ల బకాయిల రికవరీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** కాంగ్రెస్ ఖాతా నుంచి ఆదాయ పన్ను శాఖ రూ.65 కోట్ల బకాయిలను రికవరీ చేసింది. ఆదాయపన్ను శాఖకు కాంగ్రెస్ రూ.115 కోట్ల పన్ను బకాయిలు చెల్లించాల్సి ఉండగా ఐటి శాఖ రూ.65 కోట్లు రికవరీ చేసింది. కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ ఖాతా నుంచి ఈ నిధులను ఐటి శాఖ రికవరీ చేసింది. రూ.65 కోట్ల రికవరీని సవాల్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇన్‌కంటాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించి రికవరీకి వ్యతిరేకంగా ఫిర్యాదు చేసింది. బెంచ్ ముందుకు విచారణ ఫలితం కోసం వేచిచూడకుండానే బ్యాంకుల వద్ద కాంగ్రెస్ ఖాతాల్లో ఉన్న డబ్బుల్లో కొంత ఐటి శాఖ బకాయిల కింద రికవరీ చేసిందని ఫిర్యాదులో పేర్కొంది. కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన స్టే దరఖాస్తు వ్యవహారం తేలేవరకు ఆదాయ పన్ను శాఖ చర్యలను నిలువరించాలని కోరింది. ఈ వ్యవహారంపై తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు యధాతధస్థితి కొనసాగుతుందని ట్రిబ్యునల్ ఆదేశించింది.

### భారత్ -చైనా మధ్య కార్ప్స్ కమాండర్ స్థాయి చర్చలు..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** వాస్తవధీన రేఖ వెంట సహా సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సుస్థిరతను కొనసాగించేందుకు భారత్,చైనా అంగీకరించాయి. ఈ వారంలో జరిగిన అత్యుత్తమ స్థాయి సైనిక చర్చల్లో ఇరుదేశాల మధ్య అంగీకారం కుదిరింది.అయితే, మూడేన్నరేళ్లుగా కొనసాగుతున్న వివాద పరిష్కారంపై స్పష్టమైన ముగింపును కనుగొనలేకపోయారు. భారత్-చైనా మధ్య21వ కార్ప్స్ కమాండర్‌స్థాయి చర్చలు ఈ నెల 13న చుషల్-మోల్డో బోర్డర్‌లో మీటింగ్ పాయింట్‌లో జరిగినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది.సరిహద్దు ప్రాంతాల నుంచి ఇరుదేశాల సైన్యాలను ఉపసంహరించుకోవడంపై గతపర్యటనల్లో జరిగిచర్చలు భారత్-చైనా మధ్య సరిహద్దు శాంతికి ముఖ్యమైన ప్రాతిపదిక అని మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. చర్చల సందర్భంగా ఇరు దేశాలు తమ అభిప్రాయలను పరస్పరం స్నేహపూర్వకంగా ముందుంచాయని తెలిపింది.మధ్యంతర కాలంలో సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సుస్థిరతను కాపాడేందుకు ఇరు పక్షాలు కట్టుబడి ఉన్నాయని మంత్రిత్వశాఖ పేర్కొంది.

### దేశంలో కరోనా తాజాకేసులు-161

#### మరో ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 161 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఇద్దరు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,28,429కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,94,075 మంది కోలుకోగా 879 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,475కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,75,831కి చేరగా, 80,27,006మంది వరకు కోలుకున్నారు.

## యుద్ధం ఆగినా.. 8వేల మరణాలు!



**గాజా,ఫిబ్రవరి 21:** వేల సంఖ్యలో గాజా ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటోంది. ఒకవైపు యుద్ధం చేస్తోన్న గాయాలు.. మరోవైపు వ్యాధుల విజృంభణతో మృతుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంతో గాజాలో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. సామన్యుల బతుకు ఛిద్రమవుతోంది. ఇప్పటి కిప్పుడు యుద్ధం ఆపినా .. రానున్న ఆరు నెల్లల్లో సుమారు 8 వేల మంది మృతిచెందే అవకాశం ఉంది. ఈ మేరకు అమెరికా, లండన్‌లకు చెందిన నిపుణులు రూపొందించిన నివేదిక పేర్కొంది.లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్, జాన్స్ హాప్కిన్స్ సెంటర్ ఫర్ హ్యుమేనిటేరియన్ హెల్త్‌కు చెందిన నిపుణుల ఈ గణాంకాలు వెల్లడించారు.ఈ యుద్ధం కారణంగా 2.3 మిలియన్ల గాజాజనాభాలో 85శాతం మంది తాముంటున్న ఇళ్లను వదిలేసి వెళ్లిపోవాల్సి వచ్చింది. ఆసుపత్రులు ధ్వంసమయ్యాయి. కిక్కిరిసిన షెల్టర్లలో ప్రజలను పోషకాహార లోపం వెంటాడుతోంది. అతిసారం కేసులు పెరుగుతున్నాయి.

ఈ సమయంలో వైద్యవ్యవస్థ పటిష్ఠంగా ఉండటంతో ఇజ్రాయెల్‌లో ఇలాంటి పరిస్థితులు ఉండవని పేర్కొన్నారు.రెండు వర్గాల మధ్యఘర్షణ ఉధృతమైతే గాయాలు మరిన్ని మరణాలకు దారితీస్తాయని ఆ నివేదిక వెల్లడించింది. ఆగస్టునాటికి 85,570 మంది మృతిచెందచ్చని, వారిలో తీవ్ర గాయాలవల్లే 68,650మంది ప్రాణాలు కోల్పోతారని తెలిపింది. కాల్పుల విరమణ ప్రకటించిన నప్పటికి 11 వేల మంది ప్రాణాలు పోతాయని అంచనావేసింది గత ఏడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రదాడి జరిపింది.అందు ప్రతిగా గాజాలో ఇజ్రాయెల్ చేస్తున్నభీకర దాడుల్లో 29వేలమందికి పైగా ఆసువులు బాసారని స్థానిక ఆరోగ్య విభాగం వెల్లడించింది.

## పుణేలో రూ. 2,200 కోట్ల మాదకద్రవ్యాలు పట్టివేత

### ఐదుగురు నిందితుల అరెస్టు



**పుణే ఫిబ్రవరి 21:** మహారాష్ట్ర, ఢిల్లీలో భారీ ఎత్తున మ్యావ్ మ్యావ్ (మెఫెడ్రిన్) అనే మాదక ద్రవ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. పుణె నగరం నుంచి 75 కిలోమీటర్ల దూరంలోని షోలాపూర్ వద్ద కుర్‌కుంభ సమీపంలోని ఓ ఫార్మాస్యూటికల్ ప్లాంట్‌లో 700 కేజీల డ్రగ్‌ను సీజ్ చేశారు. మరోవైపు ఢిల్లీలోని హౌజా ఖాస్ ఏరియాలో దాడులు నిర్వహించి 400 కేజీలను పట్టుకొన్నారు. ఈ మొత్తం మార్కెట్ విలువ ఏకంగా రూ.2,200 కోట్లుగా అంచనా వేశారు. ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ ఘటనపై అదనపు పోలీస్ కమిషనర్ శైలేష్ బాల్కవాడే మాట్లాడుతూ, 'మేము ఆ ఫార్మా ప్లాంట్ ఓనర్‌ను అరెస్టు చేశాం. భీంబీ అలియస్ అనిల్ పరశురాం, కెమికల్ ఇంజినీర్ యువరాజ్ బబన్ భుజ్‌భాయ్‌నవ దీంతో సంబంధం ఉంది' అని పేర్కొన్నారు. తమ బృందం ఢిల్లీ వెళ్లి స్థానిక పోలీసుల సాయంతో అక్కడ దాడులు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ రాకెట్‌లో కొందరు విదేశీయులు, విదేశాల్లోని భారతీయుల హస్తం కూడా ఉన్నట్లు తాము గుర్తించామని పోలీసు కమీషనర్ చెప్పారు. డ్రగ్స్‌ను ప్యాక్ చేయడానికి నిందితులు ఉప్పు గోదాములను వినియోగించినట్లు పేర్కొన్నారు. ఫార్మా కంపెనీ యజమాని, ఈ డ్రగ్ మాఫియా మాస్టర్‌మైండ్ మధ్య సంబంధాలు ఎలా మొదలయ్యాయో గుర్తించేందుకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మెఫెడ్రిన్ తయారీ, విక్రయంపై పూర్తిస్థాయిలో నిషేధం ఉంది. దీనిని ఉల్లంఘిస్తే ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసులు నమోదు చేయవచ్చు. ప్రస్తుతం స్వాధీనం చేసుకొన్న మాదక ద్రవ్యాన్ని కుర్‌కుంభ నుంచి ఢిల్లీలోని స్టోరేజీ పాయింట్లకు తరలించి భద్రపరుస్తున్నారు. తాజా దాడుల్లో వీటి సరఫరా దారులను కూడా అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.3.58 కోట్లు విలువైన మెఫెడ్రిన్‌ను స్వాధీనం చేసుకొన్నారు. గతేడాది ముంబైలో ఒక కర్మాగారంపై దాడి చేసి రూ.1400 కోట్లు విలువైన మాదక ద్రవ్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు.

## నేడు భూమిపై కూలనున్న ఐరోపా ఉపగ్రహం

**బ్రసెల్స్,ఫిబ్రవరి 21:** ఐరోపాకు చెందిన భారీఉపగ్రహం నేడు భూ వాతావరణంలోకి ప్రవేశించనుంది.యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ఓ ఉపగ్రహం నేడు భూమిపై కూలిపోనుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. దాదాపు రెండు టన్నుల బరువున్న ఈ ఆర్ఎస్-2 కక్ష్య నుంచి జారిపోయి భూ వాతావరణానికి సమీపంలో చేరింది. దీనిని 1995లో భూమిని పరిశీలించేందుకు ప్రయోగించారు. 2011లో దీని కాలపరిమితి తీరింది. ఇది నేడు వాతావరణంలోకి ప్రవేశించనుంది. వేగం కారణంగా తలెత్తె ఘర్షణలకు మార్గ మధ్యలోనే చాలా వరకు కాలిపోయిన కొన్ని విడిభాగాలు భూమిపై పడే అవకాశముందని అంచనా వేశారు. నివాస ప్రదేశాలపై ఇవి పడే అవకాశాలు తక్కువ ఉన్నట్లు చెబుతున్నారు. చాలా వరకు శకలాలు సముద్రంలోనే పడతాయి. అంచనా వేస్తున్నారు.'భూ వాతావరణంలోకి చేరే ఈ ఉపగ్రహంలో ఎటువంటి రేడియోధార్మిక, విషపూరిత పదార్థాలు లేవు' అని ఐరోపా స్పేస్ ఏజెన్సీకి చెందిన ఎర్త్ అబ్జర్వేషన్ గ్రౌండ్ సెగ్మెంట్ డిపార్ట్‌మెంట్ పేర్కొంది. 1990లో ప్రయోగించిన రెండు అత్యంత కీలకమైన ఉపగ్రహాల్లో ఇది కూడా ఒకటి. వీటిని ఐరోపా భూ పరిశీలనలో గ్రౌండ్ ఫాదర్స్‌గా అభివర్ణిస్తున్నారు.

ఇఆర్ఎస్-2 ఓజోన్‌పొర పని తీరును అంచనా వేసేందుకు కూడా వినియోగించారు. తొలుత దీనిని 780 కిలోమీటర్ల ఎత్తుకు చేర్చగా 2011లో తుది ఇంధనం మండించే నాటికి ఇది 570కిలో మీటర్ల ఎత్తుకు చేరింది. మరో 15 ఏళ్ల తర్వాత భూమిపై పడుతుందని అప్పట్లోనే అంచనా వేశారు. అంతర్గత ప్యానల్స్,లోహపు విడిభాగాలు, ఇంధన, ప్రెజర్ టాంకులు వంటివి భూమిపై పడే అవకాశాలున్నాయి.

## సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఫాలీ నారిమన్ కన్నుమూత



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** ప్రముఖ న్యాయ నిపుణుడు, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఫాలీ నారిమన్ (95) కన్నుమూశారు. బుధవారం ఉదయం ఢిల్లీలోని ఆయన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. బాంబే హైకోర్టులో న్యాయవాదిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించిన నారిమన్, సుప్రీంకోర్టు న్యాయవాదిగా నియమితులు కావడంతో ఢిల్లీ వెళ్లారు. 1972లో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను అడిషనల్ సొలిసిటర్ జనరల్‌గా నియమించింది. 1975లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ప్రకటించడాన్ని నిరసిస్తూ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన కుమారుల్లో ఒకరైన జస్టిస్ రోహింటన్ నారీమన్ సుప్రీంకోర్టు న్యాయ మూర్తిగా పని చేశారు. 2011 నుంచి 2013 వరకు ఆయన కూడా సొలిసిటర్ జనరల్‌గా విధులు నిర్వర్తించారు. 1991 నుంచి 2010 వరకు బార్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు ఫాలీ నారీమన్ అధ్యక్షుడిగా పనిచేశారు. 1991లో పద్మభూషణ్, 2007లో పద్మవిభూ షణ్ పురస్కారాలు అందుకున్నారు. 1999నుంచి 2005వరకు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు.

తాను రాసిన బిఫోర్ మెమరీ ఫేడ్స్ ఆటోబయోగ్రఫీలో ' సెక్యులర్ దేశంలో జీవించాను..మంచి పేరు తెచ్చుకున్నాను.. దేవుడు దయ చూపితే సెక్యులర్ భారత్‌లో తుదిశ్వాస విడుస్తా'...అని సగర్వంగా ప్రకటించారు. మైలురాయి అనదగ్గ కేసులను ఆయన వాదించారు. శంకరి ప్రసాద్ దియో వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ, ఐటి గోలక్‌నాథ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ , మినర్వా మిల్స్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, టిఎంఎ పాయ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్నాటక..అయితే, ఆయన జీవితంలో వాదించిన కేసుల్లో భోపాల్ గ్యాస్ విషాదం కూడా ఒకటి..ఈ విషాదానికి యూని యన్ కార్బైడ్ కార్పోరేషన్‌దే బాధ్యత... ఈ కేసులో యాజమాన్యం తరపున వాదించడం తాను చేసిన పెద్ద తప్పిదంగా ఆయన అంగీకరిం చడం విశేషం. అంతేగాక గొప్ప మానవతావాది కూడా...నర్మదా ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా గుజరాత్ ప్రభుత్వం తరపున వాదించేందుకు నిరాకరించారు. బాధితులకు న్యాయం చేయాలని ఆనాడు గుజరాత్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసి తనలోని మానవతావాదాన్ని చాటుకున్నారు. ఒక తరం ముగిసిందంటూ నారీమన్ మృతిపై కాంగ్రెస్ నేత అభిషేక్ సింఘ్వీ, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వంటి న్యాయ నిపుణులు సంతాపం ప్రకటించారు.

## అన్నదాతలకు ఆసరాగా నిలుస్తాం: మల్లికార్జున్ ఖర్గే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ అన్నదాతలు చేపట్టిన ఆందోళనకు కాంగ్రెస్ అన్నిరకాలుగా బాసటగా నిలుస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లి కార్జున్ ఖర్గే బుధవారం స్పష్టం చేశారు.కనీస మద్దతు ధరకు చట్టబద్ధతు కల్పించాలని కోరుతూ అన్నదాతలు చేపట్టిన ఆందోళనకు చేపట్టిన రైతులకు కాంగ్రెస్‌పార్టీ వెన్నంటి ఉంటుందని, వారి న్యాయమైన డిమాండ్లనుకేంద్రం పరిష్కరించాలని తమ పార్టీ కోరుతుందని వివరించారు.రైతుల సమస్యలను తామ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరుసామని, ఎంఎస్‌పీకోసం చట్టాన్ని తీసుకు వస్తామని ఖర్గే హామీఇచ్చారు.రైతులకు ప్రభుత్వం అందించే ఎంఎస్‌సీ రెట్టింపు చేస్తామని 2014 ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రధాని నరేంద్రమోడీ ఇప్పటి వరకు హామీల ఊసేత్తలేదని అన్నారు. ఎంఎస్‌పీ అమలు చేయాలని రైతులు ఎప్పటి నుంచో కోరుతున్నా మోడీ సర్కారు పట్టించుకోలేదని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ పట్వారి ఆందోళన వ్యక్తం చేశారు.ఎంఎస్ స్వామినాథన్ నివేదిక సిఫారుసలను మోడీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కాషాయ పాలకులపై విరుకుచుకు పడ్డారు. దేశంలో 14లక్ష లకోట్ల విలువైన బ్యాంకు రుణాలను మాఫీ చేశారుని, రూ.1.8లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలను మాఫీ చేశారిన,కానీ కొద్ది మొత్తంలోనైనా రైతు రుణాలను మాత్రం మాఫీ చేయలేదని రాహుల్ ఎద్దేవా చేశారు.

## ప్రముఖ రేడియో ప్రెజెంటర్ అమీన్ సయానీ మృతి



**ముంబై, ఫిబ్రవరి 21:** ప్రముఖ రేడియో ప్రెజెంటర్ అమీన్ సయానీ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. పాపులర్ 'బినాకా గీత్ మాలా' కార్యక్రమం వెనుక ఉండే వాయిస్ ఆయనదే. ఈ కార్యక్రమం ఆయనకు ఎంతగానో పేరు తెచ్చిపెట్టింది. ఆయనకు ప్రస్తుతం 90 యేళ్ల వయసు. మంగళవారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో హుటాహుటినా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన కుమారుడు రాజిల్ సయానీ తెలిపారు. రాత్రి ఆయన తుదిశ్వాస విడిచినట్లు చెప్పారు. ఆయన రేడియోలో తనను తాను 'నమస్కార్ భాయి యోం ఔర్ బెహ్నో, మై ఆప్కా దోస్ట్ అమీన్ సయానీ బోల్ రహా హూన్' అనే డైలాగ్‌తో పరిచయం చేసుకునేవారు. ఇదే ఆయన్ను ప్రేక్షకులకు మరింత దగ్గర చేయడమే కాకుండా మంచి పేరు తెచ్చిపెట్టింది. ఆయన డిసెంబర్ 21, 1932న ముంబైలో సాహితివేత్తల కుటుంబంలో జన్మించారు. కాగా ఆయన మృతి పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ప్రముఖ టెలివిజన్ రాజ్‌దీప్ సర్దేశాయి అమీన్ సయానీని ఉద్దేశించి ఓ లెజెండర్ గాత్రం మన నుంచి దూరమయింది. ఆయన 'బినాకా గీత్ మాలా', బోర్న్ విటా క్విజ్ వంటి కార్యక్రమంల్లో తన గాత్రంతో ప్రేక్షకులను అలరించారు. అంతేకాకుండా 50 వేలకుపైగా రేడియో షోలు చేసిన వ్యక్తిగా రికార్డు సృష్టించిన గొప్ప వ్యక్తి కనుమరుగవ్వడం బాధకరమైన విషయమంటూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## వివాహం తర్వాత సైన్యంలో నర్సు తొలగింపు

### రూ.60 లక్షలు, ఉద్యోగం ఇవ్వాలని సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** వివాహం కారణంగా ఒక మహిళను ఉద్యోగం నుంచి తొలగించడం వివక్షాపూరితమైనదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. లింగ వివక్షను చూపే ఏ చట్టాన్ని రాజ్యాంగం అనుమతించబోదని స్పష్టం చేసింది. సైన్యంలో నర్సుగా పనిచేసిన ఓ మహిళను వివాహం అనంతరం తొలగించిన కేసు విచారణలో భాగంగా ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. అలాగే ఆమెకు రూ.60 లక్షల బకాయిలు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. వివాహం అనంతరం సెలినాజాన్ అనే నర్సును 1988లో విధుల నుంచి తొలగించారు. అప్పుడు ఆమె సైన్యంలో లెఫ్టినెంట్ హోదాలో ఉన్నారు. తనను తొలగించడంపై 2012లో సాయుధ దళాల ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా, తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ తీర్పు ఇచ్చింది. ఆ ఆదేశాలను

2019లో అత్యున్నత న్యాయస్థానంలో కేంద్రం సవాలు చేసింది. ఇరు వర్గాల వాదనలు విన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది. ట్రిబ్యునల్ తీర్పులో ఎలాంటి జోక్యం అవసరం లేదని ధర్మాసనం పేర్కొంది. వివాహ కారణాలతో మిలిటరీ నర్సింగ్ సర్వీస్ నుంచి తొలగించేందుకు అనుమతించే నిబంధనలను 1995లో ఉపసంహరరించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించింది. బాధితురాలు ప్రైవేటుగా కొంతకాలం నర్సుగా పనిచేసిన విషయాన్ని గుర్తుచేసింది. అయితే తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును సవరించింది. ఆమెకు బకాయిల రూపంలో రూ.60లక్షలు చెల్లించాలని కేంద్రాన్ని ఆదేశించింది. సుప్రీం ఆదేశాలు అందిన ఎనిమిది వారాల్లోగా ప్రభుత్వం ఈ చెల్లింపులు చేయాలని ఆదేశించింది.








# ఏ ప్రభుత్వం వచ్చిన పథకాలు అమలవుతాయి

## - జనసేన అధినేత పవన్ కళ్యాణ్







భీమవరం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : ఏ పార్టీ ప్రభుత్వం వచ్చిన సంక్షేమ పథకాలన్నీ అమలవుతాయని, అయితే జనసేన, తెదేపా ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కూడా జరుగుతుందని జనసేన పార్టీ అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. బుధవారం భీమవరం పర్యటనకు వచ్చిన ఆయన నిర్మల ఫంక్షన్ హాలులో జనసేన, తెలుగుదేశం పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తాను అమలులోకి తెచ్చిన పథకాలు ఏవీ రద్దు చేయడానికి అవకాశం లేకుండా పకడ్బందీగా ఆచరణలోకి తెచ్చానని ముఖ్యమంత్రి జగన్ స్వయంగా ప్రకటించిన విషయాన్ని పవన్ కళ్యాణ్ గుర్తు చేస్తూ తమ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివృద్ధి కూడా పక్కగా ఉంటుందని చెప్పారు. తాను ఒక్కడినే అయిపోయాయని, అన్ని విషయాలు చక్కదిద్దడానికి సమన్వయం కోసం ముఖ్యమైన పెద్ద నాయకులతో మాట్లాడవలసి ఉండటం వల్ల భీమవరం రావడానికి ఆలస్యమైందని అన్నారు. కళ్ళ ముందు కనిపించేది వ్యక్తులు , పార్టీలు ముఖ్యం కాదని రాష్ట్ర భవిష్యత్తే ప్రధానం అని అన్నారు.మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు వెళ్లడం వల్ల రాష్ట్ర భవిష్యత్తుకు డోకా ఉండదని, గెలుపు సునాయాసం అన్నారు. ఓట్లు విచ్ఛిన్నం కాకూడదని,మూడు పార్టీల ఒకటి కావడం కోసం తాను పడ్డ మనోవేదన, ఆరాటం అంతా ఇంతా కాదని అన్నారు. దీని కోసం కొందరు పెద్దలలో మాటలు పడ్డానని అన్నారు.భవిష్యత్ లోవై సీ పీ తుడుచుపెట్టుకుపోతుందన్నారు. కుటుంబాలు విచ్ఛిన్నం చేసే వ్యక్తి జగన్ అని అన్నారు. కులాల ప్రాతిపదికన మనుష్యుల్ని ఆయన విడగొట్టే సంస్కృతిని అమలులోకి తీసుకువచ్చాడని అన్నారు. అన్ని అనర్థాలకు కారణం మానవ ప్రవృత్తే అని విశ్వనాథ అనిన మాటలను గుర్తు చేశారు. వివిధ కులాలు కొట్టుకోవాలనేదే జగన్ రెడ్డి ఆలోచన విధానం అన్నారు. సమాజాన్ని కలిపే వారిని జనం గుర్తు పెట్టుకుంటారని, ప్రాణ త్యాగం చేయడం వల్లే పొట్టి శ్రీరాములు అమరజీవి అయ్యారని, ఆయన త్యాగాన్ని గుర్తు చేశారు. వైసిపి ఎమ్మెల్సీ అనంత బాబు అతడి డ్రైవర్ని చంపి డోర్ డెలివరీ చేస్తే అనంత బాబు జైలు నుంచి వస్తే బాస్ ఇస్ బ్యాక్ అని అన్నారని అన్నారు. ఇలాంటి సంస్కృతిని జీర్ణించుకునే సమాజాన్ని కోరుకోగలమా అని అన్నారు. దళిత కులాల నుంచి దామోదరం సంజీవయ్య లాంటి వారు రావాలని పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. మంచి ప్రవర్తన వల్లే బాలయోగిని నేటికీ అందరూ గౌరవిస్తారని అన్నారు. కుటుంబాలు విచ్ఛిన్నం చేసే వ్యక్తి జగన్ అని, ఈ విష సంస్కృతి ఆయన ఇంట్లో నుంచే వచ్చిందని అన్నారు. సొంత చెల్లిలికే ఆస్తి ఇవ్వని వ్యక్తి మనకు ఏమి చేస్తారని ప్రశ్నించారు. తాను ఎవర్నైనా నమ్మితే చిత్తశుద్ధితో నమ్మకంగా ఉంటానని అని అన్నారు. అందరితో కలిసి ఉమ్మడి లక్ష్యం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. డబ్బులతో ఓట్లు కోనని రాజకీయం గురించి తాను ఏపుడు చెప్పలేదని, అలాంటి వ్యవస్థ జరుగుతుంటే చూస్తూ ఉండిపోతున్నానని అన్నారు. ఓట్లు కోనని రాజకీయాలు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. జనసేనకు ధైర్యం ఉంది, పోరాటం చేస్తాం, అంకితభావంతో పనిచేస్తాం, ఎన్నికల్లో మాత్రం ఓట్లు వేయించుకోవడం మనకు తెలియలేదని అన్నారు. అందుకే ఈ సారి ఓట్లు చీలకూడదని పిలుపును ఇచ్చానని అన్నారు. రెండు చోట్ల ఓడిపోయినా నేను పార్టీని నడుపుతున్నానని అన్నారు. ఒకడు ధైర్యంతో వెన్ను నిలబడితే వెయ్యి మంది మరింత ధైర్యంతో వెన్నులను నిలబడతారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. తాను ఎవరికైనా మాట ఇస్తే దానికి కట్టుబడే ఉంటానని అన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయాక మరింత బలపడ్డానని చెప్పారు. జగన్ సిద్ధం, సిద్ధం అని పదే పదే చెబుతున్నారని, మీరు సిద్ధం అంటే మేము యుద్ధమే అంటామని పవన్ కల్యాణ్ అని అన్నారు. మోడీ అంటే తనకు ఎంతో ఇష్టమని అన్నారు. మహిళలు రాజకీయాల్లో చురుగ్గా ఉండాలని, 2029 నాటికి 33 శాతం రిజర్వేషన్లు అమలులోకి వస్తుంది కనుక మహిళలు కీలకపాత్ర పోషించే అవకాశాలు ఉన్నాయనే విషయాన్ని గుర్తు చేశారు. సమావేశంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు ( చిన బాబు), పార్టీ ముఖ్య నాయకుడు కనకరాజు సూరి తదితరులు ఉన్నారు

## 15 నియోజకవర్గాల్లో.... జనసేన టిడిపి గెలుపు ఖాయం పవన్తో ఎమ్మెల్యే నిమ్మల

ప్రభాతవార్త పాలకొల్లు : భీమవరం లో బుధవారం టిడిపి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటించారు. ఆయన నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి నివాసానికి వెళ్లి ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ ను పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు కలిసి సత్కరించారు. రైతుల సమస్యలు వివరిస్తూ టేకుతో తయారుచేసిన ఎడ్ల బండిని బహుకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ టిడిపి టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లకు ఉమ్మడి జిల్లాలో 15 నియోజకవర్గాలకు 15 గెలిచి ఇస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ముందుగా పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు వ్యక్తపరిచారు. రాష్ట్రం నుంచి జగన్ విముక్తి ఆంధ్రప్రదేశ్ మేలు కోసం టిడిపి జనసేన కలయిక అవసరమనే క్లారిటీతో పవన్ కళ్యాణ్ ఉన్నారని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. టిడిపి,జనసేన శ్రేణుల్లో కమ్యూనికేషన్ లేకుండా వార్డు,గ్రామ,




మండల నియోజకవర్గ స్థాయిల్లో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని పవన్ కళ్యాణ్ సూచించారని తెలిపారు. రాష్ట్రంలో అరాచకత్వం, అవినీతి పెరిగిపోయాయని పవన్ కళ్యాణ్ అభిప్రాయ పడినట్లు చెప్పారు.

# పునాది పడకుండానే స్వాహా

## - విత్తన పరిశోధనా కేంద్రం భూముల కబ్జా - ఆవేదన వ్యక్తం చేసిన సర్పంచ్ నార్ని వెంకటరావు





టీ నర్సాపురం ఫిబ్రవరి 21 ప్రభాత వార్త : మండలంలోనిఅల్లం చర్ల గ్రామంలో విత్తన పరిశోధన కేంద్రానికి సంబంధించిన భూమిని కొందరు భూస్వాములు అక్రమంగా ఆక్రమించు కోవటం పట్ల గ్రామ సర్పంచ్ నార్ని వెంకటరావు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . వివరాలు ఇ లా ఉన్నాయి.గత 20 సంవత్సరాల క్రితం మండలంలోని అల్లం చర్ల గ్రామంలోని సర్వే నెంబర్ 70 లో విత్తన పరిశోధన కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, అప్పటినుండి మండలంలోని వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో ఈ భూములు ఉన్నాయన్నారు . అయితేకొందరు భూస్వాములు ఈ భూమినిఅక్రమంగా ఆక్రమించుకున్నారనిఆ గ్రామ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. విత్తన పరిశోధన కేంద్రానికి ఏర్పాటుచేసినదాదాపు 40 ఎకరాలలో 20 ఎక రాలకు పైగా ఆక్రమించుకున్నారని అన్నారు. వ్యవసాయ అధికారులు ఈ విషయంపై జిల్లాఅధికారులకు రెవెన్యూ వారికిఫిర్యాదు చేయకపోవడం పట్ల ఆయన అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూఅధికారులు కూడా ఈ విషయంపై ఎటువంటి స్పందన లేకపోవడం ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నానన్నారు.అదికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ని మ్మకు నీరె త్తినట్లుగావ్యవహరిస్తున్నారని తెలిపారు. ఆక్రమించుకున్న భూములలో కొందరుపామాయిల్ తోటలు వేశారని , మరికొందరు మొక్కజొన్న వంటిపంటలు పండిస్తున్నారని సర్పంచ్ పేర్కొన్నారు. పలుసార్లు జిల్లా కలెక్టర్కు ఆర్డిఓకు రెవెన్యూ వారికి అగ్రికల్చర్ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసానని, ప్రత్యక్షంగా తెలిపానని,అయినా ఎటువంటిఉపయోగం లేదన్నారు .అగ్రికల్చర్ ఆఫీసర్ ను అడిగితే ఎమ్మార్వో ని తెలియజేయమని అంటున్నారన్నారని. తహసిల్దారును పలుసార్లు కలిసినా ఎటువంటి స్పందన లేదని ఆయన అన్నారు. దీని కారణం అధికార పార్టీలోని కొందరు నాయకుల ఒత్తిడి వల్ల అధికారులుస్పందించడం లేదని ఆయన అనుమానం వ్యక్తం చేశారు .ఇకనైనా ఈ భూములను కొ లిసి విత్తిన పరిశోధన కేంద్రం సంబంధించిన భూమి తిరిగి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. బుధవారం స్థానిక 8వ సచివాలయం పరిధిలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పట్టణ వైసీపీ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు మున్సిపల్ మేనేజర్ కేవీ.రమణ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా చైర్పర్సన్ నాగలక్ష్మి పాల్గొని ప్రసంగించారు. వైసీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు పిపిఎన్.చంద్రరావు, కౌన్సిలర్లు కంచర్ల గీతాకుమారి, నేకూరి కిషోర్, తడికమళ్ళ మురళీ, కోఆప్షన్ కౌన్సిలర్ వెంపా ఐజీ, ప్రభుత్వాసుపత్రి హెచ్డీఎస్ మెంబర్ రాపోలు భావన రుషి, సచివాలయ కన్వీనర్ చిత్రపురి శేఖర్, వైసీపీ నాయకులు బత్తిన చిన్న, చిప్పాడ వెంకన్న, విష్ణు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సూక్ష్మ ప్రణాళికల అమలుతో పోలింగ్ నమోదు శాతాన్ని పెంచండి ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా

ప్రభాతవార్త–ఏలూరు : రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ నమోదు శాతాన్ని విస్తృత స్థాయిలో పెంచే లక్ష్యంతో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా స్వీప్ సూక్ష్మ ప్రణాళికలను అమలు పర్చాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా జిల్లాల స్వీప్ నోడల్ అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం స్వీప్ అధికారుల బృంధం రాష్ట్రానికి వచ్చిన సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో క్రమబద్ధమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్య కార్యక్రమాల అమలుపై అన్ని జిల్లాల స్వీప్ నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమీక్షా సమావేశం ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా పాల్గొని అన్ని జిల్లాల స్వీప్ నోడల్ అధికారులకు దిశ, నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో స్వీప్ ప్రణాళికలు ఉన్నాయని, వాటి అమలుకు భారత ఎన్నికల సంఘం అత్యంత ప్రాధాన్యత నిస్తున్నదన్నారు. అయితే జిల్లా స్థాయిలో పాటు నియోజక వర్గాలు, పోలింగ్ స్టేషన్ల స్థాయిల్లో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా స్వీప్ సూక్ష్మ ప్రణాళికలను రూపొందించి అమలు పర్చాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

# నకిలీ విత్తనాల సమస్యకు చెక్ రైతుకు లాభం అగ్రి ల్యాబ్



నరసాపురం. ప్రభాతవార్త : ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ లతో రైతులు కష్టాలు తీరునున్నాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. అన్నదాతలు నకిలీ విత్తనాలతో మోసపోకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ను ప్రభుత్వం నిర్మిస్తుందని ఆయన అన్నారు. బుధవారం స్థానిక అగ్రికల్చర్ మార్కెట్ యార్డు ఆవరణలో రూ:1.22 లక్షలు నాబార్డు నిధులతో నిర్మించిన డా: వైయస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ను రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ ఇంటిగ్రేటెడ్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్స్ నాణ్యత పరీక్షలకు భరోసా కల్పిస్తాయని అన్నారు. ఇప్పటికె గ్రామీణ ప్రాంతాల్లో ఆర్బికేలు రైతులు కు సేవలు అందిస్తున్నాయని అన్నారు. నాసిరకం ఇన్ పుట్స్ బారిన పడకుండా ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది అన్నారు. రైతులు సొంతంగా చేసుకున్న విత్తనాలు కాకుండా ఎరువులు, పురుగు మందులు, చేపలు ,రొయ్యలు చెరువులకు సంబంధించిన అన్ని రకముల టెస్టులను రైతులు ఉచితంగా పొందవచ్చు అన్నారు. రాష్ట్రంలో మొదటిసారిగా నరసాపురం నియోజకవర్గంలో సుమారు రూ:1.50, కోట్లతో అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ నిర్మించుకోవడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ భవనములో విత్తనములు, ఎరువులు, పురుగు మందులు, టెస్టులు చేసేలా గ్రౌండ్ ఫ్లోరు, చేపలు, రొయ్యలు చెరువుల కు సంబంధించిన టెస్టులు చేసేలా మొదటి అంతస్తు నిర్మించడం జరిగింది అన్నారు. గతంలో రైతులు భూసార పరీక్షలు చేయుటకు డబ్బులు ఖర్చు చేసుకునే వారన్నారు, ఇకపై ఎటువంటి ఖర్చు లేకుండా ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ ల ద్వారా భూసార పరీక్షలు ఉచితంగా పొందవచ్చని అన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు అన్ని విధాల ప్రోత్సాహాలను అందిస్తుందని అన్నారు. రూ:13,500, రైతు భరోసా, బ్యాంకుల ద్వారా సున్నా వడ్డీకే రుణాలు, ఇన్ పుట్స్ సబ్సిడీ, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు వెనువెంటనే స్పందించి రైతులను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు రైతుకి ఇంత ప్రాధాన్యతను ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ లను రైతులు సద్వినియోగం చేసుకుని కొత్త నైపుణ్యంతో అధునాతన పద్ధతులను ప్రారంభించి వ్యవసాయం లో లాభసాటి పొందాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, జెడ్పిటిసిలు బొక్క రాధాకృష్ణ, తిరుమని బాపూజీ, ఎంపీపీ మైలా బత్తుల సోనీ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, ఆత్మ కమిటీ చైర్మన్ కడలి రాంబాబు, ఎంపీటీసీ దాయం వెంకట్రావు, పోలీస్ గృహ నిర్మాణ సంస్థ డైరెక్టర్ పోలి శెట్టి గోపీనాథ్, జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్ వి వి ఎస్ ప్రసాద్, వ్యవసాయశాఖ ఏడి ఈదా అనిల్ కుమారి, ఏవోలు రాజశేఖర్,అబ్దుల్ రహీం, ఎఫ్ డి ఓ లు ఏడి. ఏడుకొండలు, ఏడుకొండలు,కొల్లాటి భారతి, అగ్రి అడ్వైజర్ కమిటీ చైర్మన్ లు, వ్యవసాయ శాఖ,మత్స్య శాఖ,మార్కెట్ యార్డ్ కమిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మార్క్సిస్టు సిద్ధాంతాన్ని అమలు చేసిన మహా విప్లవ నేత లెనిన్

పెనుమంట్ర, ఫిబ్రవరి-21, ప్రభాతవార్త: మార్క్సిస్టు సిద్ధాంతాన్ని నిర్దిష్ట పరిస్థితుల్లో అమలు చేసిన మహా విప్లవ నేత వీఐ లెనిన్ అని చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాడని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కేతా గోపాలన్ అన్నారు. మండలంలోని మార్టేరులో బుధవారం అమరవీరుడు లెనిన్ శత వర్ధంతిని రెడ్బుక్-డే గా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ విప్లవం విజయం సాధించాలంటే కార్మిక వర్గం తన సహజ మిత్రులైన రైతాంగాన్ని ఉద్యమంలో భాగస్వాములు చేయాలని అన్నారు. ఆనాడు లెనిన్ మార్క్సిజన్ సిద్ధాంతాన్ని నిర్దిష్ట పరిస్థితుల్లో నిర్దిష్టంగా అమలు చేయడం ఎలాగో కార్మిక వర్గానికి బోధించి ఆచరణలో చేసి చూపించాడని కొనియాడారు. ప్రపంచంలోనే తొలి సోషలిస్ట్ విప్లవాన్ని సోవియట్ యూనియన్ లో సాధించిన ప్రపంచంలో సాధించిన తొలి ధీరుడు లెనిన్ అన్నారు. ఆయన చూపిన మార్గంలోనే కార్మికులు కర్షకులు దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తున్నారని ఆ పోరాటాలకు సిపిఎం పార్టీ ప్రాతినిధ్యం వహిస్తున్నదని పేర్కొన్నారు. ఈ భూగోళం మీద దోపిడీ, పీడన నశించే వరకు శ్రమజీవులకు విప్లవం సాధించాల్సిన అవసరం ఉంటుందని ఉద్బోధించారు. పలువురు




కార్మికులు ఈ సభలో పాల్గొని లెనిన్ జీవితం కృషిపై మాట్లాడిన వారిలో. వ్యవసాయ కార్మికురాలు పడాల నాగలక్ష్మి, ఆశా వర్కర్ పిల్లి లక్ష్మీ దుర్గ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వెంకటేశ్వరరావు, కోసం పూడి సుబ్బరాజు, బత్తుల విజయ్, రుద్ర రామాంజనేయులు, కార్మికులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

పెనుమంట్ర, ఫిబ్రవరి-21, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు వ్యవసాయ పరిశోధన కేంద్రాల్లోని కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగుతుందని సిఐటియు నాయకులు కూసంపూడి సుబ్బరాజు అన్నారు. గత ఆరు రోజుల నుండి నిరవధికంగాను మార్టేరు వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో పనిచేస్తున్న కాంట్రాక్టు వర్కర్లు సుమారు 85 మంది నిరవధిక సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం గాని, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం యాజమాన్యం గాని కార్మిక సమస్యలు పట్టించుకోవడం దుర్మార్గమన్నారు. సంవత్సరాల తరబడి పనిచేసినా ఎటువంటి ప్రయోజనాలు లేకుండా ఒట్టి చేతులతో ఉద్యోగ విరమణ చేస్తున్న కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి ప్రాధాన్యత నివ్వాలని కోరారు. ఎన్జీరంగా విశ్వవిద్యాలయం పరిధిలోని మార్టేరు కేంద్రం కార్మికులకు ప్రమాదాలు సంభవించినప్పుడు కాంట్రాక్టర్కు అప్పగించడం వలన పలువురు కార్మికులు నిర్లక్ష్యానికి గురయ్యారని



అన్నారు. ఆ బాధ్యత పరిశోధన కేంద్రం అధికారులే తీసుకుని వైద్యం చేయించాలని డిమాండ్ చేశారు. కార్మికులు డ్యూటీలో చనిపోతే ఎటువంటి నష్ట పరిహారం రావట్లేదని సహజ, ప్రమాదవశాత్తు మరణానికి రెండు లక్షలు, ఐదు లక్షల రూపాయల చొప్పున చెల్లించాలని కోరారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చుక్కా దుర్గ, నాగలక్ష్మి, సావిత్రి గోవర్ధన ,నాగరాజు ,కుమార్, కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## నేడు భోగేశ్వర స్వామి ఆలయం వద్ద సమీక్ష సమావేశం

ముదినేపల్లి.ఫిబ్రవరి 21( ప్రభాతవార్త). శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి మహాశివరాత్రి ఏర్పాట్లు గురించి2 వసారి సమీక్షా సమావేశం (కలిదిండి )స్థానిక శ్రీ పార్వతీ సమేత శ్రీ పాతాళ భోగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి మహోత్సవాలు మార్చి 6వ తేదీ నుండి 10వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించటకు మండల స్థాయి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు ,గ్రామ ప్రముఖులతో సమన్వయ సమీక్షా సమావేశం గురువారం మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ స్వామివారి ఆలయం వద్ద కలిదిండి తాసిల్దార్ వారి అధ్యక్షతన ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు నిర్వహణలో నిర్వహించడం జరుగును . ఈ సమావేశమునకు స్థానిక కైకలూరు శాసనసభ్యులు శ్రీ దూలం నాగేశ్వరరావు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు .కావున భక్తులెల్లరు ఈ సమావేశానికి ఇచ్చేసి మహాశివరాత్రి ఏర్పాట్లుకు సూచనలు సలహాలు ఇచ్చి మహాశివరాత్రి మహోత్సవాలు విజయవంతం ఆగుటకు సహాయ సహకారాలు



అందించవలసినదిగా ఒక ప్రకటనలో శింగనపల్లి శ్రీనివాసరావు కోరిఉన్నారు.

## జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

- ప్రజాసమస్యలు ఎత్తి చూపే జర్నలిస్టులు భవిష్యత్తులో కనుమరుగవుతారు
- కైకలూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తహసీల్దార్, సిఐ లకు వినతి పత్రం అందజేత



కైకలూరు ఫిబ్రవరి 21 (ప్రభాతవార్త): రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఆరికట్టి జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని కైకలూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఏపీయూడబ్ల్యూజే యూనియన్ రాష్ట్ర కోశాధికారి ఏవి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కైకలూరు నియోజకవర్గం ప్రెస్ క్లబ్ (ఏపీయూడబ్ల్యూజే అనుబంధం) ఆధ్వర్యంలో ఇటీవల జర్నలిస్టులపై జరిగిన దాడులను ఆరికట్టాలని పాత్రికేయులు నల్ల రిబ్బన్లు ధరించి కైకలూరు పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్ నుండి ప్లకార్డులతో ర్యాలీగా బయలుదేరి తహసీల్దార్ యస్ పోతురాజు కి మరియు టౌన్ పోలీస్, రురల్ సిఐ కృష్ణ కుమార్ లకు వినతిపత్రం అందజేశారు. ర్యాలీలో జర్నలిస్టుల పై దాడులు నసించాలని,దాడులకు పాల్పడిన వారిని తక్షణమే శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీన అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగిన సిద్ధం బహిరంగ సభలో ఫోటోలు తీస్తున్న ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ కార్యకర్తలు మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారని,అదేవిధంగా కర్నూలులో ఈనాడు కార్యాలయంపై వైసీపీ నాయకులు దాడి చేసి మీడియా సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు వంటిదన్నారు. అదే కర్నూలు జిల్లాలోని మద్దికెరలో వైసీపీ నాయకులు ఆంధ్రజ్యోతి విలేకరి కె వీరశేఖర్ పై దాడి చేయడం హేయమైన చర్య అని తెలిపారు. అంతేకాకుండా ఏలూరుజిల్లా చింతలపూడిలో రా కదలిరా సభలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే మీడియా విలేకర్ల ఫోన్లు లాక్కోని బెదిరించడం మంచిది పద్ధతి కాదని గుర్తుచేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాల్గోవ




స్తంభంగా పిలువబడుతున్న మీడియాపై అప్రజాస్వామికంగా, అరాచకంగా దాడి చేసి తీవ్ర గాయాలపాలు చేశారు. పత్రికా ప్రతినిధులపై దాడి యావత్ పత్రికాస్వేచ్ఛకు తీవ్ర విఘాతంగా ఉంది. ఇది పిరికిపంద చర్య అని ఇలా అయితే ప్రజాసమస్యలు ఎత్తి చూపే జర్నలిస్టులు భవిష్యత్తులో కనుమరుగవుతారని పేర్కొన్నారు. ఇది సమాజానికి ఏమాత్రం హితం కాదని మీడియా ప్రతినిధుల పై మరియు ఈనాడు కార్యాలయంపై దాడికి పాల్పడ్డవారిపై పోలీసులు తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే ఏలూరు జిల్లా సంయుక్త కార్యదర్శి పెద్ది సురేష్, సామ్నా జిల్లా కార్యదర్శి కురెళ్ళ కిషోర్,కార్యవర్గ సభ్యులు నరహరిశెట్టి శ్యాంబాబు, విజయ్ కుమార్, ముదినేపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నాగరాజు, సీనియర్ పాత్రికేయులు వి పౌల్ రాజు, శాంత రాజు,జి సర్వేశ్వరరావు, వై శ్రీనివాసరావు,అంబటి సత్యనారాయణ, కె శ్యాం సువర్ణ రాజు, బి సీతారామయ్య,నాగమల్లేశ్వరరావు, సంపత్,నిక్కు శంకర్,ఇక్బాల్, జి. దుర్గారావు, విజయ్,యమ్ తరుణ్, జే నాగరాజు,హరి, స్టాలిన్, పాండు,రాజేష్, రామకృష్ణ, కిషోర్, అనిల్,పేర్రాజు, భూషణం,వాసు,శ్రీనివాస్,శివ,చంద్ర శేఖర్,అబ్రహం,శ్రీనివాస్,సత్య నారాయణ తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రావటం ఖాయం సాధనాల



టి.నర్సాపురం, ఫిబ్రవరి-21, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీకి షర్మిల నాయకత్వం వహించటం వల్ల పార్టీకి పూర్వ వైభవం వచ్చిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాధనాల నరసింహరావు అన్నారు. నరసింహారావు గత 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ అంటే చాలా అభిమానం .తన ఇంటి గోడలకు గుమ్మాలకు ,పందిరికి ,స్తంభాలకు తోటలోని గేట్లకు మోటారు షెడ్డులకు ప్రతి చోటా కూడా కాంగ్రెస్ పార్టీ మూడు రంగుల జెండా గుర్తు ఉండటం ఆయన అభిమానానికి నిదర్శనం. ఇంటి గోడల మీద ఇందిరా గాంధీజ్ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రాజీవ్ గాంధీ వంటి వారి బొమ్మలు తో నిండి ఉంటాయి. అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ కూడా కాంగ్రెస్ లోనే ఉంటాన ని ఆయన తెలిపారు . గత పది ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కి నాయకత్వ లోపం ఉన్నప్పటికిఆయన ఎటువంటి చింత చెందలేదు .పదేళ్లుగా మండలంలో కాంగ్రెస్ పార్టీని నడిపిస్తూ పార్టీని పోషిస్తూ ఉన్నారు. ప్రస్తుతం రాజశేఖర్ రెడ్డి తనయురాలు షర్మిల కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వహించడంతో తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. మరో 10 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రానికి ప్రతి హెూదా ద్వారా రాష్ట్రాన్ని ఆదుకుంటుందని ,అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కష్టాల్లో కూడా పార్టీని అంటిపెట్టుకొని ఉన్న కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## భీమవరం పవన్ టూర్ సక్సెస్ పార్టీ లోమరింత జోష్ నింపిన పవన్

భీమవరం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జిల్లా కేంద్రమైన భీమవరానికి వచ్చి పార్టీ, సినీ అభిమానుల్లో ఆనందాన్ని నింపారు. పాలకపక్షం సాంకేతిక కారణాలతో పవన్ కళ్యాణ్ రాకకు అడ్డంకులు సృష్టించారు. దీంతో వ పవన్ కళ్యాణ్ ఏపుడు వస్తున్నారో అనే ఆతృత రెట్టింపు అయ్యింది. బుధవారం ఆయన వస్తున్నారని తెలిసి ప్రజలంతా రొడ్డెక్కేశారు. జనసేనాని పవన్ కళ్యాణ్ ను హెలిపాడ్ వద్ద జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు పూలబోకేతో ఆహ్వానించారు. అనంతరం ఓపెన్ టాప్ జీపులోపవన్కళ్యాణ్ పట్టణం లోకి వచ్చి దర్శనం ఇవ్వగానే అందరి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తెదేపా జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి ఇంటికి, మాజీ ఎమ్మెల్యే పులపర్తి ఆంజనేయులు (అంజిబాబు) ఇంటికి, జనసే న పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటకలపూడి గోవిందరావు, బిజెపి అధికార ప్రతినిధి పాక సత్యనారాయణ ఇంటికి పవన్ కళ్యాణ్ వెళ్తున్న దారులు జన సంద్రమయ్యాయి. పవన్ సమావేశం నిర్వహించిన నిర్మల ఫంక్షన్ హాలు పరిసరాలు అభిమానులతో నిండిపోయింది.

## స్కిన్నెర పురంలో రేపటికోసం పాదయాత్ర

అత్తిలి - ఫిబ్రవరి 21( ప్రభాత వార్త ):జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ భీమవరం పర్యటనకు వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని 15 సీట్లను తెలుగుదేశం జనసేన గెలుచుకోవాలని పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారని ,2014 నాటి రికార్డుని మరోసారి సాకారం చేయాలని ఆయన అభిప్రాయపడ్డారని చెప్పారు. వైసిపి దుర్మార్గ అరాచక పాలన అంతమొందించేందుకు టీడీపీ, జనసేన కలిసి పనిచేయాలని పవన్ కళ్యాణ్ సూచించారు. అనంతరం రేపటి కోసం పాదయాత్ర రెండో రోజు అత్తిలి మండలం స్కిన్నెర పురంలో జరిపారు. బడుగు బలహీన వర్గాలను ఆదుకున్న ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని రాధాకృష్ణ అన్నారు. అసలైన అభివృద్ధి, సిసలైన సంక్షేమం కోసం తెలుగుదేశం, జనసేన అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. గ్రామంలోని వీధుల గుండా కాలినడకన పర్యటించి ప్రజల్ని పలకరించారు. ఎస్సీ కాలనీలో మాజీ ఎమ్మెల్యే రాధాకృష్ణ ను స్థానికులు కలుసుకొని తమ సమస్యలు వివరించారు. ప్రజలందరినీ కలుసుకొని స్థానిక పరిస్థితుల్ని అవగాహన చేసుకునేటందుకు కాలినడకన ఈ గ్రామానికి వచ్చినట్లు రాధాకృష్ణ వెల్లడించారు. ఈ పరిస్థితుల ఆధారంగా రాగల కాలంలో తెలుగుదేశం జనసేన అధికారంలోకి వచ్చాక చేపట్టే కార్యక్రమాల పై ప్రణాళిక రూపొందించుకొంటు న్నట్లు వివరించారు. పాదయాత్రలో ప్రజానీకాన్ని, మహిళలను కలుస్తున్నట్లు తెలిపారు. . ప్రజల నడ్డి విరిచేలా ధరలు పెంచిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. అనంతరం



పాదయాత్ర చలివేంద్ర చెరువు మీదుగా లక్ష్మీనారాయణ పురం లో నిర్వహించారు. . గ్రామంలో ఆరిమిల్లి రాధాకృష్ణ బీసీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. బీసీలను నిజంగా ఆదుకున్నది, అండగా నిలిచింది తెలుగుదేశమే అని వివరించారు. అనంతరం పల్లెనిద్రలో భాగంగా మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ లక్ష్మీనారాయణ పురం గ్రామంలో బస చేశారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల అధ్యక్షులు ఆనాల ఆదినారాయణ , తణుకు పట్టణ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, పుతినీడి శ్రీనివాస్,ఆల్తి సత్యనారాయణ,పొలిశెట్టి చంటి,గనిచెట్టి శ్రీనివాస్,మురమళ్ళ శ్రీనివాస్ ,దూడబోయిన సత్యనారాయణ,గుత్తుల ఏడుకొండలు పోలమరశెట్టి నాగేశ్వరరావు, చదరం వెంకటరమణ పాల్గొన్నారు.

## నెలరోజులైనా డ్వాక్రా మహిళలకు అందని ఆసరా సొమ్ము

చాట్రాయి,ఫిబ్రవరి 21, ప్రభాతవార్త : డ్వాక్రా మహిళలకు రుణమాఫీ నాలుగో విడత సొమ్ము చెల్లించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి నెలరోజులు కావస్తున్నప్పటికీ నేటికీ పైకం జమ చేయకపోవడంపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం బ్యాంకులు చుట్టూ తిరుగుతూ పైకం పడ్డాయా లేవా అని ప్రదక్షిణాలు చేస్తున్నారు. ఈ ఏడాది జనవరి 24న డాక్రా మహిళలకు పైకం చెల్లిస్తున్నట్లు ముఖ్యమంత్రి బటన్ నొక్కారని పైకం ఎందుకు జమ కావడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాట్రాయి మండలంలో 1119 గ్రూపులుగాను సుమారు తొమ్మిది కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు నూజివీడు శాసనసభ్యులు మేక ప్రతాప్ అప్పారావు ఆర్భాటంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రానివారికి ఆసరా వర్తింప చేయమని హుకుం జారీ చేసి మహిళలు అందరూ హాజరయ్యే విధంగా విశ్వ ప్రయత్నాలు చేశారు. కానీ నేటికీ బ్యాంకుల్లో సొమ్ము జమ కాకపోవటంపై మహిళలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. పైకం జమ చేయకుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారని మహిళలు నిలదీస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి పథకానికి బటన్ నొక్కుటమే కానీ వైకం పడేసరికి నెలలు జరిగిపోతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రతి పథకానికి చెందిన లబ్ధిదారులు తమ పైకం జమ అయిందో లేదో చూసుకునేందుకు బ్యాంకులు చుట్టూ తిరిగి నష్టపోతున్నారని మహిళలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి బటన్ నొక్కిన పైకాన్ని తక్షణమే జమ చేయాలని పలువురు కోరుతున్నారు.

### బీజేపీ ప్రజాపోరు కార్యక్రమం .

అత్తిలి - ఫిబ్రవరి 21( ప్రభాత వార్త ):అత్తిలి మండలం ఈడూరు గ్రామం నుండి లక్ష్మనారాయణ పురం వరకు వున్న 10 గ్రామాలలో బిజెపి ప్రజాపోరు కార్యక్రమం అత్తిలి మండలం బీజేపీ అధ్యక్షులు బాలం మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో తణుకు అసెంబ్లీ ప్రజా పోరు కార్యక్రమ కన్వీనర్ కర్రీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు ముఖ్యంగా కరెంట్ బిల్లులు, ఇంటిపన్ను ఛార్జిలు, మద్యం అమ్మకలు, ఇసుక అక్రమా రవాణా వంటి అంశాలు ఎండ గడుతూ ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి కొవ్వూరి వెంకట్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ నెంబర్ తోట త్రిమూర్తులు , అసెంబ్లీ కో కన్వీనర్ పోలిశెట్టి బాలాజీ , మండల ప్రధాన కార్యదర్శి పెరికల రామాంజనేయులు , పాలి గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులు మల్లిడి కల్కి రెడ్డి , అసెంబ్లీ విస్తరక్ సూర్యనారాయణ ,పాలూరి శ్రీనివాస్ ,సాయి , ద్వారంపూడి సుబ్బిరెడ్డి, గాంధీరాజు తదితరులు పాల్గున్నారు.

### రైతు భరోసా కేంద్రం ప్రారంభం



నిడమర్రు ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం నాచుగుంట శివారు ఎర్రమళ్ళ గ్రామంలో 23.94 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం ప్రారంభించిన ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసుబాబు మండల అధికారులు వైఎస్ఆర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర - మార్చి 11 నుండి ప్రారంభం

### ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

కైకలూరు (ప్రభాతవార్త) మండలంలోని కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి వార్షిక జాతర మహోత్సవ ఏర్పాట్లపై బుధవారం ఆలయ ప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మార్చి 11వ తేది నుండి 24వతేదీ వరకు మహోత్సవమును నిర్వహించబోతున్న సందర్భంగా బుధవారం మధ్యాహ్నం 3.45 గంటలకు తాటాకు పందిరి, రాట ముహూర్తం జరిపించారు. అనంతరం జాతరకు అధిక సంఖ్యలో వచ్చు భక్తుల సౌకర్యార్ధ చేయవలసిన ఏర్పాట్ల పై కైకలూరు తహశీల్దార్ యస్. పోతురాజు వారి అధ్యక్షతన శ్రీ పెద్దింటి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వివిద శాఖ ల అధికారులతో సమన్వయ సమావేశం జరిపారు. నేడు అనగా 22వతేదీ ఉదయం 10 గంటల నుండి దేవాదాయ ధర్మదాయ శాఖ తనిఖీ అధికారి గుడివాడ పర్యవేక్షణలో వి.సుధాకర్ అమ్మవారి దేవస్థానము నందు నెలకొల్పబడిన హుండీలను తెరచి అందులో వచ్చిన కానుకలను



లెక్కింపు నిర్వహిస్తామని ఆలయ కార్య నిర్వహణ అధికారి కేవీ గోపాలరావు తెలిపారు. అదేవిధంగా జాతర నిమిత్తం రంగులు సున్నాలు వేయుటకు లేబర్ చార్జి నిమిత్తం,రంగులు, సున్నాలు, వగైరాలు సప్లయి చేయుటకు,శ్రీ అమ్మవారి జాతర ఉత్సవములలో సెక్యూటి గార్డ్స్ ను ఏర్పాటు చేయుటకు టెండర్లను పిలుస్తామని ఆలయ కార్య నిర్వహణాధికారి కె.వి గోపాలరావు తెలియజేశారు. ఈ సమావేసానికి ముఖ్య అతిథి గా రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ ముంగర సంజీవ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే కుమారుడు దూలం వీర శ్యామ్ పనికుమార్, మాజీ ధర్మకర్తల మండలి ఛైర్మన్ పూలవర్తి లక్ష్మణ్,వుడిముడి సుబ్బరాజు, బలే సారంగధర, బలే నరసింహారావు,నేపల వీరకుమారి,మద్దల సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

## విద్యార్థుల స్వీయ అధ్యయనానికి డిజిటల్ లైబ్రరీలు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : విద్యార్థుల స్వీయ అధ్యయనానికి డిజిటల్ లైబ్రరీలు ఎంతో ఉపకరిస్తాయని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అన్నారు. జంగారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎస్ఆర్ నిధులు రూ. 10లక్షలతో ఏర్పాటు చేసిన డిజిటల్ గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ లైబ్రరీలో నిశ్శబ్ధంతో కూడిన వాతావరణం కలిగి ఉండటం వల్ల విద్యార్థులు పుస్తక పఠనానికి శ్రద్ధ వహిస్తారన్నారు. తద్వారా మంచి విజ్ఞాన శక్తిని పొందుతారన్నారు. ప్రస్తుత సమాజంలో మొబైల్ ఫోన్లకు, టీవీలపై ఆధారపడి విద్యార్థులు ఉన్నారని, వీటి నుంచి వారిని గ్రంథాలయ పఠనానికి మార్చడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. జీలుగుమిల్లి బాలుర వసతి గృహంలో కలుషిత ఆహారం ఘటనపై ఆయన స్పందిస్తూ దీనిపై పూర్తి విచారణకు జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్య వేణిని పంపడం జరిగిందన్నారు. కలుషిత ఆహారానికి సంబంధించిన శాంపిల్స్‌ను పైకి పంపడం జరిగిందన్నారు. శాంపిల్స్ పరీక్షల నివేదిక ఆధారంగా విచారణ చేపట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, డీఈవో ఎస్.అబ్రహం, ప్రధానోపాధ్యాయులు కేవీఎస్‌వీ.లోవకుమారి, ఐటీడీఏ డీడీ నాయుడు, మండల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉన్నత స్తానం పొందిన మహిళలను ఆదర్శంగా తీసుకోండి.



అత్తిలి - ఫిబ్రవరి 21( ప్రభాత వార్త ): ఉన్నత స్తానం పొందిన మహిళలను స్ఫూర్తిగా తీసుకుని బాలికలు విద్యావంతులు కావాలని తేతలి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కెవి . రంగయ్య అన్నారు. పాఠశాలలో భేటీ బచావో భేటీ పడావో ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముగ్గురు ఆడపిల్లల తండ్రి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఎస్. రామకృష్ణ ను సన్మానించారు. విద్యార్థులు వంద మంది ప్రముఖ మహిళల చిత్ర పటాలను ప్రదర్శించారు. ప్రముఖుల వేషధారణలతో అలరించారు. ఉపాధ్యాయుడు బిఎం . గోపాల రెడ్డి పి గంగాభవాని , కె . పుల్లారెడ్డి జి . సుధారాణి , యు. అనురాధ , రామకృష్ణ , ప్రశాంతి ప్రకాశరావు , బుచ్చయ్య, రాజకుమారి , దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

### తణుకు ఆర్టీసీ డిపో లో డయల్ యువర్ డిఎమ్ కార్యక్రమం.

అత్తిలి - ఫిబ్రవరి 21( ప్రభాత వార్త ): తణుకు ఆర్టీసీ డిపో లో డయల్ యువర్ డిఎమ్ కార్యక్రమం 22 మధ్యాహ్నం 11గంటల నుండి 12గంటల వరకు జరుగుతుందని డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ తెలిపారు. కొత్తగా ప్రవేశపెట్టిన హైదరాబాద్ స్లీపర్ వెన్నెల సర్వీసు, తణుకు - తిరుపతి, తణుకు - విజయవాడ సర్వీస్ లపై తమ సూచనలు, ఫిర్యాదులు తెలియపరచాలని కోరారు. తణుకు డిపో పరిసర ప్రాంత ప్రయాణికులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు,99592 25484 నెంబర్ కి ఫోన్ చేసి మరింత మెరుగైన సేవలు అందించే నిమిత్తం సలహాలు, సూచనలు ఇచ్చి డిపో అభివృద్ధి కి సహకరించాలని డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ కోరారు.

### జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే నిమ్మల



పాలకొల్లు ప్రభాతవార్త : పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ గా నూతన బాధ్యతలు తీసుకున్న సుమిత్ కుమార్ ను పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు కలిసి పుష్పగుచ్ఛమును అందించి అభినందించారు.. బుధవారం ఆయన కార్యాలయానికివెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు.. ఆయనతో కొద్దిసేపు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విషయంలో సహకరించాలని కోరారు

## ఏరియా ఆసుపత్రిలోనే అన్ని వైద్య సేవలు - చీఫ్ విప్ ప్రసాద్ రాజు



నరసాపురం. ప్రభాతవార్త : ఇకపై అన్ని వైద్య సేవలు నరసాపురం ఏరియా ఆస్పత్రిలోనే అందుబాటులో ఉంటాయని, ప్రజల సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో డా. ఆర్ సుప్రియ అధ్యక్షతన అభివృద్ధి సలహా సంఘం సమావేశం మంగళవారం నాడు జరిగింది. ఈసమావేశమునకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మరియు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి .ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి యొక్క పనితీరు పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా వైద్యులకు సిబ్బందికి ఆయన పలు సూచనలు జారీ చేశారు. 50 పడకలుగా ఉన్న ఏరియా ఆసుపత్రిని 100 పడకలు గా అభివృద్ధి చేయడం జరిగిందని ఆయన అన్నారు. వైద్యులను పూర్తిస్థాయిలో భర్తీ చేసామన్నారు. దానికి అనుగుణంగా ప్రజలకు వైద్య సేవలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని ఆయన సూచించారు. ముందుగా ప్రతి వార్డును క్షుణ్ణంగా ఆయన పరిశీలించారు. వైద్య సేవలపై వైద్య లను రోగులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య సిబ్బంది సమాచారంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆయన అన్నారు. అనంతరం నూతనంగా నిర్మించిన బ్లాక్ లో గైనాకాలజీ విభాగము నకు సంబంధించిన రెండు ఆపరేషన్ థియేటర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై అన్ని వైద్య సేవలు నరసాపురం ఏరియా ఆసుపత్రిలోనే చేయడం జరుగుతుందని బయట ఆసుపత్రికి వెళ్ళవలసిన అవసరం లేదని తెలిపారు. పూర్తిస్థాయిలో ఏరియా ఆసుపత్రి సేవలను అందించటం జరుగుతుందని అన్నారు. 50 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా



ప్రారంభించుకున్నామని అన్నారు. 18 మంది వైద్యులను పూర్తిస్థాయిలో భర్తీ చేయడం జరిగిందని చెప్పారు. గైనాకాలజీ, ఆర్థోపెటిక్ విభాగాలకు సంబంధించిన ఆపరేషన్లు ఇక్కడ జరుగుతాయని అన్నారు. గుండె నొప్పికి ప్రాథమికంగా చేయవలసిన రూ 20 వేలు ఖరీదు అయినా త్రో%శీ%బోసిస్ ఇంజక్షను నరసాపురం ఏరియా ఆసుపత్రిలో అందుబాటు లోకి ఉంచామని ఉచితంగా చేయడం జరుగుతుందని అన్నారు. షుగరు, బీపీకి సంబంధించిన హెచ్ పి ఏ కొత్త టెక్నాలజీ టెస్టులు ఏర్పాటు చేయనున్నట్లు అన్నారు. ఈ ఆసుపత్రిలో



త్వరలో డయాలసిస్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కొత్తగా నిర్మించిన బ్లాక్ లో గైకానాలజిస్ట్ సంబంధించిన వైద్య సేవలు పాత బ్లాక్ లో జనరల్ సంబంధించిన వైద్య సేవలు జరుగుతాయని అన్నారు. గతంలో సరైన వైద్య సైదుపాయాలు లేక ప్రజలు ఇతర ప్రాంతాలకు వైద్యం కొరకు వెళ్లడం జరిగేదని, ఇకపై నరసాపురం ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో ఆధునిక పరికరాలు, వైద్యులు అందుబాటులో ఉన్నారన్నారు. ఇక్కడ ప్రజలు వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బయట ప్రాంతాల నుండి వచ్చే వారికి కూడా పురుడు పోసుకునే విధంగా ఈ ఆసుపత్రి పనితీరును మెరుగుపరచడం జరిగిందని అన్నారు. పూర్తి స్థాయిలో వైద్య కల్పించి రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆరోగ్యశ్రీ పథకంపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఆరోగ్య మిత్రాలు పనితీరును మెరుగు పరుచు కోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి డా.ఆర్ సుప్రియ, ఆస్పత్రి కమిటీ సభ్యులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, జడ్పిటిసి బొక్కా రాధాకృష్ణ, కౌన్సిలర్ జిల్లెల్ల దిలీప్,మైలా బత్తుల శ్రీను. వైద్యులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని గెలిపిస్తే అవినీతి లేని అభివృద్ధి ఖాయం.

## ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్.

ఆగిరిపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త. :ఆగిరిపల్లి మండలంలో జబర్దస్త్ టీం, సినీ గాయకులతో కూడిన బృందం బిజెపి తరఫున ప్రచారం చేస్తూ సందడి చేశారు. బుధవారం మండలంలోని వట్టిగుడిపాడు ఆగిరిపల్లి గొ ల్లగూడెం, పాత ఈదర గ్రామాల్లో పర్యటించి మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి గారపాటి సీతారామాంజనేయ చౌదరి తపన ఫౌండేషన్ ద్వారా గత 16 సంవత్సరాలుగా చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను వివరించారు. జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు బాబి వినోదిని ఇమ్మానుయేల్ లు కామెడీ షో తో సినీ గాయని గాయకులు వినూత్న అరుణ్ కౌండిన్య లు సినీ పాటలు పడి అలరించారు తపన ఫౌండేషన్ ద్వారా సొంత నిధులతో పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు మంచినీటి ట్యాంకర్లు మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణ శిబిరాలు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న బిజెపి నేత గారపాటి చౌదరిని గెలిపించుకుంటే అవినీతి లేకుండా అభివృద్ధి చేస్తారని ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. బిజెపి పథకాలపై గాయపడి చౌదరి సేవలు పై ప్రశ్నలు అడిగి సమాధానం చెప్పిన



వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ జి ఆర్ కె రంగారావు మండల బిజెపి అధ్యక్షులు కొవ్వలి బాబురావు మండల ప్రధాన కార్యదర్శి మట్టా సత్యనారాయణ ఉపాధ్యక్షులు మగలాడి వెంకటేశ్వరరావు కిసాన్ మోర్చ అధ్యక్షులు స్వామి ప్రజలు పాల్గొన్నారు.

# వాలంటీర్ల వ్యవస్థ ద్వారా పారదర్శక పరిపాలన

## శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు.

ఆగిరిపల్లి ఫిబ్రవరి 21: మండలంలో వరుసగా నాలుగో ఏడాది వాలంటీర్లకు అభినందన కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మేకావెంకట ప్రతాప్ అప్పారావు పాల్గొని మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఉండాలంటే మరొకసారి జగన్ గెలిపించుకోవాల్సిన అవసరం మనందరి పైన ఉందన్నారు. వృద్ధులకు పెన్షన్ ఇంటికి వచ్చి ఇవ్వటం ఈ ప్రభుత్వం సాధ్యమైంది అన్నారు. గతంలో జన్మభూమి కమిటీలు ద్వారా సొంత వారికే పెన్షన్ ఇచ్చేవారని, నేడు వాలంటీర్లు ద్వారా అర్హులందరికీపెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. వాలంటీర్లు వందనం కార్యక్రమంలో వారు చేసిన సేవలకు ఉత్తమ గ్రామ సచివాలయ వాలంటీర్లకు సేవా మిత్రా సేవారత్న సేవా వజ్ర అవార్డులను ప్రధానం చేయడం



జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ అధ్యక్షులు పల్లగాని నరసింహారావు, జడ్పిటిసి వీరబాబు ఎంపీపీ అనూష జేఏసీ కన్వీనర్ భాస్కర్ ప్రసాద్ తదితరనాయకులు పాల్గొన్నారు.

# నవరత్నాలు సరే అభివృద్ధి సంగతేంటి

## - మద్యం ద్వారా లక్షా 25వేల కోట్లు దోపిడి - మాజీ మంత్రి పార్థసారథి ధ్వజం

చాట్రాయి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త : నవరత్నాల పేరుతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఖాతాల్లో సొమ్ము జమ చేశామని గొప్పగా చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంపూర్ణ మధ్య నిషేధం చేస్తానంటూ 1,25,000 కోట్ల రూపాయలు దోపిడీకి పాల్పడ్డారని పెనమలూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రస్తుత తెలుగుదేశం పార్టీ నూజివీడు నియోజకవర్గ ఇన్చార్జ్ కొలుసు పార్థసారథి ఆరోపించారు. నూజివీడు నియోజకవర్గం ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన ఆయన బుధవారం మొట్టమొదటిసారిగా చాట్రాయి మండలానికి విచ్చేశారు. చాట్రాయి మండల తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ నవరత్నాలు వల్ల ప్రజలకు కొంత మేర మేలు జరిగిన మాట వాస్తవమేనని అయితే అభివృద్ధిని విస్మరించటం వల్ల రాష్ట్రం దుర్భర పరిస్థితికి దారితీసిందని చెప్పారు. గతంలో క్వార్టర్స్ సేసా 50 రూపాయలు ఉండగా ఇప్పుడు 200 చేశారని వైసీపీ నాయకులే మద్యం తయారు చేసి ప్రజల నుండి డబ్బు కొల్లగొట్టారని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ జరగలేదని నవరత్నాల్లో పేరుతో ఇచ్చిన డబ్బు జగన్మోహన్ రెడ్డిని తిరిగి గెలిపిస్తుంది అని భ్రమలో ఉన్నారని ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని అందుకే రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించే సత్తా ఉన్న చంద్రబాబు నాయుడుతో కలిసి పని చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును అధికారంలోకి రాగానే నిండు శాసనసభ సాక్షిగా అప్పటి ఇరిగేషన్ శాఖ మంత్రి ఏడాదిలో పూర్తి చేస్తానని ప్రగల్బాలు పలికారని ఇప్పటికీ ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని నిలదీశారు. అంతేకాకుండా చాట్రాయి మండలానికి సంబంధించి చింతలపూడి ఎత్తిపోతల పథకం ఫేస్ టు పనులు రివర్స్ టెండరింగ్ పేరుతో నిలిపివేయడం వల్ల ఈ ప్రాంతం కరువు కాటకాలకు గురి కావలసిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. అంతేకాకుండా పిట్టలవారిగూడెం సమీపంలో ఎత్తి పోతల పథకం పై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడం వల్ల ఈ ఏడాది పంటలు ఎండిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధికి దూరంలో ఐదు సంవత్సరాలు పరిపాలన సాగించడం వల్ల తాను పూర్తిగా విరక్తి చెంది అభివృద్ధి కోసం ఆరాటపడే చంద్రబాబు వైపు అడుగులు వేయడానికి సిద్ధమైనట్లు స్పష్టం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నాయకులు నిత్యం నలభై సంవత్సరాల అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడును అనేక రకాలుగా దుర్భాషలాడుతూ ఉంటారని ఆయన చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని నిలదీస్తూ ఉంటారని ఆయన చేసిన అభివృద్ధిని చూసే నాడు చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేస్తే ఆంధ్ర



రాష్ట్రంలోనే కాకుండా తెలంగాణతో పాటు జాతీయస్థాయిలో ప్రపంచ స్థాయిలో ఉద్యమాలు నిర్వహించాలని ఇప్పటికైనా ఆయన స్థాయి ఏంటో తెలుసుకోవాలని హితవు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా సంక్షోభంలో ఉందని ఉద్యోగస్తులకు 20వ తేదీ వరకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉందని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ది ఒంటెద్దు పోకడని సలహాదారులు ఉన్న జీతాలకే పరిమితమయ్యారని నియోజకవర్గల వారీగా సమీక్ష నిర్వహించి అక్కడున్న పరిస్థితులు తెలుసుకునే మనస్తత్వం అతనికి లేకపోవడం వల్ల నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి చేయలేకపోయామని ఆయన తెలియజేశారు. చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని జగన్మోహన్ రెడ్డి మూడు రోజులను అసలు రాజధాని లేకుండా చేశారని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంత ప్రజానీకానికి కూడా ఈ ఐదేళ్లలో జరిగిన అవినీతి పరిపాలన గురించి అందరికీ తెలుసని ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి విజయం దిశగా దూసుకు వెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని ఆయన అన్నారు. గ్రూపు తగాదాలను పక్కనపెట్టి గెలుపే లక్ష్యంగా పనిచేస్తే రాబోయే రోజుల్లో ఈ మండలాన్ని నందనవనంగా ఎందుకు అవకాశం వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరిడి చిట్టిబాబు అధ్యక్షత వహించగా నూజివీడు నియోజకవర్గ నాయకులు పర్వతనేని గంగాధర్, అట్లూరి రమేష్, అక్కినేని చందు, ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మందపాటి బసవరెడ్డి, ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, బొట్టు రామచంద్రరావు, పానుగళ్ళ కోటేశ్వరరావు, కందుల కృష్ణ, అత్తులూరి శ్రీనివాసరావు, తల్లాడ శ్రీనివాసరావు, పలగాని దుర్గారావు, మాదాసు చంద్రకళ, ఊట్ల ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి మండలంలో పర్యటించిన

## ఏలూరు ఎంపీ ఆశావాహులు గోరుముచ్చు గోపాల్ యాదవ్.

చింతలపూడి ప్రభాతవార్త ఫిబ్రవరి 21: పార్లమెంట్ నాయకులు శ్రీ గోరుముచ్చు గోపాల్ యాదవ్ చింతలపూడి నియోజకవర్గం, చింతలపూడి మండలం లో ఉన్న గ్రామాలలోని తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలచి తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ల విజయానికి అందరూ కలిసి పనిచేయాలి అని చంద్రబాబు నాయుడు గారి నీ ముఖ్యమంత్రి చేయాలి అని కోరారు తెలుగుదేశం జనసేన పార్టీ ల ఆధ్వర్యం లో చింతలపూడి నియోజకవర్గం లో రోడ్లు వేయాలి అని చేస్తున్న రిలే నిరాహారదీక్షలు శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. చింతలపూడి పట్టణంలో గల ముస్లీం యూత్ అధ్యక్షులు సయ్యిద్ మహబూబ్ నాయకత్వం లో ముస్లీం సోదరులను కలచి వారి యొక్క స్థితి గతులను తెలుసుకొన్నారు చింతలపూడి,చెట్టివారిగుడెం ,సుబ్బారాయుడు గూడెం, నామవరం, పట్టాయగుడెం, వెంకటాపురం, వెంకటాద్రి గూడెం కాంతంపాలెం, గనిజర్ల, కొత్తగూడెం,రాఘవాపురం, యందపల్లి, లింగగుడెం గ్రామాల లో పర్యటించి తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు ను కలవటం జరిగినది సూరనెని సత్యంబాబు, సూరానేని గోపీనాథ్ నామవరం



సర్పంచ్ జరబాల వెంకటేశ్వరరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు చేదరాల మధుబాబు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఆది జగన్,%ణతీ% ఖాదర్ వలీ, ఉపేంద్ర, పాలేటి ప్రసాద్ మాజీ సర్పంచ్ మాదాసు శ్రీనివాసు, చింతం విష్ణు, తోట విష్ణుమూర్తి, పోలిశెట్టి ఈశ్వరుడు, వాసు, తోర్రపాటి రామ్మూర్తి నాయకులు కార్యకర్తలు అభిమానులు నీ కలవడం జరిగింది

### చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి గా రావాలని పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు

లింగపాలెం ప్రభాతవార్త ఫిబ్రవరి 21: చింతలపూడి నియోజకవర్గం లోని పలు దేవాలయాలను సందర్శించి ఆ భగవంతుడి ఆశీస్సులు తీసుకొని చంద్రబాబు నాయుడు గారు మళ్ళీ ముఖ్యమంత్రిగా రావాలని పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి వారి శ్రమను గుర్తించి ఇన్చార్జిగా అనౌన్స్ చేసినందుకు పార్టీ నాయకులకి చంద్రబాబు గారికి లోకేష్ గారికి అచ్చం నాయుడు గారికి పవన్ కళ్యాణ్ గారికి ఇతర నియోజకవర్గ, మండల గ్రామస్థాయి నాయకులకు కార్యకర్తలందరికీ తమ శుభాకాంక్షలు కృతజ్ఞతలు తెలియజేసిన చింతలపూడి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి సొంగ రోషన్ కుమార్



# డీఈవో ఆకస్మిక తనిఖీ



జీలుగుమిల్లి, ఫిబ్రవరి-21, ప్రభాతవార్త: మండల కేంద్రం జీలుగుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ అబ్రహం మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస రావు తో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అబ్రహం మాట్లాడుతూ 6, 9 తరగతుల విద్యార్థుల నుండి సిలబస్, పరీక్షలు సన్నద్ధం గురించి ఆరా తీశారు. పాఠశాలలో 360 మందికి 70 మంది విద్యార్థులు గైర్హాజరు కావడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరపై దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-02 బుచ్చయ్య, ప్రధానోపాధ్యాయురాలు చంద్రావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సరిహద్దు చెక్ పోస్ట్ ను పరిశీలించిన డి.ఎస్.పి



జీలుగుమిల్లి, ఫిబ్రవరి-21, ప్రభాతవార్త: మండలంలోని తాటియాకుల గూడెం రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టును పోలవరం డిఎస్పి సురేష్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం, ఇసుక, అక్రమ రవాణా పై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. చెక్ పోస్ట్ లో సిబ్బందిని పెంచుతామని తెలిపారు. వాహనాల తనిఖీలు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం జీలుగుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. డీఎస్పీ వెంట స్థానిక ఎస్సై చంద్రశేఖర్ ఉన్నారు.

### ఘనంగా పది విద్యార్థుల వీడ్కోలు సభ



జీలుగుమిల్లి, ఫిబ్రవరి-21, ప్రభాతవార్త: మండలంలోని బర్రింకలపాడు గిరిజన గురుకుల బాలుర పాఠశాల పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులను ఘనంగా వీడ్కోలు పలికారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు బాగా చదివి ఉత్తీర్ణత కావాలని కోరారు. విద్య ఒక్కటే వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని అన్నారు. అంతకుముందు తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు గుర్తుగా బహుమతులు అందజేసి ఆప్యాయతలు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డా. బుడితి పెద్దిరాజు, ఎంఈఓ-02 బుచ్చయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన శివరామరాజు

ఉండి. ఫిబ్రవరి21. ప్రభాత వార్త : జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ను ఉండి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు వేటుకూరి వెంకట శివరామరాజు బుధవారం భీమవరంలో మర్యాదపూర్వకంగా కలిశారు.



పుష్పగుచ్చం మెమొంటోను దుస్సాలువ కప్పి అభినందించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న సార్వత్రిక ఎన్నికలలో జనసేన, తెలుగుదేశం పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు . రాష్ట్రంలో రాక్షస నియంత పాలనకు ప్రజలు చర్మ గీతం పాడుతారని పేర్కొన్నారు. ఉండి నియోజకవర్గ ప్రజలకు శివా స్వచ్ఛంద సంస్థ అధినేత శివరామరాజు చేసిన సేవలు మరువు రానివని కితాబ్ ఇచ్చారు. ప్రజాదారణ ప్రజల ఆదరభిమానాలు శివరామరాజుకు మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు . శివరామరాజు లాంటి ప్రజాదారణ కలిగిన వ్యక్తులు రాష్ట్రంలో చాలా అరుదుగా ఉంటారని తెలిపారు. ప్రజాదరణ, ప్రజల మన్ననలు ఉన్న శివరామరాజును పార్టీ తప్పక గుర్తిస్తుందని పేర్కొన్నారు. శివరామరాజు ప్రజలకు చేసిన సేవలు తనకు దీవెనలు అని తెలిపారు. అనంతరం పవన్ కళ్యాణ్, శివరామరాజు రాజకీయ విషయాలపై సంభాషణలు చేసినట్లు విశ్వాసనీయ సమాచారాన్ని బట్టి తెలుస్తుంది.

### జిల్లాలో పర్యటించిన నాబార్డ్ అధికారుల బృందం : కౌలు రైతుల సమస్యలపై అధ్యాయనం



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలో కౌలు రైతులకు రుణాలు మంజూరు, కౌలు కార్డులు పంపిణీ జరిగిన విధానాన్ని, కౌలు రైతులకు ఎదురవుతున్న సమస్యలను తెలుసుకోవడానికి బుధవారం ముంబాయి నుండి నాబార్డ్ అధికారుల బృందం ఏలూరు జిల్లాకు రావడం జరిగిందని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై.రామకృష్ణ తెలిపారు. ఈ బృందంలో నాబార్డ్ ప్రధాన కార్యాలయ మేనేజర్లు బెంజిమెన్ థామస్, అరవిందకుమార్, కన్సల్టెంట్ ప్రణవ్ ఖత్రి, నాబార్డ్ ఎపి ఎజిఎం సమరక్ మెహంతి, ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయశాఖ అధికారి కార్యాలయ సిబ్బందితో పెదవేగి మండలం కొప్పాక గ్రామంను సందర్శించి అక్కడి చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు పరిధిలోని కౌలు రైతులతో ముఖాముఖి నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సమస్యలను తెలుసుకోవడానికి ప్రయత్నించి, ఆ సమస్యలను ఎలా పరిష్కరించాలి అనే దానిపై విధివిధానాలను ప్రభుత్వానికి సుచిస్తామని వారు తెలియజేశారన్నారు. అనంతరం కొప్పాక బ్యాంక్ నందు కౌలుదారులకు రుణాలు మంజూరు చేసిన విధానాన్ని వారి పరిశీలించడం జరిగిందని రామకృష్ణ తెలిపారు. ఈ బృందంతోపాటు నాబార్డ్ డిడిఎం అనీల్ కాంత్, ఎల్డిఎం డి.నీలాద్రీ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై. రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

# వీరభద్రస్వామికి పట్టువస్త్రాలు సమర్పణ



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానం నుంచి బుధవారం కామవరపుకోటలో వేంచేసియున్న శ్రీభద్రకాళి సహిత శ్రీవీరభద్రస్వామి వారి దేవాలయంలో స్వామివారి కళ్యాణోత్సవాలు జరుగుతున్న సందర్భంగా పట్టువస్త్రాలు, పూజా సామాగ్రిని అందజేశారు. మద్ది దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కీసరి సరిత విజయభాస్కర్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులు, ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, ధర్మకర్త చిలుకూరి సత్యనారాయణరెడ్డి, పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు, అర్చక స్వాములు వీరభద్రస్వామి వారి దేవాలయానికి అందజేశామని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

# ప్రతిభలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూలులో బుధవారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు భాసా ఔన్నత్యాన్ని చాటే విధంగా విద్యార్థులు కవులు, తెలుగు తల్లి, శ్రీకృష్ణదేవరాయల వేషధారణలో కనువిందు చేశారు. ప్రిన్సిపల్ కాసర లక్ష్మీసరోజారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సుభాష్‌రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు పూర్ణిమాదేవి, వెంకటశ్రావు, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ సరోజారెడ్డి మాట్లాడుతూ తెలుగుకు రాను రాను ఆదరణ తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సుభాష్‌రెడ్డి



మాట్లాడుతూ తెలుగు భాషలో గొప్పగొప్ప రచనలు చేసిన మహాపండితుల గురించి వివరించారు. కమ్మని తెలుగు గేయాలను మహిళ శ్రావ్యంగా ఆలపించారు.

# పరామర్శ



జీలుగుమిల్లి, ఫిబ్రవరి-21, ప్రభాతావార్త: మండల కేంద్రం జీలుగుమిల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నేలటూరి లక్ష్మి (83) ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో లక్ష్మీ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు పైదా పోతురాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాల సీతారాముడు పరామర్శించి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మండలంలో కాంగ్రెస్ వీరాభిమానిగా ఉన్న లక్ష్మి అనారోగ్య కారణాలతో మృతి చెందడం బాధాకరం అన్నారు. లక్ష్మీ కుటుంబానికి అండగా ఉంటామని వారు తెలిపారు. గ్రామంలో మంచితనానికి మారుపేరుగా, తలలో నాలుకలా ఉండే లక్ష్మి చిరస్మరణీయురాలు అని కొనియాడారు. ఆమె మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం ఎస్టీ సెల్ నాయకులు కుటుంబరావు, కట్ట శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



మొగల్తూరు మండలం ఎస్ ఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టి నరసాపురం చీఫ్ విప్ నివాసంలో ముదునూరి ప్రసాదరాజు ని మర్యాదపూర్వకంగా కలిసిన కె. వెంకట రమణ. ప్రభాతవార్త

# రంగసాయి, పద్మావతికి జాతీయ ప్రతిభా పురస్కారం

భీమవరం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ సౌజన్యంతో ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో రాజమండ్రిలో నిర్వహించి గోదావరి కళా దర్బార్ లో భీమవరంకు చెందిన విశిష్ట సేవాతత్పరులు కొయ్యాన పద్మావతి, చెరుకువాడ రంగసాయికి జాతీయ ప్రతిభ పురస్కారాన్ని అందించారు. మాతృ భాష, సామాజిక సేవ వారి చేస్తున్న సేవలకుగాను కొయ్యాన పద్మావతికి గోదావరి కీర్తి పురస్కారం, చెరుకువాడ రంగసాయికి జాతీయ ప్రతిభ పురస్కారాన్ని బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లబోయిన వేణు గోపాలకృష్ణ, ఫిలాంత్రోఫిక్ సొసైటీ అధ్యక్షులు అద్దంకి రాజా చేతులమీదుగా అందించారు.

### ఐ టి డి పి అధ్యక్షులు యశోద కృష్ణని పరామర్శించిన శివరామరాజు



ఉండి. ఫిబ్రవరి 21. ప్రభాతవార్త. : నర్సాపురం పార్లమెంటు ఐ టి డి పి అధ్యక్షులు కలుగొట్ల వాసి యశోద కృష్ణపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి అత్యాయత్నం నీకి పాల్పడిన వ్యక్తిని తక్షణమే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శివ స్వచ్ఛంద సంస్థ అధినేత మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు డిమాండ్ చేశారు. బుధవారం కలిగొట్ల గ్రామంలో యశోద కృష్ణ పరామర్శించి దాడి జరిగిన తీరును, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ వైసీపీ పాలనలో టిడిపి నాయకులు పై దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తి స్వేచ్ఛకు విఘాతం కలుగుతుందన్నారు . దుండగులు పేట్రేగిపోతున్నారని పేర్కొన్నారు. టిడిపి శ్రేణులకు భద్రత లేకుండా పోయిందని విమర్శించారు. యశోద కృష్ణ పై దాడికి పాల్పడిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు . పరామర్శించిన వారిలో మాజీ ఏఎంసీ చైర్మన్ సాయిరాజ్ సాంబశివరాజు ఎంపీటీసీ రుద్రరాజు సత్యనారాయణ రాజు, యువరాజు. గ్రామ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### వాలంటీర్లను సత్కరించిన నరసింహారాజు, ప్రజాప్రతినిధులు...



ఉండి. ఫిబ్రవరి21. ప్రభాతవార్త : వాలంటీర్లు అందిస్తున్న సేవలు అమోఘమైనవని వారి సేవలను గుర్తించి ప్రభుత్వం వారిని సత్కరించడానికి ముందుకు వచ్చిందని వైయస్సార్సీపీ ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ పి.వి.ఎల్. నరసింహా రాజు తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని కలుగొట్ల, పాందువ, ఉప్పులూరు, ఎండగండి, కోలమూరు ,పాములపర్రు, ఉండి, గ్రామాలకు చెందిన వాలంటీర్లకు సేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్రం, పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. ఆయా గ్రామాల వాలంటీర్లను మెమెంటోలతో, దుస్సాలు వాలతో అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పరిషత్తు అధ్యక్షులు ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు అధ్యక్షత వహించారు. ఈ సభను ఉద్దేశించి నరసింహారాజు మాట్లాడుతూ గ్రామాలలో వాలంటీర్లు అందిస్తున్న సేవలు అమోఘమైన వి అన్నారు. వారి సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. తక్కువ వేతనంతో ఎక్కువ సేవల చేస్తున్నారు అని పేర్కొన్నారు. ప్రభుత్వం వారి సేవలకు తగిన ప్రతిఫలం రానున్న కాలంలో ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాలలో ప్రజలకు మరిన్ని సేవలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. శ్రీహరి నారాయణరాజు మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. వారి సేవలను ప్రభుత్వం, ప్రజలు గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రణస్థల కనకదుర్గ మహంకాళి, మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయరాజు, గ్రామ సర్పంచులు కేసన్న శాంతి కుమారి బలుసులరావు, కమతం సౌజన్య బెనర్జీ, గోగుల్మండ చిన్న కృష్ణమూర్తి, పిన్నమరాజు నాగలక్ష్మి, పార్వతి రామకృష్ణంరాజు ఉండి ఉపసర్పంచ్ గుట్టుముక్కల కళ్యాణ వర్మ, బుల్లిబిల్లి అచ్చారావు, బొచ్చ ఆచారం, ఏడిద వెంకటేశ్వరరావు, బదుగు బాలాజీ , రాయి సతీష్, సురవరపు వెంకటాచార్యులు, అంగర రాంబాబు, నక్క చెన్నకేశవరావు, దానం సాగర్, పైడియా అనే ముసలయ్య, నక్క చెన్నకేశవరావు, సుందర కుమార్, నాగేశ్వరరావు, దొరబాబు, భోగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రునికి పట్టు వస్త్రములు అందజేత



కామవరపుకోట, ఫిబ్రవరి 21, ప్రభాత వార్త .: కామవరపుకోటలోని శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని జంగారెడ్డిగూడెం మండలం గురువాయి గూడెం శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి క్షేత్రం నుండి పట్టు వస్త్రములు, తలంబ్రాలు, పుష్పములను బుధవారం ఉదయం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మద్ది క్షేత్రం నుండి పట్టు వస్త్రములతో వచ్చిన ఆలయ చైర్మన్ కేసరి సరితమ్మ, ఈవో కొండలరావు లకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మద్ది ఆలయ చైర్మన్ సరితమ్మను వీరభద్ర స్వామి వారి ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ ల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ సభ్యులు,అర్చకులు పాల్గొన్నారు.

### చింతలపూడి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా సోంగా రోషన్ కుమార్

చింతలపూడి ప్రభాతవార్త ఫిబ్రవరి 21: తెలుగు దేశంపార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశా ను సారం చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జిగా సొంగ రోషన్ కుమార్ నియమించడం జరిగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చం నాయుడు తెలిపారు



# విద్యార్థులకు పరామర్శ



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జీలుగుమిల్లి గిరిజన సంక్షేమ వసతి గృహంలో ఫుడ్ పాయిజన్‌కు గురై జంగారెడ్డిగూడెం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను బుధవారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు ఎం.జీవరత్నం, మండల కార్యదర్శి ప్రభాకరరావులు పరామర్శించారు. స్కూల్ హెచ్‌ఎం, వార్డెన్, హాస్టల్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని, సస్పెండ్ చేయాలని, హాస్టల్ కాంట్రాక్ట్‌ను రద్దు చేయాలని, లేకుంటే విద్యార్థుల తల్లిదండ్రులను ఐక్యం చేసి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసనలు చేపడతామని హెచ్చరించారు. వారి వెంట పి.చంటి, కే.సుబ్బారావు ఉన్నారు.

## చింతలపూడి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా నియమించడం పట్ల టిడిపి శ్రేణులు టపాసులు కాల్చి అభినందనలు



లింగపాలెం ప్రభాతవార్త ఫిబ్రవరి 21: చింతలపూడి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గా సొంగా రోషన్ కుమార్ నియమించడం పట్ల లింగపాలెం టిడిపి శ్రేణులు టపాసులు కాల్చి అభినందనలు తెలిపారు . టిడిపి ఇన్చార్జ్ సొంగ రోషన్ లింగపాలెం లోఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సత్రమ్మ పేరంటాలు గుడీలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గరిమెళ్ళ చలపతి, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అక్రమాలను ప్రచురించిన మీడియాపై దాడి అమానుషం - మాజీ మంత్రి పితాని



పెనుమంట్ర, ఫిబ్రవరి–21, ప్రభాతవార్త: జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అక్రమాలపై నిజాలను నిగ్గు చేస్తున్న మీడియా సంస్థలపై, ప్రతినిధులపై భౌతిక దాడులకు పాల్పడటం హేయమైన చర్యని మాజీమంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. పెనుగొండ మండలం చినమల్లం లో తన గెలుపు కోసం పాదయాత్ర బుధవారం నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో మీడియాకు ఫోర్త్ ఎస్టేట్ గా ఉందని అటువంటి పత్రికల మీడియా స్వేచ్ఛలను కాలరాస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వానికి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని దేని అన్నారు. మీడియా సంస్థలకే ప్రతినిధులకి భద్రత కల్పించలేని ప్రభుత్వం ప్రజలకు రక్షణ ఎక్కడ కనిపిస్తుందని మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్య రాచరిక ప్రభుత్వం అంటూ ప్రశ్నించారు. అడుగడుగునా ప్రజాభిమానం పూల వర్షం కురిపిస్తూ నీరాజనాలు పలికారు రాబోయేది జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వాన్ని జగన్మోహన్ రెడ్డి ఆగడాలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయని మండిపడ్డారు. త్వరలోనే ప్రజాస్వామ్య పరిరక్షణ లో భాగంగా చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలసి తిరిగి ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఎన్నికల కురుక్షేత్రంలో వైకాపా ప్రభుత్వాన్ని ఓడించటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా సంక్షేమం రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచే దిశగా సంపద సృష్టిస్తారని తద్వారా సంక్షే మా పథకాలు నిర్విరామంగా అమలు వచ్చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండటిడిపి మండల అధ్యక్షుడు వెలిచేటి బాబు రాజేంద్రప్రసాద్, సెక్రెటరీ గుత్తుల లోకేష్ కుమార్, జనసేన మండల అధ్యక్షులు కొండవీటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు యడవెల్లి రహదారికి మోక్షం



కామవరపుకోట, ఫిబ్రవరి–21, ప్రభాతవార్త: కామవరపుకోట మండలం తూర్పు ఎడవల్లి రహదారికి ఇన్నేళ్లకు మోక్షం కలిగింది. అధ్వాన రహదారితో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న ప్రయాణికులు ఎట్టకేలకు ఊపిరి పీల్చుకో పోతున్నారు. కామవరపుకోట నుండి రామన్నపాలెం మీదుగా తూర్పు ఎడవెల్లి రహదారిని రు.4 కోట్లతో నిర్మిస్తున్నట్లు చింతలపూడి మాజీ ఏఎంసీ చైర్మన్ మేడవరపు అశోక్ తెలిపారు. దీనిలో భాగంగా బుధవారం ఉదయం చింతలపూడి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు, జడ్పిటిసి కడిమి రమేష్, మేడవరపు అశోక్ లు ప్రారంభించి, నిర్మాణ పనులను పరిశీలించారు. రహదారి నిర్మాణానికి కృషిచేసిన కోటగిరి శ్రీధర్ ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడూరి రంగబాబు, శేఖర్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన ప్రజాపంథా నాయకులు



వేలేరుపాడు, ఫిబ్రవరి 21 ప్రభాత వార్త : సిపిఐ ఎంఎల్ ప్రజాపందా వేలేరుపాడు మండలం కన్నాయిగుట్ట గ్రామంలో ఖమ్మం జాతీయ మహాసభ సందర్భంగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పోస్టఆవిష్కరణ డివిజన్ నాయకులు కట్టం ముత్యాలరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సిరికొండ రామారావు. గడ్డల ముత్యాలరావు మాట్లాడుతూ ఖమ్మంలో జరుగుతున్న జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని యువకులు మహిళలు రైతులు కార్మికులు పెద్దఎత్తున బహిరంగ సభకు హాజరై బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఒక ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు వీరస్వామి, చంద్ర రావు, సర్పంచ్ కట్టం రాంబాబు ఎంపీటీసీ రత్తమ్మ, సర్పంచ్ రంగమ్మ, సర్పంచ్ సోడె బుచ్చయ్య గ్రామ కమిటీ నాయకులు ఊకె రవి షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## సీఎస్‌టీఎస్‌లో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్‌బాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగు ఉపన్యాసకురాలు వై.సునీత మాట్లాడుతూ తెలుగు భాష అమ్మలాంటిదని, అమ్మను కాపాడుకున్నట్టే మాతృభాషను కాపాడుకోవాలన్నారు. అంతరించిపోతున్న మాతృభాష తెలుగును కాపాడుకోవాలన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాద్‌బాబు మాట్లాడుతూ అన్ని భాషలకు పునాది వంటిది తెలుగు అని, అమ్మ భాషను విడనాడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.మధు, అధ్యాపకులు ఎం.శ్రీనివాసరావు, పి.సన్యాసిరావు, వి.హనుమంతరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాల మహాసేన బలపరిచిన స్వాతంత్ర అభ్యర్థిగా పెద్దిరాజు విలేకరుల సమావేశం



చింతలపూడి – ప్రభాతవార్త :మాల మహాసేన జాతి య అధ్యక్షులు అలగ రవికుమార్ మాల మహాసేన రా ష్ట ప్రధాన కార్యదర్శి సరిపల్లి పెద్దిరాజు 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయుచున్నారని నీతి నిజాయితీ గల వ్యక్తి అందరివాడు అయినా సరిపల్లి పెద్దిరాజు ను గెలిపించాలని కోరారు ఆలగ రవికుమార్ మాట్లాడుతూ పేరుకు రిజర్వేషన్ నియోజకవర్గమైన పెత్తనం మాత్రం అగ్రకుల పెత్తందారులు దే అని ఎమ్మెల్యలను కలవాలన్నా తమగోడు వినిపించాలన్న పెత్తందారులను ప్రసన్నం చేసుకోవాలని ఎమ్మెల్యే గ్రామాల్లోకి రావాలన్నా గ్రామస్థాయిలో పెద్దలకు చెప్పి రావాలని ప్రజలకు ఎమ్మెల్యేలకు ఈ నాయకులు అడ్డు గోడలాగా మారుతున్నారని ఈ పరిస్థితి మారాలంటే మాల మహాసేన బలపరిచిన పెద్దిరాజుగరిని గెలిపించుకోవాలని అప్పుడే మనం గెలిచినట్టు అవుతుందని అలా కాక డబ్బులకుమధ్యానికిఅమూల్యమైన ఓటు అమ్ముకోకుండా ఉంటే సేవచేసేవారు నాయకులవుతారని లేకపోతే పెట్టుబడుదారులు 20 కోట్లు ఖర్చు పెట్టి 200 కోట్లు సంపాదించుకుంటారని ఆయన వివరించారు ఓట్లు వేసే ముందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను గుర్తుకుతెచ్చుకోవాలని కోరారు . అధికార పార్టీ నియమించిన వ్యక్తి ఇప్పటికే దొరల తొత్తుగా మారాడని ఆయన అన్నారు. ఇంకో పార్టీ వ్యక్తి చుట్టూ ఇంకో పెద్ద వర్గం పెత్తనం చేస్తుందని తెలిపారు. మన వ్యక్తి అందరివాడు ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావించే వ్యక్తి సరిపల్లి పెద్దిరాజు మాట్లాడుతూ మీలో ఒకడిని మీ కుటుంబ సభ్యులు గా గత 15 సంవత్సరాలుగా ఫోటోగ్రాఫర్ గా విలేఖరిగా అనేకమైనసమస్యలుపరిష్కరించి ఉన్నానని ఈ నియోజకవర్గంలో పేద దళిత వర్గానికి చెందిన ప్రజలు ఎక్కువ శాతం ఉన్నారని మీకు సేవ చేసే భాగ్యం నాకు కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వరరావు లింగంపాలెం మండల అధ్యక్షులు నియోజకవర్గ బీసీ నాయకులు కోప్పక వెంకటేశ్వరరావు గారు ఎని కె పల్లి రమేష్ మాల మహాసేన జాతీయ కార్యదర్శి గోలె విజయ్ జిల్లా సెక్రెటరీ ఆనంద రాజు మండల అధ్యక్షులు బట్టు బద్రి సామాజికవేత్త వాసి రత్నం మాస్టారు సా యితేజ తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 28న నూతన శిలా విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం




పెనుమంట్ర, ఫిబ్రవరి–21, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఈనెల 28న నూతన శిలా విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన చైర్మన్ చిన్న బాబు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన శిలా విగ్రహమును విగ్రహాలకు ప్రతిష్ట చెందిన తమిళనాడు దగ్గర మహాబలిపురం నుండి, ధ్వజస్తంభం తెనాలి నుండి విగ్రహాలు చేరుకున్నాయని తెలిపారు. శాస్త్రోత్తంగా ఈ విగ్రహాలకు భారీ ఊరేగింపుగా విగ్రహాలను తీసుకొని వచ్చి ఆలయ ప్రాంగణంలో ప్రదక్షించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్వాములు గోవింద మాలలు ఇప్పటికే ధరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పెద్ద ఎత్తున భక్తులు గ్రామ ఆడపడుచులు అందరూ హాజరవుతారని ఆయన తెలిపారు.

## రాష్ట్రంలో నో డౌట్ 175 - ఎంపీ కోటగిరి శ్రీధర్



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్రంలో తిరిగి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని, వైనాట్ 175కు బదులు నో డౌట్ 175 అని ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్ అన్నారు. బుధవారం స్థానిక రాజారాణి కళ్యాణ మండపంలో బుధవారం సాయంత్రం జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం, మండల పరిషత్‌లోని సచివాలయాల్లో వలంటీర్లుగా సేవలందిస్తున్న వారిలో గ్రామ, వార్డు వలంటీర్ల సేవలను సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర పురస్కారాల ప్రదానోత్సవం సందర్భంగా వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈస ందర్భంగా జరిగిన సభకు మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అధ్యక్షత వహించారు. ఎం.పీ శ్రీధర్‌బాబు పాల్గొని ప్రసంగించారు. సమావేశంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, ఎంపీపీ కొదమ జ్యోతి, చింతలపూడి వైసీపీ కన్వీనర్ కంభం విజయరాజు మాట్లాడారు. గుర్వాయిగూడెం వలంటీర్ చుక్కా భువనేశ్వరి ప్రసంగం సభికులను ఆకట్టుకుంది. ఆమెను పలువురు అభినందించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, వైసీపీ నాయకులు మేడవరపు విద్యాసాగర్, పిపిఎన్.చంద్రరావు, పడమటి గిరిబాబు గౌడ్, బీవీఆర్‌చౌదరి, మండవల్లి విజయసారథి, షేక్ అక్బర్, చిటికెల అచ్యుతరామయ్య, పలువురు కౌన్సిలర్లు, ఎమ్పీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితునికి శివరామరాజు ఆర్థిక సహాయం...



ఉండి. ఫిబ్రవరి21. ప్రభాతవార్త: మండల పరిధిలోని కలుగొట్ల గ్రామానికి చెందిన భూపతి రవికుమార్ ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న శివ స్వచ్ఛంద సంస్థ అధినేత, మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు భూపతి రవికుమార్ ను బుధవారం పరామర్శించి ధైర్యంగా ఉండాలన్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల రీత్యా రూ పదివేల రూపాయలను సంస్థ తరపున అందించారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ సంస్థ తరఫున ఏ విధమైన సేవలు చేయడానికైనా తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ప్రజా సేవకు ప్రజా శ్రేయస్కు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ సాయి రాజు సాంబశివరాజు, ఎంపీటీసీ రుద్రరాజు యువరాజు, గ్రామ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, పోత్తూరి పని వెంకట సుబ్రహ్మణ్యం రాజు, రాజ్ మాస్టర్, పొత్తూరి ప్రసాద్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు వందనం కార్యక్రమం



పెనుమంట్ర, ఫిబ్రవరి–21, ప్రభాతవార్త: ఆచంట రామేశ్వర స్వామి వారిసత్రం ప్రాంగణంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. నియోజకవర్గంలోని పోడూరు, ఆచంట , పెనుమంట్ర, పెనుగొండ మండలాల గ్రామ వాలంటీర్లలో ఉత్తమ సేవలు అందించిన గ్రామ, వార్డు వాలంటీర్లకు సేవామిత్ర. సేవారత్న, సేవావజ్ర పురస్కారాలు ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఒక్కొక్కరికి రూ.15,.00, రూ.30.00 వేలు రూ.45.00 వేలు చొప్పున నగదు ప్రోత్సాహాన్ని అందించారు. గ్రామ వాలంటీర్లు ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. అవినీతికి అడ్డుకట్ట వేసి పారదర్శకంగా ప్రజలకు వాలంటీర్లు సేవలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం పార్లమెంట్ ఇంచార్జ్ గూడూరు ఉమాబాల, జడ్పిటిసి కర్రి గౌరీ సుభాషిని, ఎంపీపీ వాసు రెడ్డి, వాలంటర్ల నియోజకవర్గ కన్వీనర్ కర్రి అనురాధరెడ్డి పాల్గొన్నారు.

## ఎం.ఆర్.పి.ఎస్ సభను జయప్రదం చేయండి



పోడూరు, ఫిబ్రవరి–21, ప్రభాతవార్త: ఈనెల 23వ తేదీన తాడేపల్లిగూడెంలో జరగనున్న ఎం.ఆర్.పి.ఎస్ అనుబంధ సంఘాల మహాసభను జయప్రదం చేయాలని ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ రత్నరాజు మాదిగ బుధవారం తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మందా కృష్ణ మాదిగ హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా రత్నరాజు మాదిగ మాట్లాడుతూ ఢిల్లీ కోర్టులో ఎస్సీ రిజర్వేషన్ల కోసం వర్గీకరణ కొరకు మూడు రోజులు పాటు ఏడుగురు సభ్యుల ధర్మాసనం ముందు వాదనలు జరిగియన్నారు. కోర్టు తీర్పును రిజర్వ్ చేయడం జరిగిందన్నారు. తీర్పు వెలువడడానికి ఇంకా రెండు మూడు నెలల సమయం పట్టవచ్చు అని తెలిపారు. మాదిగ మాదిగ ఉప కులాలు 30 సంవత్సరములుగా పోరాడుతున్న పోరాట ఫలితాన్ని రెండు మూడు నెలల్లో చూడబోతున్నాం అని తెలిపారు. కావున మాదిగ మాదిగా ఉపకులాల వారు తప్పక హాజరయ్యి సభలో జయప్రదం చేయాలని కోరారు.

## ప్రజా సమస్యలను ప్రభుత్వానికి వారధిలా ఉన్న పాత్రికేయులపై దాడులు చెయ్యడం పత్రికా స్వేచ్ఛను హరించడమే



కొయ్యలగూడెం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి జగన్ మీడియాపై దాడులకు తెగబడుతున్నారని తేదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గంగిరెడ్ల మేఘాలాదేవి ఆరోపించారు. బుధవారం ఆమె స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేఘాలాదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో హింస పరాకాష్టకు చేరిందన్నారు. వ్యూహాత్మకంగా ఒక్కో వర్గాన్ని టార్గెట్ చేసి భయాందోళనలకు గురి చేస్తున్న జగన్ ప్రభుత్వం మీడియా నైతికస్థయిర్యాన్ని దెబ్బతీసే కుట్రలో భాగంగానే మీడియా ప్రతినిధులపై భౌతిక దాడులకు తెగబడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాప్తాడు సంఘటన మరువక ముందే వైసిపి గూండాలు కర్నూలు ఈనాడు కార్యాలయంపై బరితెగించి దాడి చేయడం రాష్ట్రంలో అధికార పార్టీ నేతల అరాచకత్వానికి, దిగజారిన శాంతిభద్రతలకు నిదర్శనం అన్నారు. ప్రభుత్వ పాలనలోని తప్పుల్ని ఎత్తి చూపుతున్న మీడియాను టార్గెట్ చేసి అత్యంత హేయంగా దాడులు చేయించడం నీచ సంస్కృతికి నిదర్శనం అన్నారు. జగన్ ప్రభుత్వం మీడియా స్వయంప్రతిపత్తిని, భావ ప్రకటనా స్వేచ్ఛను పూర్తిగా హరించడానికి చేస్తున్న ప్రయత్నాలను నియంత్రించడానికి గవర్నర్ జోక్యం చేసుకోవాలన్నారు. మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసులను స్వీకరించి చట్ట ప్రకారం నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వాలంటీర్లే జగనన్న పాలనకు రథసారధులు



పోడూరు, ఫిబ్రవరి–21, ప్రభాతవార్త: వాలంటీర్లే జగనన్న పాలనకు రథసారధులని ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు స్పష్టం చేశారు. బుధవారం తూర్పుపాలెం క్యాంపు కార్యాలయంలో కొడమంచిలి వాలంటీర్లు ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజును బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థ పెట్టి కుల మత వర్గ రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పాలన అందించిన ఏకైక నేత ముఖ్యమంత్రి జగనన్న అని స్పష్టం చేశారు, దేశంలో ఎక్కడలేని విధంగా ఏ ఒక్కరి సిఫార్సు లేకుండా అర్హత ఉంటే నేరుగా ప్రభుత్వ పథకం అందించే ఏకైక వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆచంట మండల సర్పంచ్ ల ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్, వాలంటీర్లు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతరానికి ఆదర్శప్రాయుడు రిటైర్డ్ ఇంజనీర్ పరువు వెంకన్న



పెనుమంట్ర, ఫిబ్రవరి–21, ప్రభాతవార్త : సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య ప్రతిభను కనబరిచిన ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ పరువు వెంకన్న నేటి యువతకు ఆదర్శప్రాయుడని ఆర్ అండ్ బి ఎస్ సి జి జాన్ మోషే అన్నారు. బుధవారం ఉదయం పెనుమంట్ర మండలం పాలమూరులో అంబేద్కర్ నగర్ లో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు అనంతరం జరిగిన పరువు వెంకన్న శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శ్రమజీవుల పరువు రాముడు నాగమ్మ దంపతులకు 1984 లో జన్మించిన పరువు వెంకన్న తమిళనాడులోని గిండి యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదువుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ను మద్రాస్ లో కలిసి ఆయన సూచనల మేరకు వద్ద గ్రామంలో రాత్రి పాఠశాల నెలకొల్చిన దళిత విద్యా వికాసానికి పాల్పడిన మహోన్నత వ్యక్తి పరువు వెంకన్న అన్నారు. విద్యతోనే అట్టడుగు వర్గాల యువతీ యువకులు అభివృద్ధి సాధ్యపడుతుందని ప్రతి ఒక్కరూ పరువు వెంకన్న ని ఆదర్శంగా తీసుకుని తమ పిల్లలను విజ్ఞానవంతులుగా తయారు చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ సి క్వాలిటీ కంట్రోల్ జీవి భాస్కరరావు, ఇంజనీర్లు ఎస్ లోకేశ్వరరావు, ఏ శ్రీకాంత్, డి ఈ ఆర్ అండ్ బి జి సోమశేఖర్, పిట్టా కిషోర్ బాబు, బయ్యే వెంకట్రావు, చింతపల్లి గురు ప్రసాద్, సర్పంచ్ కాకర రాజేశ్వరరావు, విగ్రహ నిర్మాణ కర్త గొల్ల రామకృష్ణ, సంపత్ రావు ,ప్రదీప్ కుమార్, భరత్ కుమార్ ఆర్ అండ్ బి అధికారులు సిబ్బంది దళిత సంఘ నాయకుడు పాల్గొన్నారు.

## చింతలపూడి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సొంగ.రోషన్ కుమార్ ను అధిష్టానం ప్రకటించింది




లింగపాలెం ప్రభాతవార్త ఫిబ్రవరి 21... సొంగ.రోషన్ కుమార్ అనేక సంవత్సరాలుగా మిషన్ హోప్ అనే స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా చింతలపూడి నియోజకవర్గంలోనే కాక ఏలూరు పార్లమెంటు పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఆపదలో ఉన్నవారికి నేనున్నాను అంటూ భరోసా ఇస్తూ... తెలుగుదేశం పార్టీలో కష్టపడుతూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని ప్రజల మనిషిగా గుర్తింపు పొందారు. ముఖ్యంగా కరోనా సమయంలో ఆయన చేసిన సేవలు మరువలేనివి. మిషన్ హోప్ టీం ద్వారా నిత్యావసర సరుకులు, మందులు ఆక్సిజన్, అందించి ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టారు రోషన్ కుమార్. కరోనా సమయంలో జీతాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న ప్రైవేటు పాఠశాలల టీచర్స్, ఆయాలు, ఆటో సోదరులు, మీడియా ప్రతినిధులకు కూడా ఆయన నిత్యావసర వస్తువులే కాకుండా ఆర్థికంగా, ఆదుకున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ఎన్నో.... ఎన్నెన్నో... ఉన్నాయి. అలాంటి వ్యక్తిని చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ గా ప్రకటించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని నియోజకవర్గ ప్రజలు అంటున్నారు. ఈ రోజు ఆయనను ఇన్చార్జ్ గా ప్రకడించడంతో తన స్వంత గ్రామమైన లింగపాలెం మండలం ధర్మాజీగూడెం సాయిబాబా ఆలయం , ఆంజనేయ స్వామి ఆలయాలను దర్శించి, ధర్మాజీగూడెం సెంటర్లో ఉన్న మహాత్ముల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీ గా లింగపాలెం సరమ్మతల్లి ఆలయం, అలాగే సింగగూడెం ధర్మగుండాలమ్మతల్లి ఆలయాలను దర్శించుకుని, చిన్న అన్నవరంగా పిలచుకునే రంగాపురం సత్యనారాయణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడినుండి జంగారెడ్డిగూడెం మండలం, గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకుని జంగారెడ్డిగూడెం స్థానిక నాయకులు కార్యకర్తలను కలుసుకుని పార్టీ విధి విధానాలను గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను చింతలపూడి ఇన్చార్జ్ గా నియమించినందుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి నాయకులు, కార్యకర్తలను కలుపుకుని అందరికీ అందుబాటులో ఉంటూ ముందుకు వెళతానని హామీ ఇచ్చారు. అలాగే అందరం కలసి కష్టపడి చింతలపూడి నియోజకవర్గాన్ని గెలిపించి చంద్రబాబు గారికి బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చింతలపూడి మండలంలో నూతనంగా నిర్మించిన భవనాలు ప్రారంభోత్సవాలు.



చింతలపూడి ప్రభాతవార్త ఫిబ్రవరి 21: చింతలపూడి మండలంలోని మల్లాయిగుడెం గ్రామంలో రైతుభరోసా కేంద్రం, రాఘవపురం గ్రామంలో సచివాలయం, సీతానగరం గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ మరియు రోడ్డు, ఊట సముద్రం గ్రామంలో నూతన బ్రిడ్జి, యర్రగుంట పల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవాల్లో ముఖ్యఅతిధులుగా పాల్గొన్న ఏలూరు ఎంపి కోటగిరి శ్రీధర్ , ఏలూరు పార్లమెంట్ సమన్వయకర్త శ్రీ కారుమూరి సునీల్ కుమార్ , చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కంభం విజయ రాజు చింతలపూడి ఏఎంసీ చైర్మన్జగ్గావారపు. జానికిరెడ్డి గంధం చంటి భోగారావు రాంబాబు రాజేష్ నాయుడు కొప్పుల చింతలపూడి వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు కొప్పులనాగు తదితరులు పాల్గొన్నారు

## న్యాయస్థానాలలో మాతృభాషా దినోత్సవంనాడు రెండు తెలుగు తీర్పులు



భీమవరం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :మాతృభాషా దినోత్సవం నాడు భీమవరం న్యాయస్థానంలోనే కాక, పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న పాలకొల్లు న్యాయస్థానం లో కూడా పౌర వ్యాజ్యములలో (సివిల్ కేసులలో) మాతృ భాష అయిన తెలుగులో తీర్పునిచ్చి మరొక్కసారి తన మాతృభాష అయిన తెలుగు పట్ల కృతజ్ఞత ప్రకటించారు భీమవరం లోని ప్రధాన కనిష్ఠ పౌర న్యాయమూరి (ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి) ఏకా పవన్ కుమార్. పౌరులందరికీ ముఖ్యంగా సదరు వ్యాజ్యములలోని కక్షిదారులకు తమ వ్యాజ్యము ఎందుకు గెలిచామో, లేక ఓడిపోయామో అనేది అర్థం అవ్వాలంటే సాధ్యమైనంత వరకూ తీర్పులన్నీ సంబంధిత ప్రాంతీయ భాషలలోనే ఉంటే బాగుంటుందని తరచుగా అభిప్రాయం వ్యక్తమవుతుండగా, ఈ విషయమై భారత ఉన్నత న్యాయస్థానం కూడా తన తీర్పులను ప్రాంతీయ భాషలలోకి అనువదించి అందిస్తోంది.

# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టాప్ పొజిషన్‌లో జైస్వాల్




డబుల్ సెంచరీతో రికార్డు పాయింట్లు కైవసం

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** తన ఆట తీరుతో అందరినీ ఆకట్టుకుని ఇటీవలే ద్విశతకం సాధించిన స్టార్ క్రికెటర్ యశస్వీ జైస్వాల్ తాజాగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ టెస్ట్ ర్యాంకింగ్స్‌తో తన పాయింట్లను మెరుగుపరుచుకుని టాప్ పొజిషన్ చేరుకున్నాడు. ఈ నేపధ్యంలో టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో 14వ స్థానాలు పైకి ఎగబాకి 15వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. రాజ్‌కోట్ టెస్ట్‌కు ముందు 29వ ర్యాంకులో ఉన్న జైస్వాల్, తాజాగా జరిగిన మ్యాచ్‌లో ద్విశతకాన్ని సాధించి 15వ స్థానానికి ఎగబాకాడు. తాజాగా జైస్వాల్ వద్ద 699 పాయింట్లు ఉన్నాయి. అయితే టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో భారత్ నుండి కేవలం రన్నింగ్ మెషిన్ విరాట్ కోహ్లీ మాత్రమే ఉన్నాడు. ప్రస్తుతం 752 పాయింట్లతో విరాట్ 7వ స్థానంలోఉన్నాడు.

మరోవైపు టీమిండియా సారధి, హిట్ మ్యాన్ రోహిత్ శర్మ ఒక స్థానం ఎగబాకి 12వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. రాజ్‌కోట్ వేదికగా టెస్టుల్లో 88 బంతుల్లోనే సెంచరీ చేసిన ఇంగ్లాండ్ ప్లేయర్ బెన్ డకెట్ 12 స్థానాలు మెరుగుపరుచుకుని 13వ ర్యాంక్‌ను సాధించాడు. ఇక ఇదే వేదికగా సెంచరీ సాధించిన టీమ్ ఇండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా 7 స్థానాలు ఎగబాకి 34వ ర్యాంక్‌ను అందుకున్నాడు.

అయితే ఈ జాబితాలో న్యూజిలాండ్ స్టార్ క్రికెటర్ కేన్ విలియమ్సన్ మాత్రం టాప్ పొజిషన్‌లో ఉన్నాడు. ఇక టెస్టు బౌలర్ల జాబితాలో టీమ్ ఇండియా స్టార్ పేసర్ జస్ప్రిత్ బుమ్రా టాప్ పొజిషన్‌లో ఉండగా, రవిచంద్రన్ అశ్విన్ రెండో స్థానాన్ని సాధించాడు. జడ్డూ 3 స్థానాలు ఎగబాకి 6వ ర్యాంకుకు చేరుకున్నాడు. ఇలా టాప్ 10లో ముగ్గురు భారత్ బౌలర్లు ఉండటం గమనార్హం. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రకటించిన ర్యాంకులు ఈ విధంగా ఉన్నాయి.

జస్‌ప్రీత్ బుమ్రా (టీమిండియా) 876 పాయింట్లు, రవిచంద్రన్ అశ్విన్ (టీమిండియా) 839 పాయింట్లు, కగిసో రబాడ (దక్షిణాఫ్రికా) 834 పాయింట్లు, పాట్ కమిన్స్ (ఆస్ట్రేలియా) 828 పాయింట్లు, జోష్ హేజిల్ వుడ్ (ఆస్ట్రేలియా) 818 పాయింట్లలో ఉన్నారు.




# రేపే ఉమెన్ ప్రీమియర్ లీగ్

## ఐదు జట్లు 22 మ్యాచ్‌లు

## 23 నుండి మార్చి 17 వరకూ మ్యాచ్‌లు

## ఉమెన్ క్రికెట్ 2024కు కౌంట్ డౌన్ ప్రారంభం

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యుపీఎల్) 2వ ఎడిషన్ కౌంట్ డౌన్ ప్రారంభమైంది. మరో కొత్త సీజన్తో క్రికెట్ లవర్స్‌ను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ నెల 23వ తేదీ నుండి రెండో సీజన్ ప్రారంభం కానున్న వేళ ఆయా ప్లేయర్లు తమ జట్లతో చేరుకుంటున్నారు. మహిళల ప్రీమియర్ లీగ్-2024 23వ తేదీ నుండి మార్చి 17వ తేదీ వరకూ జరుగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ చివరి రోజు మార్చి 17న జరగనుంది. ఈ మ్యాచ్‌ల్లో మొత్తంగా ఐదు జట్లు 22 మ్యాచ్‌లను ఆడనున్నాయి. ఈ సీజనులో మొదటి దశ మ్యాచ్‌లు బెంగుళూరులోను, ఆ తర్వాత మ్యాచ్‌లు ఢిల్లీలో జరగనున్నాయి. టోర్నీ తొలి మ్యాచ్ బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్లు ముంబై ఇండియన్స్, రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు ముందు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ప్రారంభ వేడుకలను నిర్వహిస్తోంది. ఈ వేడుకలకు బాలీవుడ్ హీరోలు ముఖ్య అతిధిలుగా పాల్గొనున్నారు. బాలీవుడ్ స్టార్ కార్తీక్ ఆర్యన్ ఈ సారి డబ్ల్యూపీఎల్ ప్రారంభోత్సవ వేదికపై అలరించనున్నారు. కాగా ఉమెన్ ప్రీమియర్ లీగ్ టోర్నీలో ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ జెయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, యూపీ వారియర్స్ జట్లు తలపడనున్నాయి. ఈ ఏడాది జరిగినే మొత్తం 22 మ్యాచ్‌ల్లో 20 లీగ్ మ్యాచ్‌లు, ఓ ఎలిమినేటర్, ఫైనల్ ఉంటాయి. పాయింట్ల పట్టికలో ఫస్ట్ ఉండే జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. రెండు, మూడు స్థానాల్లో ఉండే జట్లు ఎలిమినేటర్ ఆడతాయి. ఎలిమినేటర్ గెలిచే జట్టు ఫైనల్ చేరుతుంది. ఈ ఉమెన్ ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇంఇయన్స్ జట్టుకు భారత సారధి హన్మన్ ప్రీతికౌర్, ఢిల్లీకి ఆస్ట్రేలియా ప్లేయర్ మెగ్ లానింగ్, గుజరాత్ జెయింట్స్ జట్టుకు ఆసీస్ స్టార్ బెత్ మూనీ, రాయల్ ఛాలెంజర్స్ జట్టుకు టీమిండియా స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన, యూపీ వారియర్స్ టీమ్‌కు ఆస్ట్రేలియా క్రికెటర్ అలీసా హేలీ కెప్టెన్సీ చేయనున్నారు. ఈ డబ్ల్యూపీఎల్ టోర్నీ మ్యాచ్‌లు బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియం, ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలలో జరగనున్నాయి. ఈ టోర్నీలో అన్ని మ్యాచ్‌లు రాత్రి 7 గంటల 30 నిముషాలకు మొదలవుతాయి.

# రచిన్, డెవాన్‌ల దంచుడు

## హ్యాపీగా తమిళ తంబిలు







**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 సీజన్ ఆరంభానికి సమాయుత్తమవుతున్న వేళ డిపెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్. ఈ సీజన్‌లో సీఎస్కే తరపున ఆడనున్న న్యూజిలాండ్ స్పిన్ ఆల్ రౌండర్ రచిన్ రవీంద్ర స్వదేశంలో ఆస్ట్రేలియాతో బుధవారం నుండి మొదలైన టీ20 సీరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో దంచి కొట్టాడు. 35 బంతుల్లోనే 2 బౌండరీలు, 6 సిక్సర్ల సాయంతో 68 పరుగులు చేశాడు. అతడికి తోడు సీఎస్కే ఓపెనర్ అయిన డెవాన్ కాన్వే 46 బంతుల్లో 5 బౌండరీలు, 2 సిక్సర్ల సాయంతో 63 పరుగులు చేశాడు. ఈ ఇద్దరి బాదుడుతో తొలి మ్యాచ్‌లో కివీస్ నిర్ణీత ఓవర్లలో 215 పరుగుల భారీ స్కోరు చేసింది. గత ఏడాది భారత్ వేదికగా ముగిసిన వన్డే ప్రపంచకప్‌లో 10 మ్యాచ్‌లు ఆడి ఏకంగా 578 పరుగులు చేసిన రచిన్ రవీంద్ర మూడు సెంచరీలు బాదాడు. వరల్డ్ కప్ సింగిల్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆరంగేట్ర ఆటగాడిగా నిలిచాడు. దీంతో ఐపీఎల్‌లో అతడిని తమ సొంతం చేసుకునేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తిగా ఎదురు చూశాయి. చివరకు చెన్నై సూపర్ కింగ్స్ అతడిని 1.8 కోట్ల రూపాయలతో దక్కించుకుంది. కివీస్‌తో తొలి మ్యాచ్‌లో కాన్వే, రచిన్‌లు రెండో వికెట్‌కు 113 పరుగులు జోడించారు. మిచెల్ స్టార్క్, జోష్ హెజిల్‌వుడ్, పాట్ కమిన్స్ పేస్ త్రయంతో పాటు స్పిన్నర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్, ఆడమ్ జంపా బౌలింగ్‌లో ఈ ద్వయం భారీగా పరుగులు రాబట్టింది. కాన్వే కాస్త నెమ్మదిగానే ఆడినా రచిన్ కూడా అతడు ఎదుర్కొన్న తొలి 16 బంతుల్లో 14 రన్స్ మాత్రమే చేశాడు. కానీ ఆ తర్వాత 19 బంతుల్లో ఏకంగా 54 పరుగులు సాధించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఆరంభానికి ముందు ఈ ఇద్దరూ చెన్నై ప్లేయర్లు దంచికొట్టడంతో తమిళ తంబీలు ఫుల్ జోష్‌లో ఉన్నారు.

# భారీ లక్ష్యాన్ని ఛేదించిన ఆసీస్

## టి20లో మార్ష్, డేవిడ్ వీరవిహారం




**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** న్యూజిలాండ్, ఆస్ట్రేలియా మధ్య మొదటి టి20లో ఆసీస్ భారీ విజయంతో ఆరంభించింది. వెల్లింగ్టన్ వేదికగా ముగిసిన తొలి టీ20లో మిచెల్ మార్ష్ సారథ్యంలోని కంగారూలు కివీస్ నిర్దేశించిన 216 పరుగుల భారీ లక్ష్యాన్ని ఆఖరి బంతికి ఛేదించారు. ఆ జట్టు సారధి మిచెల్ మార్ష్ కెప్టెన్సీ ఇన్నింగ్స్‌లో 44 బంతుల్లో 72 నాటౌట్, 2 ఫోర్లు, 7 సిక్సర్లు ఆడగా, మిడిలార్డర్ బ్యాటర్ టీమ్ డేవిడ్ 10 బంతుల్లోనే 2 ఫోర్లు, 3 భారీ సిక్సర్ల సాయంతో 31 పరుగులతో రాణించడంతో ఆసీస్ జట్టు 6 వికెట్ల తేడాతో తొలి టీ20లో ఘన విజయాన్ని అందుకుంది. వెల్లింగ్టన్‌లోని స్కై సేడియంలో బుధవారం జరిగిన తొలి టీ20లో మొదట బ్యాటింగ్ చేసిన కివీస్ నిర్ణీత 20 ఓవర్లలో 36 వికెట్లు మాత్రమే కోల్పోయి 215 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర 35 బంతుల్లో 68 పరుగులు, 2 ఫోర్లు, 6 సిక్సర్లు, డెవాన్ కాన్వే 46 బంతుల్లో 63 పరుగులు, 5 ఫోర్లు, 2 సిక్సర్లు, ఫిన్ అలెన్ 17 బంతుల్లో 32 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సర్లు చేసి రాణించడంతో కివీస్ జట్టు ఆస్ట్రేలియా ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. కాగా లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా కూడా దూకుడుగానే ఆడింది. ఓపెనర్ డేవిడ్ వార్నర్ 20 బంతుల్లో 32 పరుగులు, ఒక ఫోరు, 3 సిక్సర్లు, ట్రావిస్ హెడ్ 15 బంతుల్లో 24 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్, జోష్ ఇంగ్లీస్ 20 పరుగుల అండతో ఆస్ట్రేలియాను విజయం దిశగా తీసుకెళ్లాడు. ఛేదనలో 16 ఓవర్లు ముగిసేటప్పటికీ ఆసీస్ 3 వికెట్లు కోల్పోయి 170 పరుగులు చేసింది. 26 బంతుల్లో 45 పరుగులు చేయాల్సి ఉన్న క్రమంలో శాంట్నర్ వేసిన 17వ ఓవర్లో 3 పరుగులే ఇచ్చి ఇంగ్లీస్‌ను ఔట్ చేశాడు. ఫెర్గూసన్ వేసిన 18వ ఓవర్లో కూడా 8 పరుగులే వచ్చాయి. కానీ ఆడమ్ మిల్నే వేసిన 19వ ఓవర్లో డేవిడ్ వీరవిహారం చేశాడు. ఈ ఓవర్లో తొలి మూడు బంతుల్లో మూడు పరుగులే రాగా ఆఖరి మూడు బంతుల్లో 4, 6, 6తో 19 రన్స్ రాబట్టాడు. ఆఖరి ఓవర్లో 16 పరుగులు అవసరం కాగా, రెండు బంతుల్లో టీమ్ సౌథీ మూడు పరుగులే ఇచ్చాడు. చివరి నాలుగు బంతుల్లో డేవిడ్ 4, 6, 2. నాలుగు పరుగులు బాది కంగారూలను విజయం వైపు నిలిపాడు. ఈ మ్యాచ్‌లో కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన మార్ష్‌కే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# వాణిజ్యం

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, ఐటి, ఫైనాన్షియల్, ఫార్మా రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. దీంతో ఆరు రోజుల వరుస లాభాల అనంతరం తొలిసారి సూచీలు నష్టాలను చవిచూశాయి. ఉదయం 73,267.48 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైన సూచీలు, మధ్యాహ్నం వరకు లాభాల్లోనే కొనసాగాయి. తర్వాత అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకిజారుకుంది. ఇంట్రాడేలో 72,450.56పాయింట్ల వద్ద కనిష్టానికి చేరగా, చివరికి 434.31 పాయింట్లు క్షీణించి 72,632.09 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 141.90 పాయింట్లు నష్టపోయి 22,100 పాయింట్ల దిగువకు చేరింది. టాటా స్టీల్, ఎస్‌బిఐఎన్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, ఎంఅండ్ఎం, ఐసిఐసిఐ బ్యాంకు, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.



రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, టైటాన్, ఐటిసి, బజాజ్ ఫిన్ సర్వ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టి, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫో సిస్, విప్రో, పవర్ గ్రిడ్, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీలో బిపిసి ఎల్, కోల్ ఇండియా, హీరోమోటో కార్ప్, పవర్‌గ్రిడ్ కార్ప్, ఎన్‌టిపిసి అత్యధికంగా నష్టపోగా, టాటాస్టీల్, ఎస్‌బిఐ, జెఎస్‌డబ్ల్యు స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బిఎస్ఇలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక శాతం చొప్పున పడిపోయాయి. జీ ఎంటర్ టైన్‌మెంట్ స్టాక్ బుధవారం 14శాతం పడిపోయింది. రూ.165 వద్ద ముగిసింది. జీ ఎంటర్ టైన్‌మెంట్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్‌కి ఎదురుదెబ్బ తగిలింది.

# జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేర్ల పతనం

**ముంబై, ఫిబ్రవరి 21:** జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ షేర్లు బుధవారం మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. సోనీ పిక్చర్స్ లో విలీనం కోసం మళ్లీ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వెలువడడంతో మంగళవారం జీ షేర్లు 8.03 శాతం పెరిగిన విషయం విదితమే. అయితే కంపెనీ ఖాతాల్లో దాదాపు రూ.2వేల కోట్ల విలువ చేసే అవకతవకలను మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి ఇటీవల గుర్తించినట్లు బుధవారం వెల్లడైంది. ఈ నేపథ్యంలో షేరు విలువ బుధవారం 11శాతానికిపైగా నష్టపోయి రూ.171 వద్ద ట్రేడయింది. ఓ కేసులో భాగంగా జీ వ్యవస్థాపకులపై విచారణ జరుపుతున్న క్రమంలో కంపెనీ నుంచి రూ.2వేల కోట్లు అక్రమంగా తరలించినట్లు సెబి గుర్తించిందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు వెల్లడించాయి. అయితే కంపెనీ అధికారుల నుంచి సమాచారం అందిన తర్వాత ఈ మొత్తంలో మార్పు ఉండే అవకాశం ఉందని సమాచారం. అందుకోసం జీ వ్యవస్థాపకుడు సుభాష్ చంద్ర, ఆయన కుమారుడు పునీత్ గోయెంకా, బోర్డు సభ్యులను సెబి వివరణ కోరినట్లు తెలుస్తోంది. దీనిపై ఇప్పటి వరకు జీ, సెబి అధికారికంగా స్పందించ లేదు. జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్‌తో కుదిరిన విలీన ఒప్పందాన్ని కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ రద్దు చేసుకున్న విషయం విదితమే. అయితే దీన్ని తరిగి పునరుద్ధరించేందుకు ఇరు సంస్థలు చర్చలు జరుపుతున్నాయని వచ్చిన వార్తలను జీ తోసిపుచ్చింది. సుభాష్ చంద్ర గోయెంకా తమ సొంత ప్రయోజనాల కోసం కంపెనీ నిధులను దారి మళ్లించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీనిపై సెబి గతకొంత కాలంగా దర్యాప్తు జరుపుతోంది.

# బాబ్స్ రెడ్ మిల్ వ్యవస్థాపకుడు కన్నుమూత

**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** ఒక సంస్థ లాభాల బాట పట్టిందంటే సాధారణంగా ఉద్యోగులకు జీతాలు పెంచడం, బోనస్ ప్రకటించడం చేస్తుంది. కానీ ఒక మిలియనీర్ మాత్రం 700 మంది ఉద్యోగులకు ఏకంగా తన కంపెనీ యాజమాన్య బాధ్యతలే అప్పగించాడు. వారికీ సంస్థపై హక్కులు కల్పించిన 'బాబ్స్ రెడ్ మిల్' వ్యవస్థాపకుడు బాబ్ మూర్ (94) కన్నుమూశారు. అమెరికాకు చెందిన మూర్ ఈ సంస్థను 1978లో నెలకొల్పారు. ఇది చిరుధాన్యాల నాణ్యమైన ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందింది. మూర్ తన కృషితో కంపెనీని ఉన్నత స్థాయిలో నిలిపారు. దానిలో తన ఉద్యోగుల పాత్ర గురించి ఉన్నతంగా ఆలోచించారు. తన కంపెనీలో వారికి యాజమాన్యం ఇవ్వాలనుకున్నారు. 2010లో తన 81పుట్టిన రోజు సందర్భంగా నాటి 209మంది ఉద్యోగులకు యాజమాన్య వాటాలను కేటాయించారు. అప్పటికే మూర్ యాజమాన్యం నుంచి వైదొలగడం విశేషం. ప్రస్తుతం 700 మంది ఉద్యోగులున్నారు. దీంతో ఇది పూర్తిగా ఉద్యోగుల కంపెనీగా మారిపోయింది. 'ఒక కంపెనీ



ఉద్యోగుల కంటే లాభాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే సంప్రదాయాన్ని నివారించడమే నా ఉద్దేశం. సంస్థను విక్రయించమని చాలా మంది నన్ను కలిశారు. నా నిర్ణయాన్ని చెబితే అవహేళన చేశారు. విజయం సాధించేందుకు కృషితో పాటు మన కోసం పనిచేసే వారి పట్ల దయతో మెలగడం కూడా ముఖ్యం. అందుకే సంస్థ లాభాల బాటపట్టిన వెంటనే ఉద్యోగుల కోసం నిర్ణయం తీసుకున్నా. నా దగ్గర ఎంతో డబ్బు ఉంది. వాటిని వృథాగా ఖర్చుచేయకుండా, మంచి లక్ష్యానికి చేరేందుకు వినియోగిస్తున్నాం' అని మూర్ ఓ సందర్భంగా తెలిపారు. ఫోర్బ్స్ ప్రకారం, బాబ్స్ రెడ్ మిల్ ఆదాయం 2018 నాటికి 100 మిలియన్ డాలర్లుగా అంచనా.

# కొత్త బిజినెస్‌లోకి టాటా గ్రూప్..

**ముంబై, ఫిబ్రవరి 21:** ఇటీవల ఆపిల్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకుని టాటా గ్రూప్ చరిత్ర సృష్టించింది. కాగా ఇప్పుడు మరో కొత్త రంగంలోకి అడుగులు పెట్టేందుకు సిద్ధమవుతోంది. సెమీకండక్టర్స్ తయారీని ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం పలు విధాల ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆ రంగానికి 76వేల కోట్ల ప్రోత్సాహకాలను కూడా ప్రకటించింది. దీంతో సెమీకండక్టర్ పరిశ్రమలో అవకాశాలను చేజిక్కించుకునేందుకు వివిధ కంపెనీలు పోటీపడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లోనూ వాటికి మంచి డిమాండ్ ఉండడంతో అందరి కళ్లూ దీనిమీదే ఉన్నాయి. ఇప్పటి వరకు అమెరికాకు చెందిన మైక్రాన్ మాత్రమే భారత్‌లో సెమీకండక్టర్ ప్లాంట్ ఏర్పాట్లుకు చర్యలు చేపట్టింది. దేశీయ కంపెనీలు ఏవీ ఈ తరహా కార్యకలాపాల్లో పాలుపంచుకోలేదు. ఈ లోపాన్ని అధిగమించేందుకు టాటా గ్రూప్ ముందుకొచ్చింది. అస్సాంలో 25వేల కోట్లతో సెమీకండక్టర్ ప్లాంట్ ఏర్పాటుకు సిద్ధమైంది. ప్రభుత్వం నుంచి ఆమోదం లభిస్తే సెమీకండక్టర్ పరిశ్రమలో అడుగుపెట్టిన మొట్టమొదటి దేశీయ కంపెనీగా టాటా గ్రూప్ చరిత్ర సృష్టించడం ఖాయం. అనుమతుల ప్రక్రియ చివరి దశలో ఉందని ఎలక్ట్రానిక్స్, ఐటిశాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ కూడా స్పష్టం చేశారు. ప్రాజెక్ట్ మొత్తం వ్యయంలో ప్రభుత్వం 50 శాతం సబ్సిడీని కూడా ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. కాగా ఇప్పుడు టాటా గ్రూప్‌తో పాటు సిజి పవర్, గెయిన్స్ టెక్నాలజీ, ఫాక్స్‌కాన్- హెచ్‌సిఎల్, హిరానందని గ్రూప్ కూడా సెమీకండక్టర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి దరఖాస్తు సమర్పించాయి.

# నోకియా నుంచి 250 మంది ఔట్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** ఉద్యోగులకు ప్రముఖ స్మార్ట్‌ఫోన్ తయారీసంస్థ నోకియా భారీ షాకిచ్చింది. పునర్వ్యవస్థీకరణ ప్రణాళికల్లో భాగంగా భారత్‌లో పనిచేస్తున్న 250 మంది ఉద్యోగుల్ని విధుల నుంచి తొలగిస్తున్నట్లు తెలిసింది. దేశీయంగా పలు టెలికం సంస్థలు 5జి కార్యకలాపాల్ని ముమ్మరం చేస్తున్నాయి. అయితే వాటికి ఉన్నంత డిమాండ్ నోకియా 5జి పట్ల లేదు. దీంతో 5జి మార్కెట్‌లో నోకియా సత్తా చాటుతుందా? లేదా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్న తరుణంలో నోకియా ఉద్యోగులకు ఉద్వాసన నిర్ణయం తీసుకుంది. ఫలితంగా మనీ, టెక్నాలజీ, లీగల్ స్టఫ్ ఇన్‌ఛార్జ్‌ల వంటి పలు కీలక విభాగాల్లో ఉద్యోగుల్ని ఇంటికి సాగనంపేందుకు ప్రయత్నిస్తుంది. అదేసమయంలో మొబైల్ నెట్‌వర్క్స్, క్లౌడ్, నెట్‌వర్క్ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి మూడు విభాగాలుగా విభజించనుంది. ప్రతి విభాగం భారత్‌లో నోకియా వ్యాపారాల్లో వివిధ విభాగాలపై దృష్టిసారించింది.

# జునిపర్ హోటల్స్ ఐపిఓ షురూ..

**ముంబై, ఫిబ్రవరి 21:** జునిపర్ హోటల్స్ ఐపిఒ బుధవారం ఓపెన్ అయింది. ఈ పబ్లిక్ ఇష్యూ ఫిబ్రవరి 23తో ముగుస్తుంది. సరాఫ్ హోటల్స్, దాని అనుబంధ సంస్థ జునిపర్ ఇన్వెస్ట్‌మెంట్స్, టూ సీస్ హోల్డింగ్స్ యాజమాన్యంలో ఇది కొనసాగుతోంది. ఇది హయత్ హోటల్స్ కార్పొరేషన్ పరోక్ష అనుబంధ సంస్థ కూడా జునిపర్ హోటల్స్ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.810 కోట్లు రాబట్టింది. ఒక్కో షేరుకు రూ.360 చొప్పున 2,25,00,000 ఈక్విటీ షేర్లను కేటాయించినట్లు కంపెనీ పేర్కొంది. ఫిడిలిటీ ఫండ్స్, గవర్నమెర్ పెన్షన్ ఫండ్ గ్లోబల్, కామ్రిగ్నాక్ పోర్ట్‌ఫోలియో, ది ప్రుడెన్షియల్ అస్యూరెన్స్ కంపెనీ, హెచ్ఎస్‌బిసి గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్, నెడ్‌గ్రూప్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్, మార్షల్ వేస్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజీస్, నాటిక్సిస్ ఇంటర్నేషనల్ ఫండ్స్, ష్రోడర్ ఇంటర్నేషనల్, జిఎఎం మల్టిస్టాక్ జనరల్, గోల్డ్‌మ్యాన్ ఐపిఒలో యాంకర్ ఇన్వెస్టర్లుగా పాల్గొన్నాయి. కోటాక్ మహీంద్రా ట్రస్టీ, టాటా మ్యూచువల్ ఫండ్, క్వాంట్ మ్యూచువల్ ఫండ్, బరోడా బిఎన్‌పి పారిబాస్ మ్యూచువల్ ఫండ్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్‌లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్, ఇన్వెస్కో ఇండియా ఈక్విటీ ఫండ్, జుపిటర్ ఇండియా ఫండ్, ఆదిత్య బిర్లా కంపెనీ, సన్‌లైఫ్ మ్యూచువల్ ఫండ్, అవెండస్, టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ కూడా పెట్టుబడి పెట్టాయి. 15 పథకాల ద్వారా ఏడు మ్యూచువల్ ఫండ్‌లకు 75 లక్షల షేర్లు కేటాయించారు. లగ్జరీ హోటల్ డెవలపర్ ఐపిఒ ద్వారా రూ.1,800 కోట్లను సమీకరించాలని భావిస్తోంది. ఇది ఆఫర్-ఫర్-సేల్ కంపోనెంట్ లేకుండా పూర్తిగా తాజా ఇష్యూ. యాంకర్ రౌండ్‌కు నిర్వాహకులు ఐసిఐసిఐ సెక్యూరిటీస్ లిమిటెడ్, జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, సిఎల్ఎస్ఎ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వ్యవహరించింది. ఇష్యూకి సంబంధించిన ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.342-360గా నిర్ణయించారు.




# ఇపిఎఫ్ఒలో కొత్తగా 8.41 లక్షల మంది చేరిక

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** ఇపిఎఫ్ఒలో డిసెంబర్ 2023లో 8.41లక్షల మంది కొత్త సభ్యులు చేరారు. ఇందుకు సంబంధించి ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నివేదిక విడుదల చేసింది. ఇది గత మూడు నెలల్లో అత్యధికం. నవంబర్ 2023తో పోలిస్తే కొత్త సభ్యుల చేరిక 14.21శాతం పెరిగింది. గత నెల నవంబర్ 2023తో పోలిస్తే ప్రస్తుత నెలలో నికర సభ్యుల చేరికలో 11.97 శాతం పెరుగుదల నమోదు అయింది. ఈ మెంబర్‌షిప్ పెరుగుదలకు ఉపాధి అవకాశాలు పెరగడం, ఉద్యోగి ప్రయోజనాలపై పెరుగుతున్న అవగాహన కారణమని చెబుతున్నారు. డిసెంబర్‌లో చేరిన మొత్తం కొత్త సభ్యులలో 57.18 శాతం మంది 18-25యేళ్ల మధ్య ఉన్న వారు ఉన్నారు. వ్యవస్థీకృత వర్క్‌ఫోర్స్‌లో చేరిన వ్యక్తులలో ఎక్కువ మంది యువత, ప్రధానంగా మొదటి సారి ఉద్యోగార్థులుగా ఉన్నారు. కాగా అదే నెలలో దాదాపు 12.02 లక్షల మంది సభ్యులు నిష్క్రమించారు. అ సంఖ్య నవంబరు 2023 మునుపటి నెలతో పోలిస్తే గణనీయమైన 12.61 శాతం పెరుగుదలను నమోదు చేసింది. గత ఐదు నెలల్లో ఇది అత్యధికంగా ఉంది. ఇక కొత్తగా చేరిన 8.41లక్షల మంది దాదాపు 2.09 లక్షల మంది మహిళా సభ్యులు ఉన్నారు. ఈ సంఖ్య గత మూడు నెలల్లో అత్యధికంగా మహిళా శ్రామికశక్తిని నమోదు చేసింది. అంతకుముందు నవంబర్ 2023 నెలతో పోలిస్తే 7.57శాతం పెరుగుదల కనిపించింది. రాష్ట్రాల వారీగా చూస్తే మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, హర్యానా నుంచి ఎక్కువ మంది పిఎఫ్‌లో సభ్యులుగా చేరారు. ఈ రాష్ట్రాలు నికర సభ్యుల చేరికలో దాదాపు 58.33శాతంగా ఉన్నాయి. ఈ నెలలో మొత్తం 9.11 లక్షల మంది నికర సభ్యులను జోడించారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.